RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :311 ఆదివారం , మార్చి 08, 2026, పేజీలు -20 వెల :5/-

# మహిళల రక్షణ సమాజం బాధ్యత



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూ ఆడిటోరియంలో 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం. వారు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకొచ్చాం. మహిళల పై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది. వారి ప్రాధాన్యం గుర్తించి పార్టీలో పదవులు ఇస్తున్నాం. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులు. గ్రామీణ ప్రాంతా ల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది. సోషల్ మీడియాలో మహిళలను వేధించే ఘటనలు తాజాగా పెరుగుతున్నాయి. వాటిని కట్టడి చేయాల్సి ఉందని అన్నారు. ఈ సందర్భహంగా మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి - మిగతా2లో

# గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో భట్టి భేటీ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

మహారాష్ట్ర గవర్నర్ గా బదిలీ పై వెళుతున్న జిష్ణు దేవ్ వర్మని లోక్ భవన్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరిం చారు. ఈ సందర్భంగా ఆయనతో పలు అంశాలను పంచుకున్నారు. అలాగే ఇంతకాలం తెలంగాణ గవర్నర్గా ఇక్కడి అభివృద్ధిలో భాగమైనందుకు అభినందించారు. ఇటీవలి మార్పుల్లో జిష్ణుదేవ్ వర్మ మహారాష్ట్ర గవర్నర్‌గా వెళుతున్నారు. తెలంగాణకు శుక్లా రానున్నారు.




# ఆయుధాలను అప్పగించిన మావోలు

## లొంగిన వారికి హోదాను బట్టి నగదు ప్రోత్సాహకం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

తెలంగాణలో మావోయిస్టుల లొంగుబాటు పరంపర కొనసాగుతోంది. ఇప్పటి వరకు తెలంగాణ పోలీసులు ముందు 721 మంది మావోయిస్టులు లొంగిపోయారు.మావోయిస్టుల నుంచి పోలీసులు ఇప్పటి వరకు 266 ఆయుధాలు స్వాధీనం - మిగతా2లో



# మహిళల హాకీకి మహత్తర ఏర్పాట్లు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

మన జాతీయ క్రీడ అయిన హాకీకి పునర్వైభవం తెచ్చేందుకు, హాకీలో మహిళల భాగస్వామ్యం పెంచడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు వరల్డ్ మహిళల హాకీ క్వాలిరైగ్ మ్యాచ్‌లను గచ్చిబౌలిలో నిర్వహిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు - మిగతా2లో




# ట్రంప్ తదితరుల హత్యకు ప్లాన్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**

డోనాల్ట్ ట్రంప్‌ను హత్య చేసేందుకు ప్లాన్ చేసిన కేసులో పాకిస్థానీ వ్యక్తిని అమెరికా న్యాయశాఖ శుక్రవారం దోషిగా తేల్చింది. ఇరాన్ ఆదేశాల ప్రకారం అతను అమెరికా రాజకీయ వేత్తలను హత్య చేసేందుకు ప్లాన్ చేసినట్లు అమెరికా న్యాయశాఖ ఆరోపించింది. నిందిత వ్యక్తిని ఆసిఫ్ - మిగతా2లో



# వ్యవసాయ యాంత్రీకరణకు సబ్సిడీ నిధులు

## అధికారులను అదేశించిన మంత్రి తుమ్మల

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి వ్యవసాయ యాంత్రీకరణకు సంబంధించిన సబ్సిడీ నిధులను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేసే విధానాన్ని అమలు చేసే అవకాశాలను పరిశీలించి, అవసరమైన విధివిధానాలను రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తుమ్మల - మిగతా2లో



# రైతుబంధు ఇంకా ఎప్పుడిస్తారు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు ఇచ్చే తెలివి లేదా అని ప్రశ్నించారు. మూడు పంటలకు రైతుబంధు ఇవ్వాలని గతంలో ఆయన చెప్పారని.. కానీ ఇప్పుడు తన హయాంలో మూడు పంటలకు రైతుబంధు ఎగొట్టారని ధ్వజమెత్తారు. శనివారం కరీంనగర్ - మిగతా2లో




# 99 రోజుల్లో నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

## పోర్టల్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** ప్రజాపాలన– ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా హౌసింగ్ బోర్డు పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఐదు వేల రిజిస్ట్రేషన్‌లను క్లియర్ చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి - మిగతా2లో





# కూకట్‌పల్లిలో వ్యభిచార ముఠా ఆటకట్టు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** కూకట్‌పల్లిలో వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠాను శనివారం సైబరాబాద్ పోలీసులు పట్టుకున్నారు. వ్యభిచార ముఠా నిర్వహిస్తున్న ఇద్దరితో పాటు మరో అయిదు మంది కస్టమర్లను అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ముఠాకు చెందిన మరో ఇద్దరు మహిళలను రెస్క్యూ చేసినట్లు - మిగతా2లో

# హైదరాబాద్ కేంద్రంగా ప్రపంచస్థాయి ఏఐ ఆర్థిక ఆవిష్కరణలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** కృత్రిమ మేధ ఆధారిత ఆర్థిక సాంకేతిక రంగంలో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా ఎదుగుతోందని ఐటి, పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. శనివారం నాడు బాచుపల్లిలోని విజ్ఞానజ్యోతి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ లో ఫిక్కి - మిగతా2లో





# ఈ సీజన్‌లోనే అత్యధిక ఉష్ణోగ్రతలు

## అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ హెచ్చరిక

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారుతున్నది. ఈ సీజన్‌లోనే అత్యధిక గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మార్చి మొదటి వారంలోనే ఎండలు మండుతు న్నాయి. రానున్న రోజుల్లో మరింతగా పెరిగే అవకావం ఉందని వాతావరణ శృాఖ హెచ్చరించింది. తీవ్రమైన ఎండలతో పాటు వడగాల్పులు వీచే అవకాశ మున్నదని హెచ్చరించింది. - మిగతా2లో

## ఆయుధాలను అప్పగించిన మావోలు

-మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం తెలంగాణ నుంచి 7 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట 130 మంది మావోయిస్టులు లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. 124 తుపాకులు, 5205 తూటాలతో సహా మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసి పోయారు. మావోయిస్టులు సరెండర్ చేసిన ఆయుధాలలో రైఫిళ్లు ఇతర తుపాకులు ఉన్నాయి. లొంగిపోయిన వారిలో దేవ్‌జీ, బడే చొక్కారావు గన్‌మెన్లు కూడా ఉన్నారు. ఇక, లొంగిపోయిన వారికి తెలంగాణ ప్రభుత్వం నగదు బహుమతి ఇస్తోంది. తెలంగాణ ప్రభుత్వం జనజీవన స్రవంతిలో కలిసిపోయిన డివిజనల్ కమిటీ సభ్యులకు ఐదు లక్షల రూపాయలు, ఏరియా కమిటీ సభ్యులకు నాలుగు లక్షల రూపాయలు, పార్టీ సభ్యులకు లక్ష రూపాయలు నగదు బహుమతి ప్రకటించింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం ఆయుధాలతో సహా జనజీవన స్రవంతిలో కలుస్తున్న క్యాడర్లకు అదనంగా ప్రోత్సాహకాలు అందనున్నాయి.

## మహిళల హాకీకి మహత్తర ఏర్పాట్లు

-మొదటిపేజీ తరువాయి

అంతర్జాతీయ మహిళల హాకీ టోర్నమెంట్ సందర్భంగా ఈ రోజు గచ్చిబౌలి స్టేడియంలో ఈ పోటీలో పాల్గొంటున్న ఎనిమిది జట్ల కెప్టెన్లతో కలిసి ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన జాతీయ క్రీడ హాకీ కి పునర్ వైభవం తీసుకురావడానికి క్రీడల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విధంగా స్ఫూర్తి కలిగించడానికి అంతర్జాతీయ మహిళా హాకీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సోని బాలాదేవి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వ క్రీడా శాఖ సహకారంతో గచ్చిబౌలి హాకీ స్టేడియంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఈ టోర్నమెంట్ కు కావలసిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా చేయగలిగామని అన్నారు. తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ దాదాపు రెండు నెలల నుంచి చేసిన కృషి ఫలితంగా గచ్చిబౌలిలో ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ను నిర్వహించ బోతున్నామని తెలిపారు. ఈ ప్రెస్ మీట్ లో మాట్లాడిన 8 జట్ల కెప్టెన్లు తెలంగాణ క్రీడా శాఖ చేసిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వ ఆతిథ్యం ఆదరణ పట్ల ధన్యవాదాలు తెలియజేశారు. అద్భుతమైన హాకీ కి గచ్చిబౌలి ఆస్ట్రో టర్ఫ్ వేదిక కాబోతుందని అన్నారు.

## రైతుబంధు ఇంకా ఎప్పుడిస్తారు

-మొదటిపేజీ తరువాయి

శనివారం కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి నియోజకవర్గం గోపాలరావుపల్లిలో హరీశ్‌రావు పర్యటించారు. గోపాలరావుపల్లిలో పంట పొలాలను పరిశీలించారు. సాగునీరు లేక అన్నదాతలు పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖిలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఏ మొహం పెట్టుకుని రైతుల దగ్గరకు పోతారు? అని హరీశ్‌రావు నిలదీశారు. పోలీసులు లేకుండా జనం దగ్గరకు ఎమ్మెల్యేలు, మంత్రులు వెళ్లగలరా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని కాంగ్రెస్ నేతలు చిల్లర మాటలు మాట్లాడుతారా..? అని ధ్వజమెత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే పంటలు పండుతున్నాయని స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు తాగునీటిని అందించేది కాళేశ్వరం నీళ్లేతోనేనని తేల్చిచెప్పారు. తమపై చిల్లర వ్యాఖ్యలను బంద్ చేయాలని లేకపోతే తాము ఊరుకోమని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని అడ్డగోలు ఆరోపణలు చేస్తారా? అని ఆగ్రహించారు. ఈ ప్రాజెక్టును ఎండబెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ పిల్లర్లను రేవంత్‌రెడ్డి సర్కార్ వెంటనే రిపేర్ చేయాలని డిమాండ్ చేశారు. రెండేళ్లలో కనీసం పది వేల ఎకరాలకు నీరిచ్చారా? అని హరీశ్‌రావు ప్రశ్నల వర్షం కురిపించారు.

## ఈ సీజన్‌లోనే అత్యధిక ఉష్ణోగ్రతలు

-మొదటిపేజీ తరువాయి

రానున్న మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు 2–3 డిగ్రీలు పెరగనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ సూచించింది. తరుచుగా తగిన మోతాదులో నీరు తాగాలని సూచించారు. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు ప్రయాణాలను తగ్గించుకోవాలని కోరారు.ముఖ్యంగా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలైన ఖమ్మం, భద్రాద్రి–కొత్తగూడెం, మంచిర్యాల, ఆదిలాబాద్, జగిత్యాల జిల్లాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలంటూ వాతావరణ కేంద్రం రెడ్‌అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో ఉష్ణోగ్రత 39 నుంచి 41 డిగ్రీలకు చేరిందని, రాబోయే నాలుగు రోజులు ఇవే గరిష్ఠ ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని పేర్కొంది. హైదరాబాద్ నగరంలో కూడా గతంలో కంటే భిన్నంగా మార్చిలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 37–38 డిగ్రీలుగా నమోదయ్యాయి. ఆదిలాబాద్ అర్బన్, ధర్మపురి, ఖమ్మం అర్బన్ ప్రాంతాల్లో 38.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మరో 14 జిల్లాల్లో 38.5 డిగ్రీలపైనే రికార్డు అయ్యింది. మరోవైపు ఎండలు పెరుగడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య అత్యవసరమైతే తప్ప బయటకు రాకపోవడమే మంచిదని అధికారులు హెచ్చరిం చారు.ఉత్తర భారతదేశం నుంచి వీస్తున్న పొడిగాలుల కారణంగానే ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని వాతావరణ కేంద్రం తెలిపింది. సాధారణంగా మార్చి మూడో వారం తర్వాత ఎండలు పెరుగుతాయి. కానీ ఈసారి తొలి వారంలోనే వేడి తీవ్రత మొదలైంది. శనివారం ఆరు జిల్లాల్లో 40 డిగ్రీలపైనే ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశమున్నదని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. జయశంకర్– భూపాల పల్లి, ములుగు, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, భద్రాద్రి–కొత్తగూడెం జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

## కూకట్‌పల్లిలో వ్యభిచార ముఠా ఆటకట్టు

-మొదటిపేజీ తరువాయి

ఈ ముఠాకు చెందిన మరో ఇద్దరు మహిళలను రెస్క్యూ చేసినట్లు చెప్పారు. ఓ సమాచారం ఆధారంగా సైబరాబాద్‌కు చెందిన ఏహెచ్‌టీయూ బృందం రెయిడ్ నిర్వహించింది. సుమిత్రానగర్‌లో ఉన్న ఇండ్లపై దాడి నిర్వహించారు. రాకెట్ నడుపుతున్న వారితో పాటు కస్టమర్లను అదుపులోకి తీసుకున్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కస్టమర్లను ఆకట్టుకుంటున్నట్లు గుర్తించారు. వారి నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూల్ చేస్తున్నట్లు తేల్చారు. భారీ మొత్తంలో డబ్బు వసూల్ చేసినా.. బాధితులకు మాత్రం తక్కువే ఇస్తున్నట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ ఘటన పై కేసు నమోదు చేశారు.

# మహిళల రక్షణ సమాజం బాధ్యత

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భహంగా మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా 'స్టాండ్ విత్ హర్' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం జరుపుకుంటేనే బాధ్యత తీరిపోయినట్టు కాదన్నారు. మహిళా నాయకత్వం నుంచి వచ్చిన పార్టీ ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళలను శక్తితో పోలుస్తామని.. కుటుంబ గౌరవాన్ని కూడా మహిళలతో పోలుస్తామని సీఎం తెలిపారు. మహిళలకు వేధింపులు.. పట్టణాలు, కాలేజీలు, పబ్లిక్ ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాలేదని.. సోషల్ మీడియాలో మహిళలు ఎక్కువగా వేధింపులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. 'మనల్ని మనం సవరించుకొని మహిళల పట్ల మన బాధ్యతల్ని నెరవేర్చాలని సీఎం సూచించారు. మహిళల రక్షణ కోసం చట్టాలు చేస్తే బాధ్యత తీరిపోయిందని అనుకోవడం తప్పని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల కేటాయింపులు, రేషన్ కార్డులు అన్నీ మహిళల పేర్లమీద ఇస్తోందన్నారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసి విద్యుత్ శాఖకు అమ్మే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ఈ నిర్ణయంతో మహిళలు అదానీ, అంబానీల స్థాయిలో విద్యుత్ రంగంలో పోటీ పడే అవకాశం ఇచ్చామన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం పలు అవకాశాలు కల్పిస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా వారి స్వేచ్ఛ పెరిగిందని సీఎం తెలిపారు. జిల్లాల్లో ప్రభుత్వ స్థలాలు కేటాయించి మహిళల చేతుల్లో పెట్రోల్ బంకులు నిర్వహించే అవకాశాలు ఇచ్చామన్నారు. దేశంలోనే తొలిసారి మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టింది తెలంగాణ ప్రభుత్వమని చెప్పారు. రాష్ట్రంలో చీఫ్ సెక్రటరీ సహా కీలక అధికార పదవుల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం తమదే అని అన్నారు. మహిళల శక్తి, నైపుణ్యంపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణను దేశంలోనే మహిళలకు అత్యంత భద్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.మహిళల రక్షణను సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం, రాష్ట్రం, దేశం బలపడుతుందన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలు సైంటిస్టులు, డాక్టర్లు, ఇంజనీర్లుగా రాణిస్తున్నారని తెలిపారు. మహిళలు ధైర్యంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఎక్కడైనా మహిళలపై వేధింపులు జరిగితే నిలబడి ప్రశ్నించే ధైర్యం సమాజంలో రావాలన్నారు. కాలేజీలు, బస్టాండ్లు సహా ఎక్కడైనా జరిగే వేధింపు లను చూసీ చూడనట్టు ఉండడం కూడా నేరాన్ని ప్రోత్సహించడమే అని అన్నారు. సోషల్ మీడియా ద్వారా మహిళలపై సైబర్ వేధింపులు పెరుగుతున్నాయని తెలిపారు. మహిళలపై మార్ఫింగ్, ఫేక్ వీడియోలు వంటి సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్‌రెడ్డి, నగర పోలీసు కమిషనర్ సజ్జనార్, సినీ నటుడు సాయి దుర్గతేజ్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ తదితరుల హత్యకు ప్లాన్

-మొదటిపేజీ తరువాయి

2020లో ఇరాన్ మిలిటరీ నేత ఖాసిమ్ సొలేమని హత్యకు ట్రంప్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో ట్రంప్‌తో పాటు కొందరు అమెరికా నేతలను హత్య చేయాలని ఆసిఫ్ మెర్చంట్ ప్లాన్ చేశారు. దీని కోసం అమెరికాలో కొందర్ని రిక్రూట్ చేసేందుకు అతను ప్లాన్ చేశాడు. ఆసిఫ్ టార్గెట్‌లో ట్రంప్‌తో పాటు జో బైడెన్, నిక్కీ హేలీ కూడా ఉన్నారు. ఇరాన్ అధికారుల ఆదేశాల ప్రకారం అమెరికా నేతల హత్య కోసం ఆసిఫ్ రిక్రూట్మెంట్‌కు పాల్పడ్డాడని, దీన్ని ఉగ్రవాద చర్యగా భావిస్తున్నామని అమెరికా న్యాయశాఖ పేర్కొన్నది. న్యూయార్క్ సిటీ కోర్టు ఈ కేసుపై గత వారం వాదనలు జరుగుతున్నాయి. అయితే ఇరాన్‌లోని ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్‌తో కలిసి హత్యలకు ప్లాన్ చేసినట్లు ఆసిఫ్ మర్చెంట్ అంగీకరించాడు. అయితే టెహ్రాన్‌లో ఉన్న తన ఫ్యామిలీని కాపాడుకోవాలన్న భయంతో ఆ పనిచేసినట్లు చెప్పాడు. ఇరాన్ టాప్ కమాండర్ ఖాసీం సులేమాని హత్యకు ప్రతీకారంగా.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో సహా ఇతర రాజకీయ నేతల హత్యకు కుట్రలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటోన్న పాకిస్థాన్ వ్యాపారి ఆసిఫ్ మర్చంట్ ను యూఎస్‌లోని బ్రూక్లిన్ న్యాయస్థానం దోషిగా తేల్చింది. ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించింది. ఇరాన్‌తో సంబంధాలున్న అతడికి ఈ కుట్ర కేసులో జీవిత ఖైదు పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ వద్ద ఆసిఫ్ మర్చంట్ శిక్షణ పొందినట్లు రుజువైందని అమెరికా న్యాయస్థానం పేర్కొంది. ప్రముఖ రాజకీయ నాయకుల హత్య కోసం ఐఆర్‌జీసీ తనను 2024లో అమెరికాకు పంపించిందని అతడు విచారణలో అంగీకరించాడు. అయితే, తుది లక్ష్యం ఎవరనేది తనకు వెల్లడించలేదని తెలిపాడు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, మాజీ అధ్యక్షుడు జో బైడెన్ , 2024 అధ్యక్ష రేసులో ఉన్న నిక్కీ హేలితో సహా పలువురు కీలక రాజకీయ నేతలు తమ టార్గెట్‌లో ఉన్నట్లు పేర్కొన్నాడు. అయితే, ఈ ఆరోపణలను ఇరాన్ గతంలోనే ఖండించింది. ఈ హత్య కుట్రతో తమకు సంబంధం లేదని తెలిపింది. పాకిస్థాన్‌లోని పలు బ్యాంకుల్లో కొన్నేళ్ల పాటు పనిచేసిన ఆసిఫ్.. ఆ తర్వాత వస్త్ర వ్యాపారంలోకి అడుగుపెట్టాడు. అతడికి పాక్‌లో వివాహం కాగా.. ఇరాన్‌కు చెందిన మహిళనూ పెళ్లి చేసుకున్నట్లు తెలిసింది. 2024 ఏప్రిల్‌లో అమెరికాకు వచ్చిన ఆసిఫ్.. కిరాయి హంతకుల ఏర్పాటు కోసం ఓ వ్యక్తితో తన ప్రణాళిక గురించి చర్చించాడు. అయితే, ఆ వ్యక్తి అండర్‌కవర్‌లో ఉన్న అధికారిగా సమాచారం. అధ్యక్ష ఎన్నికల సమయంలో పెన్సిల్వేనియాలో ట్రంప్‌పై హత్యాయత్నం జరిగిన సంగతి తెలిసిందే. దీనికి ఒకరోజు ముందు అండర్‌కవర్ అధికారి సమాచారం మేరకు.. ఆసిఫ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. పాక్‌కు పారిపోయేందుకు విమానం ఎక్కడానికి సిద్ధమవుతుండగా అతడిని పట్టుకున్నారు.

# వ్యవసాయ యాంత్రీకరణకు సబ్సిడీ నిధులు

-మొదటిపేజీ తరువాయి

శనివారం హైదరాబాద్‌లో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రానున్న ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యల పై మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా రైతులు కొనుగోళ్లు చేసిన పనిముట్లకు 40 శాతం సబ్సిడీ నిధులను సదరు కంపెనీలకు అందించే పద్దతి ఉంది అలా కాక, వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి సబ్సిడీ నిధులను నేరుగా రైతుల ఖాతాలోకి బదిలీ చేసే అవకాశాలను పరిశీలించి అందుకు తగ్గ విధివిదానాలను తయారు చేయాలన్నారు. రాష్ట్రంలో రైతులకు సబ్సిడీపై అందించే పచ్చిరొట్ట విత్తనాలను వచ్చే ఏప్రిల్ నెలాఖరు సిద్దంగా ఉంచుకోవాలని అందుకు తగ్గ ఏర్పాట్లు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు వేదికలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని, ఇందుకు రెడ్కో సంస్థ సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు. మొదట ప్రయోగాత్మకంగా జంగారెడ్డిపల్లి మరియు జనంపేట రైతు వేదికలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి వాటి పనితీరును పరిశీలించిన తరువాత మొదటి దశలో రాష్ట్రంలోని 1600 రైతు వేదికలలో రెడ్కో ద్వారా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రానికి అవసరమైన ఎరువులను ముందుగానే తెప్పించి నిల్వ ఉంచేందుకు ఇప్పటి నుంచే చర్యలు ప్రారంభించాలని మంత్రి అధికారులకు సూచించారు. ఎరువుల సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన కూడ ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్రానికి అవసరమైన ఎరువులను ముందుగానే సమకూర్చుకోవాలని తెలిపారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ అధికారులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని సూచించారు. ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో వరి, పత్తి, మక్క వంటి ప్రధాన పంటల సాగు విస్తృతంగా జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా మక్క పంటకు వరి లేదా పత్తి పంటలతో పోలిస్తే యూరియా అవసరం దాదాపు మూడింతలు ఎక్కువగా ఉంటుందని చెప్పారు. నీటి నిల్వలు సమృద్ధిగా ఉండటం, నేలలో తేమ నిల్వ ఉండటం, అలాగే దక్షిణ పశ్చిమ రుతుపవనాలు సాధారణంగా ప్రారంభమవుతాయనే అంచనాల నేపథ్యంలో రానున్న ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం సుమారు 60.60 లక్షల హెక్టార్లలో సాగు అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. ఈ పరిస్థితుల ను దృష్టిలో ఉంచుకుని ఖరీఫ్ 2026 సీజన్‌కు రాష్ట్రానికి 11.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు మంత్రి తెలిపారు.

## హైదరాబాద్ కేంద్రంగా ప్రపంచస్థాయి ఏఐ ఆర్థిక ఆవిష్కరణలు

-మొదటిపేజీ తరువాయి

ప్రపంచంలోని ప్రముఖ ఆర్థిక సంస్థలు నగరంలో తమ ఆవిష్కరణలు, ఇంజినీరింగ్ కేంద్రాలను స్థాపిస్తున్నాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కృత్రిమ మేధ టెక్నాలజీ పాత్రను పూర్తిగా మార్చేస్తోంది. ఇప్పటివరకు కంపెనీ ఖర్చులను లెక్కించ డానికి ఉపయోగపడిన టెక్నాలజీ, ప్రస్తుతం ఆవిష్కరణలు, మెరుగైన ఆర్థిక నిర్ణయాలకు సహాయపడుతోంది. హైదరాబాద్ ప్రపంచంలోనే అత్యంత బలమైన ఫైనాన్షియల్ టెక్నాలజీ ఎకోసిస్టమ్‌లలో ఒకటిగా అభివృద్ధి చెందింది. వ్యాన్ గార్డ్, యుబిఎస్ , వెల్స్ ఫార్గో, బ్యాంక్ ఆఫ్ అమెరికా, మాస్ మ్యూచువల్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, జెపి మోర్గాన్ చేస్ , గోల్డ్ మ్యాన్ శాక్స్, సిటి గ్రూప్ లాంటి ప్రఖ్యాత ఆర్థిక సంస్థలు నగరంలో భారీ టెక్నాలజీ, అనలిటిక్స్ కేంద్రాలను నిర్వహిస్తున్నాయి. నగరంలో ప్రస్తుతం 400 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు మూడు లక్షల మందికి పైగా వృత్తి నిపుణులకు ఉపాధి కల్పిస్తున్నాయి. తెలంగాణ ఐటీ రంగం ఎగుమతులు సంవత్సరానికి దాదాపుగా 40 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. తదుపరి దశ విస్తరణ కోసం ఏఐ సిటీ, ఫ్యూచర్ సిటీ, ఏఐకేఏఎంలను ఏర్పాటు చేస్తున్నాం. వీటి ద్వారా ఏఐ ఎకోసిస్టమ్‌ను మరింత బలోపేతం చేయడం, డిజిటల్ మౌలిక వసతులను మెరుగుపర్చడం, ఏఐ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు అవసరమైన నిపుణులను తయారు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం అని మంత్రి అన్నారు. డిజిటల్ యుగంలో సీఎఫ్‌ఓల పాత్ర మరింత కీలకంగా మారింది కృత్రిమ మేధ, డేటా ఆధారిత రంగాల్లో పెట్టుబడులకు మార్గనిర్దేశర చేయడంలో వారి సేవలు మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నాయని శ్రీధర్ బాబు వివరించారు. సదస్సులో మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ కె.వి.చౌదరి, ప్రముఖ నిర్మాత, విజ్ఞానజ్యోతి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ అధ్యక్షుడు దగ్గుబాటి సురేశ్ బాబు, ఫిక్కి సిఎఫ్ ఓ కౌన్సిల్ ఛైర్మన్ రజనీష్ జైన్, కో ఛైర్మన్ సుబ్బయ్య కుమార్, విజ్ఞాన జ్యోతి సంస్థల సిఇఓ, మాజీ డిజిపి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల్లో నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో ప్రజలకు పారదర్శకంగా వేగవంతమైన సేవలు అందించడానికి తెలంగాణ హౌసింగ్ బోర్డు రూపొందించిన రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను మంత్రి శనివారం నాడు సచివాలయంలో ప్రారంభించారు. అలాగే తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికకు సంబంధించిన పోస్టర్‌ను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ 99 రోజుల్లో హౌసింగ్ కార్పొరేషన్, హౌసింగ్ బోర్డ్ నిర్ధేశిరచుకున్న లక్ష్యాలను చేరుకునే విధంగా అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. హౌసింగ్ బోర్డ్ పరిధిలో ఇండ్లు, ప్లాట్లు, స్థలాలను వాయిదాల రూపంలో కొనుగోలు చేశారని ఇందులో కొంతమంది అసలు మరికొంతమంది వడ్డీలు చెల్లించాలని, ఇంకొంతమంది వాయిదాల గడువు ముగిసి పోయిందని ఈ విధంగా దాదాపు ఐదు వేల మంది తమ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిఉందని ఈసందర్భంగా అధికారులు మంత్రికి వివరించారు.దీనిపై మంత్రి గారు స్పందిస్తూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అసలు, వడ్డీ, ప్రస్తుత మార్కెట్ ధరలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. ఈ పోర్టల్ వల్ల ప్రజలు ఎవరూ అధికారుల చుట్టూ తిరగవలసిన అవసరం ఉండదని, పూర్తి సమాచారం పోర్టల్ లోనే ఉంటుందన్నారు. టాయింపుదారులు తమ రిజిస్ట్రేషన్లు, చెల్లింపుల ధృవీకరణ మరియు ఇతర లావాదేవీల పర్యవేక్షణను ఒకే వేదిక ద్వారా సులభంగా పూర్తి చేసుకోవచ్చు.డిజిటల్ విధానం వల్ల పారదర్శకత పెరగడమే కాకుండా, పౌరులకు సేవలు మరింత చేరువవుతాయి. ఇది హౌసింగ్ బోర్డు మరియు అలాటీల మధ్య నమ్మకాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్యవంతమైన పాలన అందించడమే ప్రభుత్వ నిబద్ధత అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ బోర్డు ఎండీ వీపీ గౌతమ్, సీఈ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ విమర్శలు వారి విజ్ఞతకు వదిలేస్తున్నా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్





జగిత్యాల ప్రతినిధి, మార్చి 07, ( తెలంగాణ పత్రిక ):

జగిత్యాల అభివృద్ధే తన ప్రధాన ఎజెండా అని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.జగిత్యాలలోని మోతే రోడ్డులోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రీయ విద్యాలయం స్థలం విషయంలో తాను చేసిన ప్రతి పనికి పూర్తి ఆధారాలు ఉన్నాయని, గత ఏడాది నవంబర్ 2025 లో నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ . ఉత్తమ్ కుమార్ రెడ్డి కు లేఖ రాసినట్టు తెలిపారు. ఆ పత్రాలకు సంబంధించిన ఆధారాలు అవసరమైతే ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపేందుకు కూడా సిద్ధంగా ఉన్నానన్నారు. ఎంపీ ధర్మపురి అరవింద్ వ్యక్తిగత విమర్శలు చేయడం తగదని, తనపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. సోషల్ మీడియా యుగంలో ఏదీ దాచలేమని, కేంద్రీయ విద్యాలయం విషయంలో తాను ఎలాంటి కాలయాపన చేయలేదని స్పష్టం చేశారు. అనంతారం,రాయికల్ సింగరావుపేట బ్రిడ్జిలకు ఇంకా నిధులు ఎందుకు మంజూరు చేయలేదని ఎంపీని ప్రశ్నించారు. అలాగే ఆర్టికల్ 275 కింద గిరిజనులకు రావాల్సిన నిధులు ఇప్పటికీ కేంద్రం నుంచి మంజూరు కాలేదని తెలిపారు. జగిత్యాల ప్రజలు ఓట్లు వేయలేదని చిన్నచూపు చూడటం సరికాదని,అందుకే నవోదయ పాఠశాలను కోరుట్లకు కేటాయించారని వ్యాఖ్యానించారు. ఎన్నికల వరకు మాత్రమే రాజకీయాలు ఉండాలని, తర్వాత ప్రాంత అభివృద్ధి కోసం కలిసి పని చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# భిక్కనూరు పంచాయతీ నోటీసులకు విలువేది? ఆగని 'జెన్' పరిశ్రమ నిర్మాణం

- గ్రామసభలో ప్రజల మాటకు విలువ లేదా.. అంతా అధికారుల ఇష్టమేనా?
- నిర్మాణంలో మౌనం ఎందుకు ప్రజా ప్రతినిధుల ఒత్తిడా ?

భిక్కనూరు మార్చి 07 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

నిబంధనలు అతిక్రమిస్తే సామాన్యుడిపై కొరడా ఝుళిపించే అధికారులు,బడా పరిశ్రమల వద్దకు వచ్చేసరికి 'సుస్తి' ప్రదర్శిస్తున్నారా? అంటే నిజమే అనిపిస్తుంది వివరాల్లోకి వెలితే భిక్కనూరు మండల కేంద్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు చూస్తుంటే అవుననే సమాధానం వినిపిస్తోంది.ఇక్కడ నిర్మిస్తున్న జెన్ అబ్సరప్షన్ పరిశ్రమ వ్యవహారం ఇప్పుడు స్థానికంగా పెను చర్చకు దారితీస్తోంది.

**బేకాతరు చేస్తున్న అధికారుల నోటీసులు బూడిదలో పోసిన పన్నీరేనా?**

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారన్న ఫిర్యాదులతో, పంచాయతీ అధికారులు సదరు పరిశ్రమకు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. అయితే ఆ నోటీసులకు ఏమాత్రం గౌరవం ఇవ్వకుండా, పనులు ఏమాత్రం ఆపకుండా జెన్ పరిశ్రమ యాజమాన్యం పనులను పరుగులు పెట్టిస్తోంది. నోటీసు ఇచ్చి చేతులు దులుపుకున్న అధికారులు,ఆతర్వాత క్షేత్రస్థాయి లో పనులు ఆగుతున్నాయా లేదా అన్న విషయాన్ని విస్మరించడం గమనార్హం.

**అధికారుల మౌనం.. భయమా? భాగస్వామ్యమా?**

భిక్కనూరు మండల కేంద్రానికి సమీపంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న పరిశ్రమకు అనుమతులు లేవు ఇట్టి విషయం పైన ఫిబ్రవరి 20 రోజున గ్రామసభలో ప్రజలు వ్యతిరేకించారు ఈ వ్యతిరేకత నోటీసులకి పరిమితమా ఈ నిర్మాణానికి ఎవరి అండదండలు ఉన్నాయి అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు తక్షణమే నిర్మాణం విషయంలో అధికారులు స్పందించాలి. నోటీసులు ఇచ్చిన తర్వాత కూడా నిర్మాణాలు ఆగకపోవడంతో ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పరిశ్రమ యాజమాన్యం ఒత్తిడి పెరుగుతుందా అనే బలమైన సందేహం పెరుగుతుంది పరిశ్రమ యాజమాన్యం రాజకీయంగా లేదా ఆర్థికంగా బలంగా ఉండటంతో అధికారులు చర్యలు తీసుకోవడానికి భయపడుతున్నారా? లేక వారికి పరోక్ష సహకారం అందిస్తున్నారా అనే సందేహం కలుగుతుంది. నోటీసులు కేవలం సామాన్య ప్రజల కళ్లుగప్పడానికేనా? లోపాయికారీగా పనులు కొనసాగేలా అధికారులు సహకరిస్తున్నారా? అనే పలు రకాల సందేహాలు ప్రజల మెదళ్ళలో తిరుగుతున్నాయి.



**జనాన్ని తప్పుదోవ పట్టిస్తున్న వైనం ఇక్కడ స్పష్టంగా కనిపిస్తుంది.**

ఒకవైపు నోటీసులు ఇచ్చామని అధికారులు చెబుతుండటం, మరోవైపు నిర్మాణ పనులు యధేచ్ఛగా సాగిపోతుండటం చూస్తుంటే.. ప్రజలను తప్పుదోవ పట్టించడానికే ఈ నాటకం ఆడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. చట్టం అందరికీ ఒక్కటేనని చెప్పే అధికారులు, ఈ విషయంలో ఎందుకు మెతకవైఖరి ప్రదర్శిస్తున్నారో అర్థం కావడం లేదని వాపోతున్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి, నోటీసులను బేకాతరు చేస్తున్న సదరు పరిశ్రమ పనులను నిలిపివేసి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని భిక్కనూరు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో అధికారుల తీరుపై పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యే అవకాశం ఉంది.

# మహిళా సాధికారితకు విద్య కీలకం చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల ప్రతినిధి, మార్చి 07, (తెలంగాణ పత్రిక ):

స్థానిక రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందస్తుగా మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు ప్రతి రంగంలో తమ ప్రతిభను చాటుతూ ముందుకు సాగుతున్నారని అన్నారు. మహిళా సాధికారిత సాధనలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థినులు సోషల్ మీడియాకు దూరంగా ఉండి తమ లక్ష్యాల సాధన కోసం కృషి చేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. ప్రతి ఒక్కరి జీవితంలో నిజమైన శ్రేయోభిలాషి తల్లేనని, అమ్మతో అన్ని విషయాలు పంచుకుంటే తప్పిదాలు తగ్గుతాయని తెలిపారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాసం, క్విజ్, రంగోలి, వీడియో మేకింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు చైర్‌పర్సన్ వాణి శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లాడుతూ




కార్యక్రమానికి విచ్చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ వాణి శ్రీనివాస్‌ను మరియు మహిళా అధ్యాపకులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. కార్యక్రమంలో డైరెక్టర్ పల్లెల నరేష్, ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, అధ్యాపకులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు, చిన్నారుల ఆరోగ్యానికి పోషకాహార పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

- అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల ప్రతినిధి, మార్చి 07, (తెలంగాణ పత్రిక ):

జగిత్యాల పట్టణంలోని 40వ వార్డులో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో శనివారం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ హాజరై గర్భిణీ స్త్రీలను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మరియు చిన్నారుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పథకాల ను తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం చిన్నారుల కోసం బాలామృతం మరియు కోడిగుడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఏఎన్ఎం నర్స్, ఆర్‌పి, అంగన్వాడీ సిబ్బంది మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు.



## 18వ డివిజన్ కార్పొరేటర్ హేమాశ్రీ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమం



కొత్తగూడెం, మార్చి 7:(తెలంగాణా పత్రిక)

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా రెండవ రోజు శనివారం పంజాబ్ గడ్డలోని 18వ డివిజన్‌లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. 18వ డివిజన్ కార్పొరేటర్ కంచర్ల హేమాశ్రీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టి, రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్త వ్యర్థాలను తొలగించారు. అలాగే రోడ్డు మార్జనకు అడ్డంగా పెరిగిన పిచ్చి మొక్కలు, జంగిల్లను తొలగించే పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కంచర్ల జమలయ్య పాల్గొని పనులను పర్యవేక్షించారు. వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు, వార్డు ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పాటి మోహనరావు తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు శుభ్రమైన పరిసరాలు కల్పించేందుకు ఇటువంటి పారిశుధ్య కార్యక్రమాలు కొనసాగిస్తామని కార్పొరేటర్ హేమాశ్రీ తెలిపారు.

## కన్నాపూర్ గ్రామంలో పారిశుధ్య పనులు నిర్వహణ.

- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కార్యక్రమం.



జగిత్యాల్ రూరల్,తెలంగాణ పత్రిక, మార్చ్ 07

తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా రెండవ రోజు కన్నాపూర్ గ్రామంలోని పాఠశాల,అంగన్వాడి కేంద్రాలలో పారిశుధ్య పనులు నిర్వహించారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పొట్టవత్తిని సతీష్ మాట్లాడుతూ, గ్రామాన్ని శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలు సహకరించి విజయవంతం చేయాలి అని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, అంగన్వాడి కేంద్రాల వద్ద శుభ్రత కార్యక్రమాలు చేపట్టి చెత్తను తొలగించారు. గ్రామ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ,గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామ పెద్దలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొట్టవత్తిని సతీష్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఈ రోజు బోధన్ బిఆర్ఏస్ పార్టీ మాజీ శాసన సభ్యులు షకీల్ అమీర్ జన్మదినని పురస్కరించుకుని. శివాలయంలో ప్రత్యేక పూజలు..





తెలంగాణ. పత్రిక ప్రేస్ రిపోర్టర్ మోహన్ బోధన్. మార్చి. 7..

నిజామాబాదు జిల్లా బోధన్ పట్టణంలోని ఏక చక్రేశ్వర శివాలయంలో ప్రత్యేక పూజలు మరియు అభిషేకం అర్చన కార్యక్రమం నిర్వహిండం జరిగింది మరియు బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అలాగే షకీల్ అన్నగారు నిండు నూరేళ్లు ఆయువు ఆరోగ్యలతో సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని ప్రార్థించడం జరిగింది ఈ కార్యక్రమంలో BRS నాయకులు.. పెర్క రామకృష్ణ అడ్లూరి నరేష్ బాకోల్ల శివ వెంకటేష్ అజయ్ అంబశీ శివకుమార్ రజక మీర్జాపురం హరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాంసాగర్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రారంభం



జుక్కల్ ఆర్సీ / తెలంగాణ పత్రిక మార్చి 7

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమాన్ని నిజాంసాగర్ మండల కేంద్రంలో ప్రారంభించారు. మార్చి 6నుండి జూన్ 12వరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, బంజపల్లి గ్రామసర్పంచ్ ఏలే సుగుణమ్మ కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావడంతో పాటు అభివృద్ధి పనులను వేగవంతంగా అమలు చేయడమే ఈ 99 రోజుల ప్రణాళిక ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఐదో శక్తి పీఠమైన శ్రీ జోగుళాంబ అమ్మవారిని & బాల బ్రహ్మేశ్వర స్వామివార్ల సందర్శనార్థమై విచ్చేసిన జగద్గురు శంకరాచార్య శ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి





జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)07/03/26

వారిని (శారదా పీఠం, శృంగేరి) మర్యాదపూర్వకంగా కలిసి, వినతి పత్రం అందజేసి, అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఆలయాలకు విచ్చేసిన ఎమ్మెల్యే విజయుడు గారికి ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. శేష వస్త్రాలతో సన్మానించడం జరిగింది. అనంతరం ఆలయాలకు విచ్చేసిన జగద్గురు శంకరాచార్య శ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి వారిని (శారదా పీఠం, శృంగేరి) కలిసి, ఆలయాల అభివృద్ధికి సంబంధించిన విషయాలను వినతి పత్రం ద్వారా తెలియజేయడం జరిగింది. సానుకూలంగా స్పందించిన స్వామి వారు ఎమ్మెల్యే విజయుడు గారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమాఖ్య సంఘం నూతన భవనానికి ప్రొసీడింగ్ కాపీ అందించిన



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)07/03/26

జోగులాంబ గద్వాల జిల్లా డీసీసీ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ సిరాజ్ జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాస్ ఈరోజు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ సహకారంతో మానవపాడు మండలం ఏ బూడిదపాడు గ్రామంలో జిల్లా ప్రెసిడెంట్ గారి సమక్షంలో రూ. 10.00 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న మహిళా సమాఖ్య సంఘం భవన నిర్మాణ పనుల ప్రొసీడింగ్ కాపీని అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగశిరమణి , మానవపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ గారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దిలేటి, మాజీ జెడ్పిటిసి రామా నాయుడు , కలుకుంట్ల తులసి రెడ్డి, చిన్న కృష్ణారెడ్డి , రమేష్ , సాగర్ , బుచ్చన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ఉచిత వైద్య శిబిరాలు ప్రారంభం





- సుజాతనగర్ పీహెచ్‌సీలో వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్
- ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.
- ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ఉచిత వైద్య శిబిరాలు.
- జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 7

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించేందుకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ అంకిత్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్ వైద్యులు అందిస్తున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకుని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. శిబిరానికి వచ్చిన ప్రజలకు వివిధ వైద్య విభాగాలకు చెందిన నిపుణులచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉచిత వైద్య శిబిరాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఈ శిబిరాలను ప్రజలు పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు ఈ వైద్య శిబిరాలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి ఎక్కువ మంది ప్రజలు శిబిరాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా రక్తపరీక్షలు, కీళ్ల సమస్యలకు సంబంధించిన పరీక్షలు, గుండె సంబంధిత పరీక్షలు వంటి ఆరోగ్య పరీక్షలను ప్రజలు చేయించుకొని తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు.అవసరమైతే రోగులను కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేసి అక్కడ అందుబాటులో ఉన్న అన్ని ప్రధాన పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులకు సూచించారు. కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో స్కానింగ్, ఎక్స్-రే వంటి పరీక్షలు అందుబాటులో ఉన్నందున అవసరమైన వారికి అక్కడ పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో ఉచిత వైద్య శిబిరాలను దశల వారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈరోజు సుజాతనగర్, జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ప్రతిరోజు రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల చొప్పున ఈ వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ఈ నెల 31వ తేదీ వరకు కొనసాగించనున్నట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరాలలో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, పీడియాట్రిక్, గైనకాలజీ, డెంటల్, ఆప్తమాలజీ వంటి ఆరు విభాగాలకు చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొని ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. శిబిరాలకు వచ్చే రోగులకు అవసరమైన మందులను ఉచితంగా అందజేయడంతో పాటు అవసరమైతే మెరుగైన చికిత్స కోసం పై స్థాయి ఆసుపత్రులకు రిఫర్ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ ఉచిత వైద్య శిబిరాలపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించి ఎక్కువ మంది ప్రజలు ఈ సేవలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, తాసిల్దార్ ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ రమేష్, ఎంపీడీవో భారతి సంబంధిత శాఖల అధికారులు వైద్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో ఎంపికైన విద్యార్థులను అభినందించిన ఎంఈఓ సలీం



కోదాడ, మార్చి07(తెలంగాణ పత్రిక):

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించనున్న 69వ సాఫ్ట్‌బాల్ అండర్14 రాష్ట్ర స్థాయి బాలుర టోర్నమెంట్ మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురులో మార్చి 8, 9 తేదీలలో జరగనున్న ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టుకు కోదాడ బాలుర పాఠశాలకు చెందిన క్రీడాకారులు షేక్ అనస్, షేక్ రిషాన్, షేక్ మికాయిల్ ఎంపికైనట్లు కోచ్ సిద్ధిఖ్ తెలిపారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ సలీం షరీఫ్ క్రీడాకారులను అభినందించారు. ఒలింపిక్స్ క్రీడలలో ఒకటైన సాఫ్ట్‌బాల్ క్రీడలో కోదాడకు చెందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణ మని పేర్కొన్నారు. రాబోయే రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన చేసి జాతీయ స్థాయి పోటీలకు కూడా ఎంపిక కావాలని ఆకాంక్షించారు. క్రీడాకారులు ఫిట్నెస్ పట్ల చూపుతున్న శ్రద్ధ అభినందనీయమన్నారు. వారు లక్ష్యాన్ని సాధించాలని మనసారా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కోదాడ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి సురేష్, కార్యదర్శి ఉస్మాన్ ,డాక్టర్ నందకిషోర్, డాక్టర్ చైతన్య, డాక్టర్ దిలీప్, డాక్టర్ నరసింహా రెడ్డి, సభ్యులు ఖాజా మియా, తుమ్మల సురేష్, మీరా, జబ్బార్, ఏడుకొండలు, అసోసియేషన్ సభ్యులు బడుగుల సైదులు, నాయిని నాగేశ్వర రావు, జబ్బార్, శ్రీకాంత్, బాలరాజు, బుల్లయ్య, శ్రీను తదితరులు హృదయ పూర్వకంగా అభినందనలు తెలిపారు. వారి తల్లిదండ్రులు అతనిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# యశోద హాస్పిటల్ వారి సేవలు అభినందనీయం



- ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ లిక్కీ గురవమ్మ వెంకటయ్య

కోదాడ, మార్చి07(తెలంగాణ పత్రిక):

జంపాల సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ యశోద హాస్పిటల్ మలక్ పేట్ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం కోదాడ మండలం తొగర్రాయి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఏర్పాటు చేసినటువంటి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచి లిక్కి గురవమ్మ వెంకటయ్య, ఉప సర్పంచి అమర బోయిన ఉమామహేశ్వరి శ్రీనివాస్ లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. గ్రామంలో ఉచితంగా గుండె వ్యాధి, స్త్రీ వ్యాధి , ఎముకల వ్యాధి, క్యాన్సర్ వ్యాధి, జనరల్ వ్యాధి, మరియు అనేక రకాల వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేయడం అభినందనీయమన్నారు. గ్రామంలో యశోద హాస్పిటల్ వారు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వైద్య బృందానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ భారతి చారిటబుల్ సభ్యులు, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, మరియు పగిడిమర్రి మదన్ మోహన్ రావు, వేముల వెంకటేశ్వర్లు, జంపాల శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి అవినాష్, తలమర్తి వీరబాబు, చడపంగు రవి, నాయకులు పెద్దలు, యువకులు మహిళలు పాల్గొన్నారు.

# గ్రామాలకు 21.04 కోట్ల ఆర్థిక సంఘం నిధులు విడుదల



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 07 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలో ఉన్న గ్రామ పంచాయతీలకు 21 కోట్ల నాలుగు లక్షల రూపాయల 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షశనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఉన్న 13 గ్రామీణ మండలాల పరిధిలో ఉన్న గ్రామాలకు 2023-24, 2024-25 సంవత్సరానికి సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులు 13 జనవరి 2026, 17 ఫిబ్రవరి 2026, 26 ఫిబ్రవరి 2026 తేదీలలో మూడు విడతల్లో మొత్తం ఇప్పటి వరకు దాదాపు 21 కోట్ల 4 లక్షల రూపాయలు విడుదల కావడం జరిగిందని, ఇందులో అన్ టైడ్ గ్రాంట్ 5 కోట్ల 73 లక్షలు, టైడ్ గ్రాండ్ 15 కోట్ల 31 లక్షలు ఉన్నాయని తెలిపారు.అన్ టైడ్ గ్రాంట్ నిధులతో సంబంధిత కరెంట్ బిల్లుల చెల్లింపు, జీతాల చెల్లింపు, ఇతర కార్యాలయ ఖర్చులు ఉంటాయని, టైడ్ గ్రాంట్ నిధులతో అభివృద్ధి పనులకు సంబంధించి వినియోగించడం జరుగుతుందని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి






**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 07,(తెలంగాణ పత్రిక)

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన– ప్రగతి ప్రణాళికా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 17, 31, 32, 33 వార్డులలో చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ సంపత్, చైర్ పర్సన్ దావ స్వాతి, వైస్ చైర్ పర్సన్ సత్యనారాయణ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు వరకు 99 రోజుల కార్యచరణ రూపొందించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లలు భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో, కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, చిన్న సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. 17వ వార్డులోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. అనంతరం రాంనగర్ ప్రాంతంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళ సోదరిమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు





**- ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట.**
**- 26 మంది వికలాంగులకు స్కూటీలు పంపిణి**
**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి 7 ( తెలంగాణ పత్రిక )

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం రోజున పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే హాజరై మహిళా సోదరిమణులను సన్మానించారు. ముందుగా ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 10 లక్షల రూపాయలతో మున్సిపల్ కొనుగోలు చేసిన మూడు ట్రాక్టర్ ట్రాలీలను ప్రారంభించి అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 40 లక్షల రూపాయలతో 26 మంది వికలాంగులకు టీవీఎస్ జుపిటర్ స్కూటీలనుఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ.సృష్టికి మూలం అమ్మ అని మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆకాశంలో సగం అవకాశాల్లో సగం అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా పని చేస్తున్నారని మహిళలను అన్ని రంగాల్లో రాణించడం జరుగుతుందని ప్రతి మహిళను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని అందుకు మహిళలకు అన్ని రంగాల్లో ముందుండి వారి ప్రతిభను గుర్తించి వారికి అవకాశాలను కల్పించడం జరుగుతుందని రాజకీయాల్లోనూ ప్రభుత్వపరంగా ఐపీఎస్ ఐఏఎస్ అధికారులుగా రాణిస్తున్నారని అన్నారు. మెప్మా సోదరీమణులకు ఈ సందర్భంగా మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేయడం జరుగు తుందని అన్నారు అనంతరం పెద్దపల్లి మున్సిపల్ తరపున పది లక్షల రూపాయల తో కొనుగోలు చేసిన మూడు ట్రాక్టర్ ట్రాలీలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ నుగిళ్ళ మల్లన్న, వైస్ చైర్ పర్సన్ ముస్కాన్ నాజ్, మున్సిపల్ కమిషనర్ కౌన్సిలర్లు వ్యవసాయ మార్కెట్ చైర్మన్, కూర మల్ల రెడ్డి,జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణు గోపాల్, మున్సిపల్ అధికారులు, మెప్మా మహిళలు మున్సిపల్ కౌన్సిలర్, సర్పంచ్‌లు అధికారులు, సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ యాక్ట్ ఏర్పాటు చేయాలని గాంధీ పార్కులో నిరసన దీక్ష

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 07,(తెలంగాణ పత్రిక)

మంచిర్యాల పట్టణంలోని గాంధీ పార్క్ లో రాష్ట్ర ప్రభుత్వం బీసీల సామాజిక రక్షణ భద్రతకై బిసి యాక్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం ముందు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీను మాట్లాడుతూ బీసీలలో అనేక కులాలు కుల వివక్షకు గురైయ్యాయని, అనేకమైన సంచార జాతులు, అర్థ సంచార జాతుల కులాలు ఊరికి ఆమడ దూరంలో జీవిస్తున్నాయని, దేశానికి స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న బీసీలపై వివక్ష కొనసాగుతుందని వెంటనే ప్రభుత్వాలు బీసీ ఆక్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే దేశంలో, రాష్ట్రంలో అనేక సందర్భాలలో బీసీ మహిళలు అత్యాచారాలకు, హత్యకు గురై ఉన్న సందర్భాలు ఉన్నాయన్నారు. అలాగే కొన్ని కులాలను వెలివేసిన సందర్భాలున్నాయని, రాష్ట్రం లో బీసీల పై అనేక దాడులు జరిగిన నేపథ్యంలో బీసీల సామాజిక రక్షణ భద్రతకై బీసీ యాక్ట్ ఎంతో అవసరమన్నారు. ఈనెల 16 నుండి ప్రారంభం కాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బీసీ యక్ట్ పై చట్టం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామనిప్రభుత్వాన్ని హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య, కర్రే లచ్చన్న, వేముల అశోక్, రామగిరి రాజన్న చారి,చంద్రగిరి చంద్రమౌళి, పరిష శ్రీనివాస్, ఆరెందుల రాజేశం, కంపరి వేణుగోపాల్, మురళి శేఖర్, అంకం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ వాహిని జిల్లా సంయోజక్ గా కర్ణకంటి రవీందర్ ఎన్నిక

మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 07,(తెలంగాణ పత్రిక)

మంచిర్యాల జిల్లా కేంద్రం లోని మాధవ సేవాసమితి నిలయం లో శనివారం ప్రాంత కార్యాకారిణి సభ్యులు కాంతాల సంతోష్ రెడ్డి,ఆర్ ఎస్ ఎస్ నగర కార్యవహ్ పర్వతాల నర్సయ్య, సహ్ కార్యవహ్ బాపూజీ, పర్యావరణ ప్రముఖ్ చంద కిరణ్ కుమార్ సమక్షంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో మంచిర్యాల హిందూ వాహిని జిల్లా సంయోజక్ గా కర్ణకంటి రవీందర్ ను ఎన్నుకున్నారు. సహ్ సంయోజక్ గా శానగొండ మణికంఠ, ప్రచార విభాగ్ గా భూక్యా నరేందర్, నగర సంయోజక్ కండె బద్రి నారాయణ, రామగిరి శ్రీనివాస్, ధారంగుల సాయి కుమార్, నాగారపు సంతోష్,మల్క ప్రతాప్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కర్ణకంటి రవీందర్ మాట్లాడుతూ హిందూ వాహిని మంచిర్యాల జిల్లా సంయోజక్‌గా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.



నాపై పూర్తి విశ్వాసంతో బాధ్యతను అప్పగించినందుకు వమ్ముచేయకుండా నిర్వర్తిస్తానని తెలిపారు.

## గాయపడిన తాళ్లపల్లి తిరుపతి గౌడ్‌ను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి..

**- వీణవంక గీత కార్మిక సంఘం డిమాండ్...**

వీణవంక ప్రతినిధి, మార్చి 7( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల కేంద్రానికి చెందిన తాళ్లపెల్లి తిరుపతి గౌడ్( 45) రోజువారి గౌడ వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా, శుక్రవారం మధ్యాహ్నం 4 గంటలకు ప్రమాదవశాత్తు మోకుజారి అదుపుతప్పి క్రిందపడిపోగా, తిరుపతికి తీవ్ర గాయాలు కాగా, హుటాహుటిన జమ్మికుంట ప్రైవేట్ హాస్పిటల్ తరలించి వైద్యం అందిస్తున్నారు. వైద్యం చేయడానికి సరిపడా ఆర్థిక సోమత లేనందున, దాతలు, ప్రభుత్వం ముందుకువచ్చి ఆర్థిక సాయం చేయాలని, కుటుంబ సభ్యులు అర్జిస్తున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన తాళ్ల పెల్లి తిరుపతి గౌడ్ కి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. గౌడ సంఘం కార్మికుడు ఇలాంటి దుస్థితి వచ్చింది.కావున అతని కుటుంబాన్ని ప్రభుత్వం ఎక్సైజ్ డిపార్ట్మెంట్ నుండి ఎక్స్‌గ్రేషన్, ఇతర ప్రభుత్వ లబ్ధిని ఇచ్చి ఆదుకోవాల్సిందిగా అతని కుటుంబ సభ్యులు గౌడ సంఘం సభ్యులు కోరుతున్నారు.

## టవర్ సర్కిల్ వద్ద చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల ప్రతినిధి,మార్చి 7, (తెలంగాణ పత్రిక ):

జగిత్యాల పట్టణంలోని టవర్ సర్కిల్ వద్ద నిత్య జనగణమన మిత్ర బృందం ఆధ్వర్యంలో, ఉత్తూరి గంగాధర్ సమన్వయంతో కీ.శే. ఉత్తూరి గంగారాం, సరోజనల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన వాటర్ కూలర్ చలివేంద్రాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా నిర్వహించిన నిత్య జనగణమన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు తోట మల్లికార్జున్, డిష్ జగన్, కొలగాని సత్యం, ఏనుగుల రాజు, కౌన్సిలర్ బొలుసాని శ్రీనివాస్, కౌన్సిలర్ జ్ఞానేశ్వర్, బోడ్ల జగదీష్, రేపల్లె హరికృష్ణ, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు...

**- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు..**




వీణవంక ప్రతినిధి, మార్చి 7 ( తెలంగాణ పత్రిక).

తెలంగాణ ఆదర్శ పాఠశాల ఘన్ముక్లలో ఘనంగా 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడుకోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారిణి శోభారాణి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు చదువుతో పాటు అన్ని కార్యక్రమాలలో ముందుండాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ మోయిజ్ బేగ్, ఉపాధ్యాయబృందం విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు పాఠశాలలో పొందిన్జ్ఞానంతో వివిధ రంగాలలో రాణించాలని, 10వ తరగతి వార్షిక పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు.తదుపరి అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండల విద్యాధికారిణి శోభారాణిని శాలువాతో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయబృందం సత్కరించారు. విద్యార్థులు తమ పాఠశాల ఉపాధ్యాయులను సత్కరించారు. అనంతరం విద్యార్థుల ఆట పాటలు ఆకట్టుకున్నాయి.

## ఉపాధి హామీ పని వద్ద కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 07, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం విలాసాగర్ గ్రామం సర్పంచ్ ఏనుగుల కనకయ్య చేతుల మీదుగా శనివారం ఉపాధి హామీ పని వద్ద కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఎం శ్రీనివాస్, ఏఎన్ఎం సునీత , టిఏ ప్రవీణ్ , ఆశలు సుజాత, నీరజ, ఎఫ్ఏ కనకరాజు లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం..,నాగమణికి అండగా అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి



పరకాల/గీసుకొండ/ మార్చి 7 తెలంగాణ పత్రిక

గీసుకొండ మండలంలోని మచ్చాపూర్ గ్రామానికి చెందిన కోల నాగమణి పుట్టుకతోనే అంగవైకల్యంతో బాధపడుతూ తన పనులు తాను చేసుకోలేని పరిస్థితిలో ఉన్న విషయం గ్రామానికి చెందిన వేల్పుల సురేష్ ద్వారా ప్రముఖ పారిశ్రామిక వేత్త అల్లం బాల కిషోర్ రెడ్డికి తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన బాల కిషోర్ రెడ్డి మానవత్వంతో ముందుకు వచ్చి నాగమణికి రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. అంతేకాకుండా ప్రతి నెల రూ.3,000 చొప్పున సహాయం అందిస్తూ ఆమెకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వేల్పుల సురేష్, గోనె మల్లా రెడ్డి, ఎరుకొండ వసుదేవుడు, ఆగయ్య తదితరులు పాల్గొన్నారు. బాలకిశోర్ రెడ్డి సేవాభావాన్ని గ్రామ ప్రజలు ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. అల్లం బాల కిషోర్ రెడ్డీ యువ సైన్యం.

## ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

– జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 07,(తెలంగాణ పత్రిక)

జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణ పనులను చేపట్టిందని,ఈ క్రమంలో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం సాయికుంట ప్రాంతంలో నిర్మిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రూప్ టీఎస్ మెదక్ జిల్లా శాఖ క్యాలెండర్ ఆవిష్కరించిన మెదక్ జిల్లా విద్యాధికారి విజయ



వెల్దుర్తి మండల ప్రతినిధి, మార్చ్ 07 (తెలంగాణ పత్రిక):

రికగనైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ మెదక్ జిల్లా శాఖ క్యాలెండర్ ను జిల్లా విద్యాధికారి శ్రీమతి ఏ.విజయ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యార్థుల్లో భాషా నైపుణ్యాల పెంపుకై భాషా పండితులందరూ కృషి చేయాలని సూచించారు. అలాగే అధ్యక్షులు నాగేందర్ మాట్లాడుతూ మిగిలిపోయిన భాషా పండితులందరికీ ఈ వేసవి సెలవుల్లో ప్రమోషన్లు ఇవ్వాలని, ఈ మధ్యనే విద్యా కమిషన్ ఇచ్చిన నివేదికను రూప్ టి ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రూప్ .టి. ఎస్ .జిల్లా నూతన అధ్యక్షులు బొల్లు నాగేందర్, నూతన ప్రధాన కార్యదర్శి గడ్డం శశి కుమార్, జిల్లా సాంస్కృతిక అధ్యక్షులు సిద్ధిరాములు, ఘనపూర్ జిహెచ్ఎం శ్రీ ఎ. కరుణాకర్ , బూరుగుపల్లి జి హెచ్ ఎంమ్ నాగుల్ మీరా, మిత్రులు నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు

– జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపిఎస్

సూర్యాపేట, మార్చి07(తెలంగాణ పత్రిక)

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ జిల్లా లోని మహిళలందరికీ జిల్లా పోలీస్ శాఖ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సంధార్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలకు గౌరవం మరియు సమాన అవకాశాలు లభించే సమాజంలోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. నేటి తరం మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, క్రీడలు, రాజకీయ రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ సమాజ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో మరింత మంది మహిళలు ఆత్మవిశ్వాసం, పట్టుదల మరియు సంకల్పంతో ముందుకు రావాలని ఆకాంక్షించారు. మహిళల భద్రత మరియు రక్షణ విషయంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అవసరమైనప్పుడు మహిళలు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, వారి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు



పాఠశాలలు, కళాశాలలు మరియు గ్రామాల్లో షీ టీమ్, కళ జాత బృందం ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మహిళలు తమ హక్కులు, చట్టాలు మరియు భద్రతకు సంబంధించిన సేవలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్పీగారు సూచించారు. ప్రతి మహిళా తన హక్కులపై అవగాహన పెంపొందించుకుని ధైర్యంగా ముందుకు సాగుతూ తన లక్ష్యాలను సాధించాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

# రామగుండంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



– నగరంలో కాలువ పూడికతీత పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

– రాబోయే విద్యా సంవత్సరం నాటికి పాఠశాల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి7 ( తెలంగాణ పత్రిక )

నగరంలో చేపట్టిన కాల్వ పూడికతీత పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శనివారం రామగుండంలో విస్తృతంగా పర్యటించారు. గోదావరిఖని పట్టణంలోని 49 డివిజన్ మార్కండేయ కాలనీ లో జరుగుతున్న కాల్వ పూడికతీత పనులు, ఎన్టిపిసి లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల, రామగుండం లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల, రామగుండం లోని లింగాపూర్ సమీపంలోని రోడ్డు విస్తరణ పనులు, పైప్ లైన్ పనులు, రామగుండం లోని మండల పశు వైద్యశాల,రామగుండం లోని సబ్ రిజిస్టర్ కార్యాలయం, అంతర్గాం మండలంలోని కుందనపల్లి కేజీబీవీ లను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,

గోదావరిఖని పట్టణంలోని కాలువ పూడిక తీత పనులు సకాలంలో పూర్తి



చేయాలని కలెక్టర్ ఆదేశించారు.రామగుండంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో నిర్మిస్తున్న అదనపు గదులు, కాంపౌండ్ వాల్, భోజనశాల ,పనులను వచ్చే మే మాసం నాటికి పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం నాటికి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అన్నారు. కేజీబీవీ కుందనపల్లిలో డార్క్ ఏరియా లేకుండా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, కోతులు సమస్యలు తలెత్తకుండా రక్షణ చర్యలు చేపట్టాలని, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, గ్రౌండ్ లెవెలింగ్ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.మస్జిద్ చౌరస్తా నుండి లింగాపూర్ వరకు చేపట్టిన 4 లైన్ రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు ఆటంకంగా ఉన్న పైప్ లైన్ తరలింపు పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పశు వైద్యశాలలో సిబ్బంది విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో వేసవి దృష్ట్యా త్రాగునీరు అందుబాటులో పెట్టాలని, స్లాట్ ప్రకారం రిజిస్ట్రేషన్ సకాలంలో అయ్యేలా చూడాలన్నారు.ఈ పర్యటనలో రామ గుండం మేయర్ మహంకాళి స్వామి పలు డివిజన్ కార్పొరేటర్లు పంచాయతీరాజ్ శాఖ డీఈ అప్పల్ నాయుడు, ఏఈ రాజ్ కుమార్, రోడ్లు భవనాలు శాఖ ఏఈ జావిద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో పేదల సొంతింటి కల సాకారమవుతుంది

– కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు : వన్నెల రమణారెడ్డి

– ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం వేడుకలు – శుభాకాంక్షలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 07, తెలంగాణ పత్రిక

ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి అన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో బోయినిపల్లి మండలం కోరెం గ్రామానికి చెందిన జుట్టు రేఖ – తిరుపతి కుటుంబానికి మంజూరైన ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా వన్నెల రమణారెడ్డి మాట్లాడుతూ, పేద, మధ్య తరగతి కుటుంబాలకు సొంత ఇల్లు అనేది జీవితకాల కల అని అన్నారు. ఆ కలను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిజం చేస్తోందని తెలిపారు. ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో స్థిరత్వం, భద్రత కల్పిస్తాయని అన్నారు. అలాగే చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిరంతరం ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తూ పేదలకు ఇళ్లు



అందేలా చర్యలు తీసుకుంటున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రోమాల అజయ్,కాంగ్రెస్ గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు ముద్దం వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు మండల ఆర్ఎంపీ అసోసియేషన్ అధ్యక్షుడు పులి హన్మాండ్లు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పంటలపై నానో యూరియా నానో డిఏపి వాడడం ద్వారా పోషకాలు పుష్కలంగా అంది దిగుబడి పెంచుకోవచ్చు

– మండల వ్యవసాయ అధికారి కృష్ణ కుమార్

నర్సంపేట మార్చి 7 తెలంగాణ పత్రిక

రాములు నాయక్ తండలో " ఏరువాక రైతు సాగు బడి " రైతులకు వివిధ పంటల పై అవగాహన కార్యక్రమాలు స్తానిక కౌన్సిలర్ మాత్రు రాథోడ్ అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమాలు లో మండల వ్యవసాయ అధికారి కృష్ణ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంట లో మొగి పురుగు పాముపోడ తెగులు ఎక్కువగా ఆశించి పంటకు నష్టం కాలిగిస్తున్నై అని వాటి నివారణకు కార్టోప్ హైడ్రో క్లోరైడ్ ప్రోపికనోజోలె అనే మందులు పిచికారి చేసి అదుపు చేయవచ్చు అని తెలియజేసారు. రైతులు యూరియ ను మోతాదు మేరకు వాడడం ద్వార ఈ తెగుల్లాను అదుపులో ఉంచవచ్చు అని తెలియజేసారు. నానో యూరియ నానో డి ఎ పి వాడడం ద్వార పోషకాలను సమర్ధవతంగా ఉపయోగించవచ్చు. రైతు అందరు వానాకాలంలో పచ్చి రొట్ట పంటలు వేయడం ద్వార



భూమి ఆరోగ్యం బాగుపడి పంటలు ఆరోగ్యంగా పెరుగుతాయి. రైతులు అవసరం అయితే తప్ప రసాయన పురుగు మందులు వాడకూడదు. ఈ కార్యక్రమాంలో వ్యవసాయ విస్తరణ అధికారి వినయ్కర్, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇతడిది గుర్తించి ఆర్థిక సహాయం చేస్తే మరింత ఇంక్ బెటర్ల తయారీ చేస్తా అని అంటున్న కొలకాని సంపత్ నజర్

– గత కొన్ని రోజులుగా ఇంక్ బెటర్ల వినియోగం చేస్తున్న గర్శకుర్తి కొలకాని సంపత్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 07, తెలంగాణ పత్రిక

గుడ్ల పై కోడి పొదగకుండానే పిల్లలను ఉత్పత్తి చేసే ఇంక్ బెటర్ల తయారీపై ప్రత్యేక దృష్టి సాధించి ప్రభుత్వం కొంత ఆర్థిక సాయం చేయాలని కొలకాని సంపత్ కోరుతున్నాడు. వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన కొలకాని సంపత్ అనే యువకుడు ఇంకుబేటర్లను తయారుచేసి ఉపాధి మార్గాన్ని ఎంచుకున్నాడు కేవలం పదవ తరగతి వరకు చదువుకున్నాడు 2020 లో వారి తల్లిదండ్రుల దగ్గర డబ్బులు లేక చదువుకోలేదు అని సంపత్ తన తెలివితో నాటు కోళ్ల పెంపకం చే పట్టాడు అయితే గుడ్లపై కోళ్లను పొదిగిస్తూ పిల్లలను పెంచడం ఆలస్యంగా మారింది ఈ విషయాన్ని గ్రహించిన సంపత్ సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా తెగ వైరల్ గా మారింది ఇంకు బెటర్ లను తయారీపై దృష్టి పెట్టాడు ఇంకు బెటర్ ల తయారీ పై ఏర్పడిన లోపల వల్ల వేసిన గుడ్లు చిన్న చిన్న లోపాలను అధిక అధిగామించడానికి యూట్యూబ్ లోని ఇంకుబేటర్ల తయారీ విధానాన్ని అనుసరించాడు దీంతో తయారీ విధానాన్ని అనుసరించాడు దీంతో తయారీ విధానం పై పట్టు సాధించిన కొలకాని సంపత్ కొంతకాలంగా ఇంకు బెటర్ లను స్వయంగా తానే తయారు చేస్తూ అమ్మకాలు సాగిస్తున్నాడు ప్రభుత్వం సహాయం చేస్తే మరింత ఎక్కువ చేస్తానని కోరుతున్నారు.



కొలకాని సంపత్ ప్రభుత్వం ఇతడిని గుర్తించి ఆదుకోవాలని కోరుతూ

ఇంకుబేటర్ల తయారీ కి ఖర్చు సల్పంగానే ఉంటుంది కేవలం 2000 రూపాయల ఖర్చుతో తయారు చేసే ఇంకు బెటర్ లను 4000 వరకు అమ్మకం చేస్తూ ఎంతో ఆదర్శంగా నిలుస్తూ కరీంనగర్ జిల్లాకు మంచి పేరు తెచ్చుకున్న కొలకాని సంపత్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అనేక గ్రామాలకు వందలాది ఇంకుబేటర్లను అమ్మకం చేసిన కొలకాని సంపత్ దీన్నే పని వృత్తిగా ఎంచుకొని జీవన ఉపాధి పొందుతున్నాడు.

కొలకాని సంపత్ తయారీ విధానం ఇలా ఉంటుంది

చేపలకు వినియోగించే ఒక ధర్మకోల్ డబ్బు వైర్లకు చుట్టే ఒక టేపు కంప్యూటర్ లో అమర్చే చిన్న ఫ్యాన్ రెండు హోల్డర్లు రెండు 60 వాట్స్ బల్బులు ధర్మ స్టార్టర్ ఇంకో బెటర్ తయారీ అవసరం ధర్మకోల్ డబ్బాలో వేడి తగ్గకుండా ఉండేలా టేపుతో డబ్బా చుట్టూ చుట్టాలి ఆ తరువాత డబ్బా లోపల కంప్యూటర్ ఫ్యాన్ తో పాటు హోల్డర్లను బిగించి బల్బులు అమర్చాలి ధర్మ స్టార్టర్ బయట కనిపించేలా అమర్చుకొని కరెంటు కనెక్షన్ ఇవ్వాలి దీంతో ఇంకు బెటర్ తయారీ విధానం పూర్తి కాగా డబ్బా సైజును బట్టి కోడిగుడ్లు ఇంక్యుబేటర్లలో వరుస క్రమంలో పేర్చి బల్బులు ఆన్ చేసి 21 రోజులు ఉంచితే పిల్లలు ఉత్పత్తి అవుతాయి ఆ తర్వాత రెండు రోజుల కోడి పిల్లలను బ్రూటింగ్ పెట్టి బయట వేస్తే సరి.

ఏడాదిన్నర నుండి ఇంకు బెటర్ల తయారు చేస్తున్న కొలకాని సంపత్ గ్రామం గర్శకుర్తి

ఏడాదిన్నర కాలం నుండి ఇంక్ బెటర్ ల తయారు చేస్తున్న సల్ప పెట్టుబడితో అధిక లాభం అర్జించే అవకాశం ఉండడంతో దీన్నే వృత్తిగా ఎంచుకున్న తాను తయారుచేసిన ఇంక్యుబేటర్లు మంచి డిమాండ్ ఉంది అని అంటున్న కోలకాని సంపత్ ఇతను ఉమ్మడి కరీంనగర్ ఉమ్మడి వరంగల్ ఉమ్మడి నిజామాబాద్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రాంతాలకు వందలాది ఇంక్యుబేటర్ల అమ్మకం చేశాడు నాటు కోళ్ల పెంపకం తో పాటు ఇంకో బెటర్ ల తయారీతో ఆశించిన ఆదాయం వస్తుంది అంటున్న కొలకాని సంపత్ కష్టపడితే ఫలితం ఉంటుందని కోరుతున్నాడు దయచేసి ప్రభుత్వం ఇతను గుర్తించి కొంత ఆర్థిక సహాయం చేస్తే మరింత ఇంక్ బెటర్ లు తయారు చేస్తారని కోరుతున్నాడు.

# శ్రీసిద్ధరామేశ్వర స్వామి స్వయంభూలింగ మహా క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

– తేదీ;07;03;2026 శనివారం నుండి తేదీ; 11;03;2026 బుధవారం వరకు.

– భక్తుల రాకకు విస్తృత ఏర్పాట్లు

భిక్కనూరు మార్చి 07 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

దక్షిణ కాశీగా పేరుగాంచిన భిక్కనూరు శ్రీసిద్ధరామేశ్వర స్వామి ఆలయంలో జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు.ఈ బ్రహ్మోత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ఆలయ పరిసరాల్లో అన్ని సౌకర్యాలను సిద్ధం చేశారు. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు శనివారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరిశర్మ, కొడకండ్ల సిద్ధగిరి శర్మ, న్యాలకంటి రాజేశ్వరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు, అనంతరం స్వామివారి పల్లకి సేవను ఆలయ ప్రాంగణంలో ప్రారంభమై గ్రామం లోని శ్రీ సిద్ధగిరి శ్రీ రామగిరి సమాధుల వద్దకు బాజా భజంత్రీలతో పల్లకి సేవను తీసుకువెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి తిరిగి దేవాలయానికి పల్లకి సేవ చేరుకున్నది. ఆలయం ఎంతో మహిమాన్వితమైన క్షేత్రంగా ప్రసిద్ధి చెందడంతో బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల తాకిడి అధికంగా ఉండే అవకాశముందని అధికారులు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎటువంటి అసౌకర్యా లు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. భక్తుల రద్దీని నియంత్రిం చేందుకు ప్రత్యేక దర్శన మార్గాలు, తాగునీటి సదుపాయం, పార్కింగ్ ఏర్పాట్లు,శు భ్రత చర్యలు చేపట్టారు. అలాగే భక్తుల భద్రత కోసం పోలీసు సిబ్బందిని కూడా



నియమించారు.ఆలయ పరిసరాల్లో వైద్య సదుపాయం, తాత్కాలిక షెడ్లు, విశ్రాంతి ప్రాంతాలు ఏర్పాట్లు పూర్తి చేశారు. బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీతో పాటు స్థానిక అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తులు శాంతి భద్రతల మధ్య స్వామివారిని దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో చేస్తున్నామని ఆలయ పున:నిర్మాణ కమిటీ అధ్యక్షులు తాటిపాముల లింబాద్రి, ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీధర్, అలయ శ్రీసిద్ధగిరి సదాశివ మహంత్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ అందే మహేందర్ రెడ్డి ,అధికారులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు తెలిపారు.

# పూర్వకాలంలో మన పెద్దలు ఎక్కువ శ్రమపడి సీజనల్గా లభించే ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకునేవారు





– వారిని అనుసరించి మనము క్రమ పద్ధతిలో జీవించాలి

– కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నల్లబెల్లి మార్చి 7 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా నల్లబెల్లిలోని రైతువేదికలో ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఇందులో ప్రధానంగా వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక వైద్య నిపుణులచే నిర్వహించే మెడికల్ క్యాంపును ప్రారంభించారు.ప్రజలు అనారోగ్య సమస్యలు రాకుండా ఉండడానికి ప్రధానంగా వారి జీవన శైలిలో మార్పులు చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న పౌష్టిక ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. పూర్వకాలంలో మన పెద్దలు ఎక్కువ శ్రమపడి సీజనల్గా లభించే ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకునేవారని వారిని అనుసరించి మనమూ క్రమ పద్ధతిలో జీవించాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి నివేదిక లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖలో ప్రజలకు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహనతో పాటు నాలుగు దశలుగా మాతా శిశు, కిశోర, వృద్ధుల సేవలు మధుమేహం అధిక రక్తపోటు క్యాన్సర్ పరీక్షలు, టీబీ పరీక్షలు, డెంగ్యూ మలేరియా తదితర పరీక్షలను ఉచితం గా నిర్వహించిట స్పెషలిస్ట్ డాక్టర్లచే పరీక్షలు చికిత్సలు అందిస్తామని తెలిపారు. అలాగే మార్చి ఎనిమిదో తేదీన 14 సంవత్సరాల పైబడి 15 సంవత్సరాల బాలికలకు గర్భస్థ ముఖద్వారా క్యాన్సర్ రాకుండా హెచ్ పి వి వ్యాక్సిన్ను ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నర్సంపేట, సికేఎం హాస్పిటల్ వరంగల్, ఎంజీఎం వరంగల్, ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేటలలో ప్రారంభిస్తామని దానికి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి బిడ్డలకు వ్యాక్సినేషన్ వేయించాలని కోరారు. అనంతరము ఈ కార్యక్రమమును ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కూడా ప్రారంభిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగపరుచు కోవాలని తెలిపినారు. స్థానిక సర్పంచ్ నాగెల్లి జ్యోతి మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ అందిస్తున్న సేవలను క్రమంగా స్వీకరించి ఆరోగ్యవంతంగా జీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, ఆర్డీవో ఉమారాణి, ఎంపీడీవో శ్రీనివాస్, తహసిల్దార్ కృష్ణ, జి జి హెచ్ నర్సంపేట డాక్టర్ కిషన్,డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్,డాక్టర్ కొమురయ్య, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఇష్తీకర్ అహ్మద్, డాక్టర్ విజయకుమార్, స్పెషలిస్ట్ వైద్యులు, స్థానిక వైద్యాధికారి డాక్టర్ ఆచార్య, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

# గ్రంథాలయం నందు మహిళా దినోత్సవం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 7

జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు మహిళా దినోత్సవ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు గ్రంథాలయ కార్యదర్శి కే .కరణ కుమారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొల్లు ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కల్పనా చౌదరి గారు పాల్గొని అన్నారు. మహిళలు నేడు అనేక రంగాలలో ముందంజలో ఉన్నారని ఇంకా మహిళలు అన్ని విధాల అన్ని రంగాలలో ఉన్నత స్థానంలో ఉండాలని అప్పుడే సమాజాభివృద్ధి కుటుంబా అభివృద్ధి జరుగుతుందని వివరించారు ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి మహిళా ఉద్యోగులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమాల్లో గ్రంథాలయ కార్యదర్శి కే కరణకుమారి ఆఫీస్ ఇన్చార్జి ఎం నవీన్ కుమార్ గ్రంథా పాలకురాలు జీ.మణిమృదుల గ్రంథ పాలకులు వాణి రుక్మిణి గీత విద్యార్థినీ విద్యార్థులు పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కస్తూరిబాయీ మహిళా మండలిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

– మహిళలు అన్ని రంగాలలో రాణించాలి – గుర్రం అరుణ



నర్సంపేట మార్చి 7 తెలంగాణ పత్రిక

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నర్సంపేట పట్టణంలోని కస్తూరి బాయీ మహిళా మండలిలో జరిగిన కార్యక్రమం లో ముఖ్య అతిధిగా సంఘం అధ్యక్షురాలు గుర్రం అరుణ పాల్గొని ప్రసంగించాడం జరిగింది. ఈ సందర్భంగా గుర్రం అరుణ గారు మాట్లాడుతూ " అవనిలో సగం, ఆకాశం లో సగం ఉన్న మహిళలు అవకాశాలలో కూడా సగభాగం కావాలి అని కోరారు. అంతర్జాతీయ, జాతీయ స్థాయిలలో మహిళలు ఉద్యోగ, రాజకీయ, శాస్త్ర, సాంకేతిక, ఆర్థిక, అంతరిక్ష, యుద్ధ, రక్షణ రంగాలలో రానిస్తూ తమ ప్రతిభ ను చాటుతున్నారన్నారు.అయినా ఆశించిన స్థాయిలో ప్రాతినిధ్యం కనిపించడం లేదు. అంతర్జాతీయ, జాతీయ స్థాయిలలో మహిళల హక్కులకు, వాటి రక్షణకు ఎన్నో చట్టాలు చేసినారన్నారు. వాటిని పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరారు. గృహహింస, లైంగిక దాడి వంటి విషయాలలో చట్టం కఠినంగా వ్యవహారించాలని సూచించారు. రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మిబాయి ,సావిత్రి భాయి పూలే,కెప్టెన్ లక్ష్మి సెహెగల్, సరోజినీ నాయుడు, ఇందిరా గాంధీ,కిరణ్ బేడీ, కల్పనా చావ్లా, సునీత విలియం, పిటీ ఉష, కరణం మల్లీశ్వరి, మిథలి రాజ్, చందా కొచ్చర్, లాంటి మహిళల జీవితాలను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్ను నిర్మించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో గుడిపూడి అరుణ,పెండెం రాజేశ్వరి, జయప్రద, ఉమ, శ్యామల, ఉష, సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# క్లాస్మేట్ కుటుంబానికి రూ 2.7లక్షల సహాయం అందించి ఉదారతను చాటుకున్న స్నేహితులు..



వీణవంక ప్రతినిధి,మార్చి 7( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో స్నేహితులు ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించిన ఎలవేని రాజేందర్ తన వాగ్దేవి ఫార్మసీ కాలేజీ కి చెందినక్లాస్మేట్స్ రాజేందర్ కుటుంబానికి 2.7 లక్షల రూపాయల అర్థిక సాయం చేసి తమఉదారతనుచాటుకున్నారు.తన ఇద్దరు పిల్లల భవిష్యత్తుకు భరోసాగా, తన భార్య, ఇద్దరు వృద్ధ తల్లితండ్రులకు బాసటగా నిలవడం కోసం, తన క్లాస్మేట్స్ అందరు తమ వంతు సహాయం,ఇతరుల నుండి సేకరించిన డబ్బును కరీంనగర్ డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లో ఫిక్సడ్ డిపాజిట్ చేసారు.ఈ కార్యక్రమంలో రాజేందర్ మిత్రులు నామోజు రమణాచారి, ముంద్రాతి చిరంజీవి, కుసుమ నవీన్, పార్లపల్లి నాగేంద్ర, రాజేందర్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీలక్ష్మి రామానంద్ కు అందజేసిన మాజీ కౌన్సిలర్ దేవజు తిరుమల సదానందం



నర్సంపేట మార్చి 7 తెలంగాణ పత్రిక

తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న సందర్భంగా ( శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని ) మున్సిపల్ చైర్ పర్సన్‌కి మున్సిపల్ కౌన్సిలర్ సభ్యులకు అందజేసిన మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడు మున్సిపల్ పాలకవర్గానికి ఉండాలని శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డికి సహకారంతో నర్సంపేట పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవాలని ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించాలని మనస్పూర్తిగా ఆకాంక్షించారు.

## నవ మహిళ సాధికార కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 7

స్థానిక నవ లిమిటెడ్ పాల్వంచ తన సంస్థ గత సంఘసేవ కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేసిన మహిళా సాధికార కేంద్రంలో నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి సునీత ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా తాటాకుల కళాకృతుల శిక్షకురాలు అమ్మద తన యొక్క అనుభవాన్ని మహిళలతో పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సునీత మాట్లాడుతూ మహిళల సామాజిక ,ఆర్థిక,సాంస్కృతిక,రాజకీయ విజయాలను గుర్తించి గౌరవించడానికి మహిళా దినోత్సవం జరుపుకుంటున్నట్టు తెలిపారు. అలాగే నవ లిమిటెడ్ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి మహిళల సాధికారత కోసం చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా సింధు క్యాషియర్ ఎస్బిఐ మాట్లాడుతూ నవ మహిళా సాధికార సంస్థ చేస్తున్న వివిధ కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని మహిళలు ఆర్థికంగా ఎదగాలని కోరారు. మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా అతిథులను సన్మానించడం జరిగింది అనంతరం మహిళా సాధికార కేంద్రంలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి బహుమతులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింధు హెచ్ఆర్, కళ్యాణి డిప్యూటీ మేనేజర్ ఎస్బిఐ, మహిళా సాధికార సిబ్బంది టీ అరుణ ,అమ్మద, అరుణ ,కవిత, దివ్య వివిధ కోర్సులలో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా హనుమాజీపేటలో ఆరోగ్య శిబిరం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 07, తెలంగాణ పత్రిక

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత రాజన్న సిరిసిల్ల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"99 రోజుల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు హనుమాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్యుల నిపుణులచే నిర్వహించే ఆరోగ్య శిబిరం ను పర్యవేక్షించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల మహిళలందరూ మరియు ప్రజలు ప్రత్యేక వైద్య నిపుణులు ఏర్పాటు చేయబడిన ఆరోగ్య సేవలను వినియోగించుకోవాల్సింది గా అవగాహన కల్పించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారికి డాక్టర్ దివ్యశ్రీ మరియు వైద్య సిబ్బందికి సూచన సలహాలు ఇచ్చారు.

## పెద్ద శివానుర్ గ్రామం లో ఈగల బెండదా



చేగుంట మర్చి 07 (తెలంగాణ పత్రిక )

చేగుంట మండల్ పెద్దశివానుర్ గ్రామం ఊరి దగ్గర కోళ్ల పౌల్ట్రీ పామ్ ఉన్నందున ఈగల ఊరిలోకే రావడం అనారోగ్యం నికిచేస్తున్నాయ్ కాబట్టి గ్రామ ప్రజలు విన్నవించు కున్నారు గ్రామ సెక్రటరీ ప్రశాంత్ పౌల్ట్రీ యాజమాన్యం నికి నోటిస్ ఇవ్వడం జరిగింది.

## ప్రభుత్వ కార్యాలయాలలో పరిసరాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, పక్కాగా చేపట్టాలి





**- రెండో రోజు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు**

**- జిల్లా కలెక్టర్ ప్రతి మా సింగ్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 07 మార్చి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ నగేష్, ఏవో యూనస్, కలెక్టరేట్ కార్యాలయ సూపరిండెంట్లు రెవిన్యూ సిబ్బందితో కలిసి కార్యాలయ సెక్షన్లను కలెక్టర్ పరిశీలించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రెండో రోజులో భాగంగా కలెక్టరేట్‌లో నిర్వహించిన పరిశుభ్రత ఫైళ్ళ క్రియారెన్స్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, వేగంగా పూర్తి చేయాలని హితవు పలికారు.మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు వరకు 99 రోజుల కార్యచరణ రూపొందించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లలు భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో, కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, చిన్న సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో సంబంధిత సెక్షన్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి పై హత్యాయత్నం కేసులో ఐదుగురిని అరెస్ట్ చేసిన 1 టౌన్ పోలీసులు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మార్చి 7

కొత్తగూడెం నెహ్రూ బస్తి రైలు పట్టాల సమీపంలో ఈ నెల 4వ తేదీన నరేష్ కోరి (40) సంవత్సరాలు అను వ్యక్తిపై హత్యాయత్నం జరిగింది.రైలు పట్టాల వద్ద ఉన్న కిరాణా దుకాణం వద్ద స్నేహితుడితో కలిసి మాట్లాడుతున్న నరేష్ పై నాతరి శ్రీనాథ్, లోకేష్,శివ సంజయ్,వసుకుల ఉదయ్,నాతరి రాజేశ్వరరావు ఏ ఐలయ్య లు దాడి చేశారు.రోకలి బండతో నరేష్ తలపై గట్టిగా కొట్టడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు.తలకు పలుచోట్ల గాయాలు కావడంతో స్పృహ కోల్పోయి ప్రాణాపాయస్థితికి చేరుకున్నాడు.వైద్యం నిమిత్తం ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రికి నరేష్ ను తరలించారు.అక్కడ చికిత్స పొందుతున్న నరేష్ పరిస్థితి విషమంగా ఉంది.నెహ్రూ బస్తీ ఏరియాలో నిర్మల అనే మహిళకు చెందిన రెండు అంతస్తుల భవనాన్ని ఐలయ్య కొన్ని నెలల క్రితం ఆక్రమించాడు.అతని వద్ద నిర్మల 4 లక్షల రూపాయలు అప్పుగా తీసుకుంది. ఆమెకు అనారోగ్యం కారణంగా ఇల్లు ఖాళీ చేసి వెళ్లడంతో అప్పు డబ్బులు ఇవ్వకపోవడంతో గత 18 నెలల నుండి ఆ ఇంట్లో ఐలయ్య కుటుంబంతో ఉంటున్నాడు.అప్పుగా తీసుకున్న డబ్బులు తిరిగి ఇస్తానని చెప్పినా,ఇల్లు ఖాళీ చేయకుండా ఇబ్బంది పెట్టాడు.ఈ విషయంలో నిర్మలకు నరేష్ సపోర్ట్ చేశాడని కక్ష పెంచుకొని ఉద్దేశపూర్వకంగా నరేష్ పై దాడి చేసిన పైన పేర్కొన్న ఐదుగురు నిందితులను శనివారం 1టౌన్ పోలీసులు అరెస్టు చేసి,వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించడం జరిగిందని కొత్తగూడెం 1టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ వివరాలను వెల్లడించారు.




## విద్యార్థులు తప్పుడు వ్యాసనాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దు

**- ఎస్ ఐ రాజేష్ రెడ్డి**

నర్సంపేట/చెన్నారావుపేట/ మార్చి 7 తెలంగాణ పత్రిక

మొక్కుంపురం, తాలూకా లీగల్ సర్వీసెస్ అథారిటీ నర్సంపేట ఆధ్వర్యంలో జయముఖి కళాశాలలో లీగల్ అవేర్నెస్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశం కాలేజీ హెచ్ఓడి డీన్ హమీద్ పాషా వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, ఈ సదస్సుకు హాజరైన న్యాయ వాదులు దొంతి సాంబయ్య, టి.సునీత, దాస్యం.రంగనాథ స్వామి మాట్లాడుతూ ఈరోజుల్లో విద్యార్థులు తప్పుడు వ్యసనాలకు అలవాటు పడి కొన్ని కొన్ని కేసులలో ఇన్వాల్వ్ అవుతున్నారని అట్టి కేసులకు నేరాలకు విద్యార్థిని విద్యార్థులు దూరంగా ఉండి వారి బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలని తెలిపారు, ఇట్టి సదస్సుకు చెన్నారావుపేట సబ్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కువగా సైబర్ క్రైమ్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ అదే విధంగా మత్తు పానీయాలకు అలవాటు పడుతూ, మొబైల్ వాడకం తమ జీవితాలను అన్యాయం చేసుకుంటున్నారని తెలిపారు, కొన్ని కొన్ని సందర్భాలలో తెలిసో తెలియకో తప్పులు చేసి ఫోక్సో కేసులలో కూడా ఇన్వాల్వ్ అవుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఒకసారి ఒక విద్యార్థి మీద కేసు నమోదు అయితే అది తన తనతో పాటు తన కుటుంబాన్ని కుటుం బాన్ని మొత్తం ఇబ్బందులకు గురి చేస్తుందని కాబట్టి విద్యార్థులు చట్టపరంగా చట్ట పరిధిలో జీవించి మంచి భారత పౌరులుగా ఎదగాలని ఈ సమాజానికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలేజీ యజమాన్యం లీగల్ సర్వీస్ అథారిటీ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.




## సిబ్బందికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం పై అవగాహన





**- పోలీసు విధుల్లో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దు**

**- పరేడ్‌ను పరిశీలించిన అదనపు ఎస్పీ మహేందర్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 07 మార్చి

మెదక్ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన వారాంతపు పరేడ్‌లో జిల్లా అదనపు ఎస్పీ. ఎస్ మహేందర్ గారు పాల్గొని, పోలీసు సిబ్బంది అందించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పరేడ్‌ను పరిశీలించి పోలీసు సిబ్బందికి క్రమశిక్షణ మరియు శారీరక దృఢత్వంపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ గారు మాట్లాడుతూ, పరేడ్ నిర్వహించడం వల్ల క్రమశిక్షణ, సమయపాలనతో పాటు సిబ్బంది మధ్య సమన్వయం (కోఆర్డినేషన్) పెరుగుతుందని తెలిపారు. ప్రతి పోలీసు అధికారి మరియు సిబ్బంది తమ విధి నిర్వహణలో అత్యంత క్రమశిక్షణతో వ్యవహరించాలని సూచించారు. ఒత్తిడితో కూడిన విధుల్లో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయరాదని,క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ శారీరక మరియు మానసిక దృఢత్వాన్ని పెంపొందించు కోవాలని అన్నారు. జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు వచ్చే విధంగా అధికారులు మరియు సిబ్బంది. అంకితభావంతో పనిచేయాలని సూచించారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు నిర్వహిస్తున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమం గురించి పోలీసు సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు "సురక్షితంగా చేరుకోండి (Arrive Alive)" కార్యక్రమం హోం మరియు రవాణా శాఖల ఆధ్వర్యం లో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల అమలు, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక తనిఖీలు చేపట్టనున్నట్లు చెప్పారు. అలాగే ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు "పిల్లల భద్రత డ్రగ్స్‌కు నో" కార్యక్రమం పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాల రూపంలో నిర్వహించబడుతుందని జిల్లా అదనపు ఎస్పీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డియస్పి లు ప్రసన్న కుమార్, రంగా నాథ్, మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్, ఆర్ఐ శైలందర్, ఎసై మల్లికార్జున్, ఆర్ఎసై లు సుభాష్, మహిపాల్, భవాని కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నూతన కోర్టు బిల్డింగ్ సముదాయానికి నిర్మాణానికి భూమి పూజ





- వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి
- అన్ని వసతులతో నూతన కోర్టు భవన సముదాయం
- కక్షిదారులకు సత్వర న్యాయం సౌలభ్యాలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 07, తెలంగాణ పత్రిక

కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు అన్ని వసతులతో నూతన కోర్టు భవన సముదాయాలు నిర్మిస్తున్నామని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ తెలిపారు. సిరిసిల్లలో సుమారు 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.81 కోట్ల 60లక్షల వ్యయంతో 12 రకాల న్యాయస్థానాలు సెల్లార్తోపాటు టెన్ ప్లస్టు శైలిలో నిర్మాణానికి శనివారం భూమి పూజ కార్య క్రమాన్ని నిర్వహించగా, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ వర్చువల్ విధానంలో శంకుస్థాపనలో పాల్గొనగా, సిరిసిల్లలో హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాంజీ, జస్టిస్ కె లక్ష్మణ్, జస్టిస్ విజయసేన్ రెడ్డి, జస్టిస్ నందికొండ నర్సింగరావు, జస్టిస్ ఇవి వేణుగోపాల్, జస్టిస్ పుల్లా కార్తీక్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీ నీరజ,కలెక్టర్ గరిమ అగ్రవాల్,ఎస్పీ మహేష్ బి గితే హాజర య్యారు. ఈ సందర్భంగా సర్వ మత ప్రార్థనలు చేసి.. శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వర్చువల్ విధానంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరిష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. నూతన కోర్టు భవన సముదాయం అన్ని కోర్టుల నిర్వహణకు సరిపోయే విధంగా ఉంటుందని వెల్లడించారు. నూతన కోర్టులో మౌలిక వసతులతోపాటు తగినంత సిబ్బంది ఉండాలని సూచించారు సిరిసిల్ల జిల్లాకు భౌగోళికంగా, పరిపాలన పరంగా ప్రాముఖ్యత ఉందని, వ్యవసాయం జీవనోపాధితో అభివృద్ధి చెందుతున్న జిల్లా అని పేర్కొన్నారు. ఇక్కడ చేనేత పరిశ్రమ ఎంతో ప్రసిద్ధి పొందింది అని పేర్కొన్నారు. నూతన కోర్టు భవన సముదాయంతో కోర్టు కు వచ్చే కక్షి దారులకు సత్వర న్యాయం లభించాలని, ఈ దిశగా న్యాయవాదులు, న్యాయ మూర్తులు సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. జిల్లా కోర్టులో 13 వేల కేసులు పైగా కేసులు పెండింగ్ లో నున్నట్లు తెలిపారు. పెండింగ్ కేస్‌ల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని, సంబంధిత అధికారులు సమన్వయముతో పని చేయాలని ఆదేశించారు.

## న్యాయవ్యవస్థ పై విశ్వాసం మరింత బలోపేతం

ఈ నూతన కోర్టు భవన నిర్మాణం ప్రజల్లో న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే కొత్త అధ్యాయానికి నాందిగా నిలుస్తుందని హైకోర్టు న్యాయమూర్తి కం జిల్లా కోర్టు పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ తుకారాంజీ పేర్కొన్నారు. రాజ్యాంగం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రతి పౌరుడికి సామాజిక న్యాయం అందేలా న్యాయవ్యవస్థ పని చేయాలన్నారు. ప్రతి పౌరుడు న్యాయస్థానాన్ని ఆశతో, నమ్మకంతో ఆశ్రయించేలా వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నూతన కోర్టు భవనం నిర్మాణం ద్వారా మౌలిక సదుపాయాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రజలకు మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందేలా అవకాశం ఏర్పడుతుందని వివరించారు. ఇది కేవలం ఒక భవనం మాత్రమే కాకుండా రాజ్యాంగ విలువలను కాపాడే న్యాయవ్యవస్థకు ఉన్న నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తుందని చెప్పారు. నిష్పక్షపాతం.. నైతిక విలువలు కాపాడడం అత్యంత ముఖ్యమని ఆ దిశగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక న్యాయం, న్యాయ పరిపాలన, సమానత్వం, నాణ్యమైన న్యాయ సేవలు అందేలా న్యాయమూర్తులు, న్యాయవాదులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బార్ సభ్యులు సత్యాన్ని వెలికితీసే బాధ్యతతో పని చేస్తూ ప్రజలకు న్యాయం అందేలా అంకితభావంతో ముందుకు సాగాలని సూచించారు.

## సిరిసిల్ల జిల్లా సంపదకు కేంద్రం, చరిత్రకు నిలయం

రాజన్న సిరిసిల్ల జిల్లా చరిత్ర, సంస్కృతి, పరిశ్రమలతో ప్రసిద్ధి పొందిన ప్రాంతం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీ నీరజ పేర్కొన్నారు పెద్ద టెక్స్టైల్ పవర్ లామ్ కేంద్రంగా ఎదిగి వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్నదని చెప్పారు. సిరిసిల్లను పవర్‌లూమ్ నగరంగా కూడా పిలుస్తారనీ. ఇక్కడ వేలాది మంది నేత కార్మికులు పగలు రాత్రి శ్రమించి దేశవ్యాప్తంగా పేరు పొందిన వస్త్రాలను తయారు చేస్తున్నారని తెలిపారు. సిరిసిల్లలో ఉన్న వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం దేశంలో ప్రసిద్ధి చెందిన పవిత్రక్షేత్రాలలో ఒకటి. ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు ఇక్కడికి వచ్చి స్వామివారిని దర్శించుకుంటారనీ. ఈ ఆలయం ఈ ప్రాంతానికి చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను తెచ్చిపెట్టిందనీ తెలిపారు.సిరిసిల్ల జిల్లా ప్రత్యేకతల్లో నేత కార్మికుల పాత్ర ఎంతో గొప్పదన్నారు. ఇక్కడి నేత కార్మికులు తయారు చేసే చీరలు, పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ లు, ఇతర వస్త్రాలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయని, వేలాది కుటుంబాలు ఈ టెక్స్టైల్ పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని చెప్పారు. అందుకే సిరిసిల్లను చరిత్ర, ఆధ్యాత్మికత, పరిశ్రమలు కలిసిన సంపద నగరంగా పేర్కొంటారని గుర్తు చేశారు. తెలంగాణలో అభివృద్ధి, సంస్కృతి, కార్మికుల కృషికి ప్రతీకగా నిలిచిన సిరిసిల్ల ఒక ముఖ్యమైన జిల్లాగా ప్రఖ్యాతిగాంచిందని పేర్కొన్నారు.

## ల్యాప్ టాప్ లు పంపిణీ..

జిల్లా సంక్షేమశాఖ ఆద్వర్యంలో దివ్యాంగ డిగ్రీ, ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ల్యాప్ టాప్‌లు, దివ్యాంగులకు బ్యాటరీ వీల్ చైర్లు, ఎంపవర్ కార్ట్ లు హై కోర్టు న్యాయమూర్తులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కలెక్టర్, ఎస్పీతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల, విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఇచ్చారు.

## హైకోర్టు న్యాయమూర్తులకు సన్మానం

అనంతరం హై కోర్టు న్యాయమూర్తులను జిల్లా కోర్టులు, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాధ్యులు, జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, Iవ అదనపు జిల్లా జడ్జి శ్రీమతి. బి.పుష్పలత, పోక్సో కోర్టు న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల – కమ్ – FAC: కార్యదర్శి, DLSA శ్రీ.పి.లక్ష్మణాచారి, సీనియర్ సివిల్ జడ్జి, వేములవాడ శ్రీ. అజయ్ కుమార్ జాదవ్, ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ.ప్రవీణ్, వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జ్యోతిర్మయి, సిరిసిల్ల అదనపు జూనియర్ సివిల్ జడ్జిలు శ్రీమతి. కావేటి సృజన, మిస్.గడ్డం మేఘన, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూపల్లి శ్రీనివాస రావు, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ.గుడిసె సదానందం, డీఎస్పీ నాగేంద్రచారి, తహసీల్దార్ మహేష్ కుమార్, జిల్లా సంక్షేమశాఖ అధికారి లక్ష్మీ రాజం, గవర్నమెంట్ ప్లీడర్స్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు తదితరులు పాల్గొన్నారు.

# రూ.5 కోట్ల ఎఫ్ఎస్టీపీ ప్లాంట్ నిరుపయోగం





- డంపింగ్ యార్డు దుర్వాసనతో డబుల్ బెడ్‌రూమ్ కాలనీ వాసుల అవస్థలు

జగిత్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 7 (తెలంగాణ పత్రిక):

జిల్లా కేంద్రంలోని డంపింగ్ యార్డులో దాదాపు రూ.5 కోట్ల వ్యయంతో నిర్మించిన ఫికల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎఫ్ఎస్టీపీ) పూర్తిస్థాయిలో వినియోగంలోకి రాక నిరుపయోగంగా మారింది. పట్టణంలోని గృహాల సెప్టిక్ ట్యాంకుల నుంచి సేకరించే మానవ వ్యర్థాలను ట్యాంకర్ల ద్వారా ఈ ప్లాంట్‌కు తరలించి శుద్ధి చేసి ఎరువులుగా తయారు చేయాల్సి ఉంది. అయితే ప్లాంట్ సక్రమంగా పనిచేయక పోవడంతో మానవ వ్యర్థాల నిర్వహణలో సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు అంటున్నారు. ప్లాంట్‌లోని యంత్రాలు సరిగా పనిచేయకపోవడంతో డంపింగ్ యార్డులో చెత్తను కాల్చుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో చెత్త నుంచి వచ్చే పొగ చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపిస్తోంది. ముఖ్యంగా డబుల్ బెడ్‌రూమ్ కాలనీతో పాటు నర్సింగాపూర్ గ్రామం, టీఆర్ నగర్, రాజారం గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. దుర్వాసన, పొగ కారణంగా ప్రజలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డు డబుల్ బెడ్‌రూమ్ కాలనీకి సమీపంలో ఉండటంతో సుమారు 250 నుంచి 300 కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని స్థానికులు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో డంపింగ్ యార్డును జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేయాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు. ఈ విషయం పై అధికారుల పర్యవేక్షణ లోపించిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

## బహిరంగ ప్రదేశాల్లో డంప్‌తో కంపు

నివాస గృహాల్లోని సెప్టిక్ ట్యాంకుల నుంచి వ్యర్థాలను మున్సిపాలిటీ అనుమతితో పనిచేసే లైసెన్స్ స్లడ్జింగ్ ఆపరేటర్లు ఎఫ్ఎస్టీపీ ప్లాంట్‌కు తరలించాలి. అక్కడ వాటిని శుద్ధి చేసి ఎరువులుగా తయారు చేసి మున్సిపాలిటీ పరిధిలోని మొక్కలకు వినియోగించడంతో పాటు రైతులకు విక్రయించే అవకాశం ఉంటుంది. అయితే కొందరు ప్రైవేటు ఆపరేటర్లు వ్యర్థాలను సేకరించి బహిరంగ ప్రదేశాల్లో పారబోత చేయడంతో వాతావరణం కలుషితం అవుతోంది. జగిత్యాల మున్సిపాలిటీలో ఐదుగురు లైసెన్స్ ఆపరేటర్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎఫ్ఎస్టీపీ ప్లాంట్ పూర్తిస్థాయిలో పనిచేయడం లేదని తెలుస్తోంది. నెలలో ఒక్కసారి మాత్రమే మానవ వ్యర్థాలను శుద్ధి చేసి ఎరువులుగా తయారు చేస్తున్నట్లు సమాచారం. దీంతో కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్లాంట్ ప్రయోజనం లేకుండా మారిందని పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## త్వరలో చర్యలు: కమిషనర్

ఎఫ్ఎస్టీపీ ప్లాంట్ పనిచేస్తోందని, కొంతమేర సాంకేతిక ఇబ్బందులు ఉన్నప్పటికీ త్వరలో పూర్తిస్థాయిలో కొనసాగించేలా చర్యలు తీసుకుంటామని జగిత్యాల మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

# గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి టీకా




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 07, తెలంగాణ పత్రిక

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత రాజన్న సిరిసిల్ల "హ్యూమన్ పాపి లోమా వైరస్" మహిళల ఆరోగ్యం కొరకు గర్భాశయ క్యాన్సర్ నివారించేందుకు టీకా వేసే కార్యక్రమం కమిషనర్ హెల్త్ మరియు ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ అధికారి ఆదేశానుసారం మహిళా దినోత్సవం8.3.2026 సందర్భంగా హెచ్ పి వి టీకా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి, వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రి మరియు ఎల్లారెడ్డిపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో హెచ్ పి వి టీకా కార్యక్రమం ప్రారంభోత్సవం చేయబడుతుంది. గర్భాశయ క్యాన్సర్ నివారించేందుకు మహిళలకు14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాలలోపు బాలికలకు అనగా (ఏప్రిల్1 తేదీ2011- మార్చి31 తేదీ 2012 మధ్య పుట్టిన ఆడపిల్లలు) హెచ్ పి వి టీకా వేయబడుతుందని కనుక ఆడపిల్లల తల్లిదండ్రులు బాధ్యత వహించి హెచ్ పి వి వ్యాక్సిన్ తప్పక ఇప్పించాలని, రాజన్న సిరిసిల్ల జిల్లాలో3773 బాలికలను గుర్తించడం జరిగిందని,బాలికల తల్లిదండ్రులను వెంట తీసుకొని గుర్తింపు కార్డుతో వచ్చి ఈ"హ్యూమన్ పాపి లోమా వైరస్" వ్యాక్సిన్ వేయించి బాలికల భవిష్యత్తు బంగారు బాట వేసి100 శాతము గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ ను జిల్లా నుంచి పారద్రోల వలసిందిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత రాజన్న సిరిసిల్ల అధికారి ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ సంపత్ కుమార్ పాల్గొన్నారు.

# మండలానికి ఆరు మహిళా సమైక్య భవనాలు మంజూరు

- కేకే కు కృతజ్ఞతలు తెలిపిన హమీద్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 7



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలానికి ఆరు మహిళ సమైక్య భవనాలు మంజూరయ్యాయి సమైక్య భవనాల మంజూరు కోసం కృషి చేసిన సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ కి మండల కాంగ్రెస్ అధ్యక్షులు హమీద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మండల అధ్యక్షులు హమీద్ మాట్లాడుతూ మండల అభివృద్ధిలో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మండల కేంద్రానికి మూడు (3) శ్రీగాధ రాజుపేట జగదాంబ తండాల కు (1) ఒక్కోటి చొప్పున మొత్తం ఆరు మహిళా సమైక్య భవనాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందనీ తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా సాధికారికత లక్ష్యంతో ముందుకు వెళుతుందని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పం తోటి ముందుకు వెళుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మహిళా మణులందరూ అండగా నిలబడి ఆశీర్వదించాలని కోరారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

- మహిళలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన గ్రామ సర్పంచ్ బొమ్మకంటి కల్పన కిరణ్



మాడుగులపల్లి/నల్గొండ/మార్చి 7:(తెలంగాణ పత్రిక):-

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మాడుగులపల్లి మండలం బొమ్మకల్లు గ్రామంలో గ్రామపంచాయతీ ఆఫీస్ నందు సర్పంచ్ బొమ్మకంటి కల్పన కిరణ్, గ్రామపంచాయతీ సెక్రటరీ రాధా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు ప్రతి రంగంలో తమ ప్రతిభను చాటుతూ ముందుకు సాగుతున్నారని అన్నారు. మహిళా సాధికారిత సాధనలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో నిజమైన శ్రేయోభిలాషి తల్లి ఎనని, అమ్మతో అన్ని విషయాలు పంచుకుంటే తప్పిదాలు తగ్గుతాయని తెలిపారు. అనంతరం మహిళా దినోత్సవం కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పెరమళ్ళ రజిత వార్డ్ మెంబర్లు వెలిజాల రమేష్ గణపతి కవిత, సావిత్ర, అంగన్వాడీ టీచర్ వెంకటమ్మ, స్కూల్ టీచర్ షబానా, చంద్రకళ, హెల్త్ స్టాప్ ఉమా, శిల్ప, ఆశవర్కర్ మణెమ్మలు కలిసి గ్రామస్థాయి సిబ్బందికి సన్మానం చేయడం జరిగింది.

## కేజీబీవీ రెసిడెన్షియల్ హాస్టల్లో వైద్య శిబిరం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 7

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా కేజీబీవీ రెసిడెన్షియల్ హాస్టల్లో వైద్య శిబిరం నిర్వహించారు మొత్తం 261 మందిని పరీక్షించి మందులు అందించారు ఈకార్యక్రమంలో విద్యార్థినిలకు సిపిఆర్ పై వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి డాక్టర్లు అభినయ్, పుష్ప, అఖిల్, అరుణ ప్రిన్సిపాల్ వసంత కళాశాల సిబ్బంది వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం పోస్టర్ ఆవిష్కరణ ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 7:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మార్చ్ 8న స్వాతి నక్షత్రం ఆదివారం రోజు నిర్వహించే వాడపల్లి శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కల్యాణ మహోత్సవం పోస్టర్స్ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ నెల స్వాతి నక్షత్రం రోజున నిర్వహించే అత్యంత విశిష్ఠ మైన స్వామి వారి కల్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని అన్నారు. అలాగే అతి త్వరలోనే దేవాలయం నందు ధ్వజస్తంభం పునర్ ప్రతిష్ట చేయనునట్టు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తాహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వినతి పత్రం అందజేత







గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 7

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ఎన్నికలకు ముందు కాంగ్రెస్పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాల ని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కోడే రమేష్ ఆధ్వర్యంలో కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపి తాహసిల్దార్కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాజిద్ హుస్సేన్ పొన్నాలపల్లె సర్పంచ్ పొన్నాల మహేష్ మండల ప్రధాన కార్యదర్శి మలేష్ యాదవ్ ఉపాధ్యక్షులు నర్సింలు మోహన్ కార్యదర్శి స్వామి కృష్ణ కాంత్ యాదవ్ డాక్టర్ సత్యనారాయణ బండ దేవయ్య లింగం అంజన్ రావు శ్రీనివాస్ దేవేందర్ యాదవ్ ఎల్లం శ్రీనివాస్ నరేష్ తిరుపతి పిట్ల రాజేష్ మహేష్ రాకేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆయిల్ ఫామ్ సాగు వైపు దృష్టి సారించండి

- జిల్లాలో ఫ్యాక్టరీ రావడం శుభపరిణామం
- సాగు విస్తీర్ణంలో మంగపేట ముందంజ
- ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు
- జిల్లా ఉద్యాన శాఖ అధికారి డి.సంజీవరావు
- సంవత్సరంలో ఫ్యాక్టరీ పూర్తవుతుందన్న ఏరియా మేనేజర్ హేమంత్ రెడ్డి



మంగపేట, మార్చి 06 (తెలంగాణ పత్రిక)

మంగపేట మండలంలోని రాజుపేట రైతువేదికలో ఉద్యాన వనశాఖ అధికారి కొప్పిరి లావణ్య అధ్యక్షతన ఆయిలపామ్ పై రైతులకు అవగాహన సధస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా జిల్లా ఉద్య నవనశాఖ అధికారి సంజీవరావు, కె ఎన్ బయో సైన్సెస్ కంపెనీ ఏరియా మేనేజర్ హేమంత్ రెడ్డి హాజరయ్యారు. సంజీవరావు మాట్లాడుతూ తరతరాలుగా రైతులు సాంప్రదాయా వ్యవసాయం చేస్తూ నష్టాలను చవిచుస్తున్నారని ఉద్యన పంట ఐన ఆయిల్ ఫామ్ పై రైతులు దృష్టి సారిస్తే మంచి లాభాలు వస్తాయన్నారు. ఇతర పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ సాగవుతుందన్నారు. జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ రావడం శుభ పరిణామమని సాగు విస్తీర్ణంలో మంగపేట ముందంజలో ఉందని ప్రకటించారు. సాగు లో పాటించవలసిన మెలకువలు, ప్రభుత్వం అందిస్తున్న అనేక రాయితీల గూర్చి వివరించారు. కేఎన్ బయోసైన్స్ కంపెని ఏరియా మేనేజర్ హేమంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులు చైతన్యవంతులని ప్రభుత్వ చూచనలు పాటిస్తూ మున్ముందు సహచర రైతులను సైతం ఆయిల్ పామ్ పంట సాగుచేసేలా కృషి చేయాలన్నారు. ఫ్యాక్టరీ నిర్మాణపనులు జరుగుతున్నాయని సంవత్సరం లోపు ప్రారంభించే అవకాశం ఉందన్నారు. ఏటూరునాగారం డివిజన్ ఉద్యనశాఖ అధికారి కోపిరి లావణ్య మాట్లాడుతూ పంట సాగు విధానం మరియు మొదటి దశ లో అంతరపంటల సాగు పంట కోత దశ తదితర విషయాల గురించి పూర్తిగా రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఏఈఓ మౌనిక, కంపెనీ ఎగ్జిక్యూట్ ఆఫీసర్స్ సాంబశివ రావు, సురేష్ రాజుపేట, బ్రాహ్మణపల్లి, సంగంపల్లి, నర్సింహాసాగర్, వాడగూడెం, బోర్ నర్సాపురం, మల్లూరు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- గూడూరు ఆశ్రమ బాలికల పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులకు ఘన సన్మానం




పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 07. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల ఆశ్రమ బాలికల పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. స్థానిక గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల గూడూరులో, ఆదివారం రోజున జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, స్థానిక గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న, మహిళా ఉపాధ్యాయులు 16 మందికి, వారితోపాటుగా మహిళా వర్కర్లు సారమ్మ, నవమాలిక, కట్టమ్మలకు, ఏ ఎన్ ఎం వసంత కు, పురుష ఉపాధ్యాయులు అయిలబోయిన వీరయ్య, మల్లెల శ్రీను, వెలిదె ప్రసాద శర్మ లు కలిసి, టవలులతో ఘనంగా సన్మానించారు. తధానంతరం మిఠాయి, కారాతో నోరు తీపి చేశారు. తమ ఇంటి ఆడపడుచుగా గౌరవిస్తున్నామని, ఆడపడుచులు అందరూ జగతికి మూలాధారమనీ, స్త్రీ శక్తి స్వరూపమనీ, దేవతా మూర్తి స్వరూపమనీ, వారు అన్ని రంగాలలో రాణించగలరనీ నేటి కాలంలో స్త్రీలకు మరింత అండగా నిలిచి చేయూతనివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఉపాధ్యాయులు స్త్రీమూర్తులను అభినందించి ఈ విధముగా కొనియాడారు. ఉపాధ్యాయినీలు అందరూ తమ పుట్టింటి గౌరవాన్ని పొందుతున్నట్టుగా తమ సంతోషాన్ని, గూడూరు ఆశ్రమ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తాటి అమృత తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# కలెక్టర్ ఆదేశాల మేరకు మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన అధికారులు

- ఆర్డిఓ వీణ" మధ్యాహ్నభోజన మెనూ ప్రతి పాఠశాల ఆవరణలో ప్రదర్శించాలి
- ఉపాధ్యాయులు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయి
- మధ్యాహ్నభోజన ఏజెన్సీ వారి పై క్రమశిక్షణ చర్యలు



భిక్కనూరు మార్చి 07 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండలంలోని భాగిర్తిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల విద్యాధికారి రాజగంగారెడ్డి, మండల రెవెన్యూ అధికారి సునీత, ఆర్ ఐ బాలయ్య, రెవిన్యూ డివిజనల్ అధికారి వీణ కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం రోజున పాఠశాలను సందర్శించి పాఠశాలలో నిలువ ఉన్న బియ్యం పరిశీలించి మధ్యాహ్న భోజనంకు వాడే ఆహార పదార్థాలను పరిశీలించి, వంటగదిని పరిశీలిస్తూ వంటకు ఉపయోగించే మంచినీటిని శుభ్రమైన నీటితో ఆహార పదార్థాలను శుభ్రంగా కడిగి ప్రభుత్వం ఇచ్చినటువంటి మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం వండి రుచికరమైనటువంటి భోజనాన్ని అందించాలని తెలిపారు, ముఖ్యంగా వంట చేసే టైంలో మాస్కులు ధరించి భోజనం వడ్డించే సమయంలో చేతులకు గ్లౌస్ ముఖానికి మాస్క్ ధరించి వడ్డించాలని పేర్కొన్నారు, మధ్యాహ్నభోజన ఏజెన్సీ నిర్వాహకులతో కలిసి మాట్లాడుతూ పత్రికలో మధ్యాహ్న భోజనంలో పురుగులు వచ్చిన విషయంపై దర్యాప్తు చేస్తూ నిర్వాహకులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు,ఈ క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతూ ఏజెన్సీ వాళ్లకు ఇండియన్ నియమ నిబంధనలకు లోబడి సూచి శుభ్రమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఏటువంటి అలసత్వాన్ని ప్రదర్శించిన సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులపై మరియు ఏజెన్సీ నిర్వాహకుల పై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు,ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అందరూ పాఠశాల ఆవరణలో మరియు వంటగదిలో మధ్యాహ్నభోజన మెనూ విధిగా ప్రదర్శించాలని ఆదేశించారు.ఈ సందర్శనలో భాగంగా విచారణ చేసిన నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారికి మరియు జిల్లా కలెక్టర్ గారికి సమర్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులతో పాటు తల్లిదండ్రులతో కలిసి మధ్యాహ్నభోజనం చేసిపలు సూచనలు చేశారు.

# నారీశక్తి ప్రతిబింబించే ప్రత్యేక చేనేత పట్టుచీర

- మూడు నెలల శ్రమతో నేసిన హరిప్రసాద్రేఖ దంపతులు




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 07, తెలంగాణ పత్రిక

నారీశక్తి ప్రతిబింబించేలా ప్రత్యేక చేనేత పట్టుచీరను హరిప్రసాద్రేఖ దంపతులు మూడు నెలల పాటు శ్రమించి మగ్గంపై నేశారు. మన దేశ మహిళలు వివిధ రంగాల్లో సాధించిన ఘన విజయాలను ఒకే చీరపై ప్రతిబింబించే విధంగా ఈ ప్రత్యేక పట్టుచీరను రూపొందించారు.ఇటీవల కాలంలో మన దేశ ఆడబిడ్డలు ఎన్నో రంగాల్లో అద్భుత విజయాలు సాధించారు. ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్ ద్వారా మహిళల సత్తా ప్రపంచానికి చాటారు. అలాగే క్రీడా రంగంలో కూడా భారత మహిళలు విశేష ప్రతిభ కనబరిచి దేశానికి గర్వకారణమయ్యారు. ఈ విజయాలను గుర్తుచేసేలా చేనేత మగ్గంపై నేసిన ఈ ప్రత్యేక చీరలో ఆపరేషన్ సింధూర్, షూటర్ సుజిత్ సింగ్ ముఖచిత్రాలు, మహిళల క్రికెట్ వరల్డ్ కప్, మహిళల కబడ్డీ వరల్డ్ కప్, అంధుల మహిళల క్రికెట్ వరల్డ్ కప్ ఆర్చర్ సీతల్ దేవి జ్యోతి చిత్రాలను అందంగా నేశారు.సందర్భంగా సిరిసిల్ల చేనేత హరిప్రసాద్ మాట్లాడుతూ.. ఒకే చీరపై ఇమిడే విధంగా నేయడం జరిగిందని, మన దేశ మహిళల విజయాలను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మరోసారి గుర్తుచేయాలని ఈ ప్రత్యేకమైన చీరను సిద్ధం చేశామని అన్నారు. నారీశక్తిని ప్రతిబింబించే చేనేత చీర నారీశక్తి స్ఫూర్తితో ఈ ఏడాది మన దేశ ఆడబిడ్డలు ఎన్నో ఘన విజయాలు సాధించారు. ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్ తో ప్రపంచానికి మన ఆడబిడ్డల సత్తా తెలిసేలా చేశారు. అదే విధంగా క్రీడా రంగంలోనూ మన ఆడబిడ్డలు ఈ ఏడాది ఎన్నో గొప్ప విజయాలు సాధించారు. వారి విజయాలన్నింటినీ చేనేత చీర పై నేసి వారికి అభినందనలు తెలుపాలన్న ఉద్దేశంతో ప్రత్యేకమైన పట్టు చీరను నేయటం జరిగింది. నేను, నా భార్య దాదాపు మూడు నెలల పాటు కష్టపడి పట్టు చీరపై మన ఆడబిడ్డలు సాధించిన ఆపరేషన్ సింధూర్, షూటర్ సుజిత్ సింగ్ ముఖచిత్రం, మహిళల క్రికెట్ వరల్డ్ కప్, మహిళల కబడ్డీ వరల్డ్ కప్, ఆంధుల మహిళల క్రికెట్ వరల్డ్ కప్ అర్చర్ సీతల్ దేవి జ్యోతి చిత్రాలను నేశామని అన్నారు. మన ఆడబిడ్డల విజయాలను దేశ ప్రజలకు మరోసారి గుర్తు చేయాలని భావిస్తున్నాను.ఈ అపురూపమైన చీరను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల విజయాలను చీరపై నేసి వారి విజయాలకు అంకితం చేయాలనుకుంటున్నానని తెలిపారు.

# అడవి బిడ్డ విజయానికి అండగా ఫ్రెండ్స్ ఫరెవర్ ఫౌండేషన్





- జాతీయ క్రికెటర్ తాటి కృష్ణవేణికి ఘన సన్మానం
- ఫౌండేషన్ తరపున కృష్ణవేణికి ప్రోత్సాహక ఆర్థిక సహాయం అందజేత
- ఫ్రెండ్స్ ఫరెవర్ ఫౌండేషన్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెల్పిన క్రీడాకారిణి, గ్రామ సర్పంచ్, గ్రామస్తులు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 07. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):


మహబూబాబాద్ జిల్లా, గంగారం మండల కేంద్రం పరిధిలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతంలోని తీర్మాలగండి గ్రామానికి చెందిన, జాతీయ స్థాయి క్రికెటర్ తాటి కృష్ణవేణికి, ఫ్రెండ్స్ ఫరెవర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మారుమూల చిన్న గ్రామం నుండి పెద్ద కలలతో ముందుకు సాగి జాతీయ స్థాయికి చేరిన కృష్ణవేణి విజయాన్ని ఫ్రెండ్స్ ఫరెవర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, జాతీయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించి కృష్ణవేణిని ఘనంగా సత్కరించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు భరత్, అజ్మీర్ చేతుల మీదుగా కృష్ణవేణిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతాల్లో ఎన్నో ప్రతిభలు ఉన్నాయని, సరైన ప్రోత్సాహం లభిస్తే వారు దేశ స్థాయిలో రాణించగలరని, కష్టాలు పేదరికం ఉన్నా లక్ష్యాన్ని వదలకుండా కృషి చేసిన కృష్ణవేణి, యువతకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల అమ్మాయిలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అనంతరం ఫ్రెండ్స్ ఫరెవర్ ఫౌండేషన్ తరపున కృష్ణవేణికి ప్రోత్సాహక ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ తాటి కృష్ణ రావు మాట్లాడుతూ.. ఫ్రెండ్స్ ఫరెవర్ ఫౌండేషన్ చేస్తున్న సేవలను అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారిణి తాటి కృష్ణవేణి మాట్లాడుతూ.. ఫ్రెండ్స్ ఫరెవర్ ఫౌండేషన్ వారికి తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనలాంటి క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ ప్రోత్సాహం భవిష్యత్తు లో ఇంకా మంచి ప్రతిభ కనబర్చేందుకు తనకు బలాన్ని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి గోపినాధ్, ఫౌండేషన్ లీడర్స్ మహేష్, గణేష్, వంశీ, అఖిల్, అక్రమ్, గణేష్, సంతోష్, మాలోత్ సంతోష్, భూక్యా నందు, భూక్యా సంతోష్, భానోత్ రాజేష్, గుగులోత్ చంద్ర శేఖర్, జరుపుల అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని చిన్నప్పటి నుంచే అలవర్చుకోవాలి

- ప్రముఖ వైద్యులు ప్రవీణ్ కుమార్

పాపన్నపేట, ప్రతినిధి మార్చి 07:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండల కేంద్రంలోని హైస్కూల్లో శనివారం నాడు ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని చిన్నప్పటినుండే అలవర్చుకోవాలని బసవ తారకం క్యాన్సర్ వైద్యశాల ప్రముఖ వైద్యులు ప్రవీణ్ కుమార్ అన్నారు. పాపన్నపేట ఉన్నత పాఠశాలలో శనివారం విషయ నిపుణులతో సంభాషణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య వక్త గా విచ్చేసి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మంచి అలవాట్లు మంచి జీవితాన్ని నిర్మిస్తాయని అన్నారు. అదే విధంగా కెరీర్ గైడెన్స్ పై చార్టెడ్ అకౌంటెంట్ వంశిధర్ విద్యార్థులకు ఏ కోర్సు ,ఏ విధంగా ఎన్నుకోవాలో, కోర్సులో రాణించాలంటే ఏవిధమైన నైపుణ్యాలు ఉండాలో తెలిపారు. రోల్ మోడల్‌గా విచ్చేసిన ప్రియాంక బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని, ధైర్యంగా ఉండాలని,చదువుతోనే అన్ని సాధ్యమని అన్నారు. అనంతరం కెరీర్ గైడెన్స్ కరపత్రాలను ఆవిష్కరించారు. వారిని ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి , ఉపాధ్యాయులు వెంకటేశం అంజా గౌడ్ నాగరాజు యాదయ్య, రియాజ్, కృష్ణ కాంత్ ,మోహన్ రావు నర్సింలు రమేష్ విశ్వనాథ్ ఇందిరా పద్మ, అన్నపూర్ణ, రజిత , లక్ష్మి, సుభాష్ ,శ్రీను పాల్గొన్నారు.




# తల్లీబిడ్డల ఆరోగ్యమే సమాజానికి శ్రీరామరక్ష

- కౌన్సిలర్ ఇప్పపూల మమత - అజయ్
- అంగన్ వాడీ కేంద్రంలో అన్నప్రాశన, శ్రీమంతం కార్యక్రమాలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 07, తెలంగాణ పత్రిక

మహిళా, శిశు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో విజయవంతంగాకొనసాగుతున్నాయి. శనివారం వేములవాడ పట్టణంలోని 22వ వార్డు అంగన్వాడీ కేంద్రం ఒక చిన్నపాటి పండుగ వాతావరణాన్ని తలపించింది. స్థానిక కౌన్సిలర్ ఇప్పపూల మమత - అజయ్ ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాశన, గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలో భాగంగా ఐదు నెలలు నిండిన చిన్నారులకు పౌష్టికాహారంతో కూడిన తొలి ముద్దను తినిపించి అన్నప్రాశన చేశారు. అదేవిధంగా, గర్భిణీలకు సాంప్రదాయబద్ధంగా శ్రీమంతం నిర్వహించి, పండ్లు, పూలు మరియు పౌష్టికాహార కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఇప్పపూల మమత మాట్లాడుతూ, తల్లీబిడ్డల ఆరోగ్యమే సమాజానికి శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తూ చిన్నారుల బరువును ప్రతిరోజూ రికార్డుల్లో నమోదు చేస్తూ, వారి ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. మూడు నెలలు నిండిన గర్భిణీలందరూ తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాల్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. గర్భిణీలకు అవసరమైన ఆరోగ్య జాగ్రత్తలను వివరించడంతో పాటు, వారికి బలవర్ధకమైన ఆహారాన్ని ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, వార్డు మహిళలు, చిన్నారుల తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం లో సిడిపిఓ సౌందర్య, అంగన్వాడీ టీచర్, తదితరులు పాల్గొన్నారు.



# గృహిణి కష్టాన్ని గుర్తించాలి నేడు మహిళ దినోత్సవం ఉమారాణి వైద్య అంగన్వాడీ టీచర్

కామారెడ్డి మార్చి7(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నేడు అంతర్జాతీయ మహిళ దినోత్సవం అది ఎలా ప్రారంభం అయ్యింది, పరిణామక్రమాలు తెలుసుకుందాం.చాలా దేశాల్లో మహిళలు నిర్వహించిన నిరసన ప్రదర్శనలు, వారు చేసిన ఉద్యమాలు మార్చి 8వ తేదీకి ముడిపడి ఉన్నాయి. 1908 మార్చి 8 న్యూయార్క్ లోని పలు దుస్తుల కంపినిలో పని చేసే 15000 మంది మహిళ వర్కర్లు తమహక్కులకోసం పోరాటం చేసి విజయంసాధిం చారు. మరుసటి ఏడాది లో సోషలిస్ట్ పార్టీ ఫిబ్రవరి 25 వ తేదీనజాతీయమహిళదినోత్స వం నిర్వహించింది.1910 డెన్మార్క్ లోకొపెంగాగెన లెలో 17 దేశాల నుంచి 100 మహిళ ప్రతినిధులు హాజరై ప్రతి ఏటా మహిళ దినోత్సవా న్ని నిర్వహించాలని నిర్ణయిం చారు ప్రత్యేకమైన తేదీని నిర్ణ యించక పోవడంతో ఆయా దేశాలు ఒక్కరు ఒక్కరంగా నిర్వహించారు. యూ.ఎన్. ఓ1975 మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళదినోత్సవంగా ప్రకటించారు. ఆ తర్వాతే ఐక్యరాజ్య సమితి సాధారణ సభ 1977 మహిళల హక్కుల ప్రపంచ శాంతి దినోత్సవం జరుపు కోవాలని సూచించారు. అప్పటి నుండి మార్చి 8వ తేదీన మహిళ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి హక్కుల సాధన కోసం మహిళలు ఉద్యమాలు నిర్వహిస్తున్నారు. అయితే కొన్ని దేశాలు మహిళ దినోత్సవం భిన్నంగా నిర్వహిస్తున్నాయి మరికొన్ని చోట్ల స్త్రీలవిజయానికిప్రతికగానిర్వహిస్తారు.ఒక పుట్టుకకు ఒక అస్తిత్వానికి,ఒక పునర్జన్మకు ఒక గౌరవంగా కొనసాగింపుగా, పురుషులతో పాటు సమాన హక్కుల సాధన గుర్తింపు కోసం నిర్వహించుకునే రోజుగా వారి హక్కుల సాధనకోసం ఈరోజు ప్రధాన ఉద్దేశ్యం, కార్మిక శక్తిగా తము చేసిన ఉద్యమం తక్కువ ఏమి కాదని అందుకే శ్రామిక మహిళ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నారు. కానీ సామ్రాజ్య వాదం శ్రామిక అనే పాదాన్ని తుడిచి వేయడంతో సాదాసీదా అంతర్జా తీయ మహిళ దినోత్సవంగా మిగిలిపోయింది మహిళ సాధారికత పాటు పడుతూన్న ఎన్జీవోలు సెన్సిటివ్ నాటక పాఠశాల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. ఉదయం లేచి నుంచి రాత్రి పడు కునే వరకు గృహిణిగా స్త్రీలు ఎంతో కష్ట పడుతున్నారు. కానీ వారి సేవ లకు గుర్తింపులేదు. ఆకాశంలో సగం పృథ్విలో సగం ఆమె లేనిది ఎక్కడ అందుకే ప్రోత్సాహం ఇవ్వకున్న ఆటంకాలు సృష్టించవద్దు. మహిళ మహిమా న్వితం అయింది అయితే ఉద్యోగుల రాజకీయ మహిళలను గౌరవిస్తున్నాం. నిత్యం శ్రమిస్తున్న గృహిణీలను గౌరవించడం కూడా చేయాలి. ఇది ప్రతి ఇంటి నుండి జరగాలి.




# నీళ్ల కొరతను తీర్చిన జీబీఎం చర్చి స్వచ్ఛంద సంస్థ



మంగపేట,మార్చి,06(తెలంగాణ పత్రిక)

మంగపేట మండలం రమణక్కపేట గ్రామం ఎస్సి కాలనీ వాసులు నీళ్లు లేక తీవ్ర ఇబ్బం దులు పడుతున్న వారికీ నీళ్ల కొరతను తీర్చడం కోసం జీబీఎం చర్చి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాస్టర్ ఆర్ భాస్కర్ అధ్య క్షతన కొత్త బోర్ ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కర్రీ ఫిటర్,జానపట్ల జయ రాజు, మంచాల నాగేంద్ర కుమార్, మొరుమ్ నరసింహరావు, మొరుమ్ మణికంఠ, మంచాల వెంకన్న,బానపల్లి రమణయ్య,మహి ళాలు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు కేటీఆర్ గిఫ్ట్ ఏ స్మైల్ కనుక అందజేత



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 7

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని పదో తరగతి వార్షిక పరీక్షలు రాయబోతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చిరు కానుకగా గిఫ్ట్ ఏ స్మైల్ ద్వారా విద్యార్థులకు ప్యాడ్ లు పెన్నులు అందజేశారు ముందుగా 10వ తరగతి విద్యార్థులకు కేటీఆర్ ముందస్తు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు తెలిపారు అనంతరం నాయకులు మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో ఒత్తిడి లేకుండా పరీక్షలు రాసి విజయం సాధించాలని సూచించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటస్వామి గౌడ్ పట్టణశాఖ అధ్యక్షులు వెంకట యాదవ్ ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి వార్డు సభ్యులు రెడ్డి మల్ల రాజనర్సు పిట్ల శ్రీమతి చిలుక ప్రశాంత్ నాయకులు గంధ్యడపు రాజు సింగారపు నాగరాజు గౌడ్ చేరాల వెంకటస్వామి గౌడ్ గోగు లింగం యాదవ్ చిట్టంపల్లి రాజు చిట్టంపల్లి బిక్షపతి చీరాల నిఖిల్ గౌడ్ ఈరిగి సందీప్ దండవేని మీను వహీద్ పిట్ల బాబు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టపడి చదివి రాబోయే పదవ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించాలి కలెక్టర్ డాక్టర్ సత్య శారద



నల్లబెల్లి మార్చి 7 తెలంగాణ పత్రిక

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద శనివారం నల్లబెల్లి మండలంలోని నంది గామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి వారి చదువు పై ఆరా తీశారు. విద్యార్థులు ఇష్టపడి చదివి రాబోయే పదో తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. అలాగే విద్యార్థులకు బోధిస్తున్న ప్రత్యేక తరగతులు, అందిస్తున్న స్నాక్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం పట్ల ఉపాధ్యాయులు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు స్వచ్ఛత పై అవగాహన కల్పించాలని సూచించారు.అధ్యాపకులు విద్యార్థుల పై మరింత శ్రద్ధ పెట్టి వారికి నాణ్యమైన విద్య అందించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్డీఓ ఉమారాణి, ప్రాధానోపాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ డ్రైవర్లకు సన్మాన మహోత్సవం నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ



నర్సంపేట మార్చి 7 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్ రిజియన్ యందు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఉత్తమ డ్రైవర్లుగా ఎంపికైన నర్సం పేట డిపో డ్రైవర్లు భాస్కర్,సాంబయ్య,రవి,బిక్షపతి ను శాలువతో ప్రశంసా పత్రం ఇచ్చి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేసిన వరంగల్ రీజినల్ మేనేజర్ విజయభాను పోలీస్ ఎసిపి రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ డిప్యూటీ ఆర్ఎంఓ భాను కిరణ్ ,డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మీ. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, ఏఎంఎఫ్ దేవ దత్తం, సేఫ్టీ డ్రైవర్ బండి బాబు గారు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాలో నియామక పత్రాలు అందించిన మంత్రి సీతక్క.



ఏటూరునాగారం, మార్చి 07 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

మెగా జాబ్ మేళాలో హైదరాబాద్ కి చెందిన ప్రముఖ సంస్థలు, కంపెనీల ప్రతినిధులు జాబ్ మేళాలో పాల్గొన్న నిరుద్యోగులకు వివిధ రకాలుగా ఇంటర్వ్యూలు నిర్వహించగా అర్హత సాధించిన వారికి వారి వారి కంపెనీలో వారి విద్య అర్హతకు తగ్గ ఉద్యోగ నియామక పత్రాలను మంత్రి సీతక్క చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జాబ్ మేళాలో పాల్గొన్న నిరుద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జాబ్ మేళాకి వచ్చిన కంపెనీల వారికి అభినందించి ఉద్యోగాలు సాధించిన వారిని మంత్రి సీతక్క అభినందించారు. అలాగే ఉద్యోగాలు రాని వారు నిరాశ చెందకుండా తదుపరి లక్ష్యాన్ని సాధించే వరకు కృషి చేయాలని అన్నారు. ములుగు డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించిన డిగ్రీ కళాశాల వారిని మంత్రి సీతక్క అభినందించారు. ఈ కార్యక్రమంలో ములుగు అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, రవాణా శాఖ స్టేట్ డైరెక్టర్ వసంత శ్రీనివాస్ యాదవ్, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని నిరుపేదలకు అండగా షబ్బీర్ అలీ

– లబ్ధిదారులకు బట్టలు అందజేసిన మాజీ జెడ్పిటిసి తిరుమల్ గౌడ్



కామారెడ్డి, మార్చి 7, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఇల్లు లేని నిరుపేదలకు మాజీ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అండగా నిలుస్తున్నారని కామారెడ్డి జిల్లా దోమకొండ సర్పంచ్ ఐరేని నర్సయ్య,మాజీ జెడ్పిటిసి తీగల తిర్మల్ గౌడ్ అన్నారు. శనివారం దోమకొండ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి,పట్టణ అధ్యక్షుడు సీతారాం మధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాల కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. లబ్ధిదారులు సాహెబ్ గారి గంగామణి– బాలయ్య, సాహెబ్ గారి ఇందిర– లక్ష్మీపతిల గృహప్రవేశాల సందర్భంగా వారికి మాజీ జెడ్పిటిసి సభ్యుడు తిరుమల్ గౌడ్ బట్టలను అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తోనే నిరుపేదలకు ఇల్లు మంజూరు అవుతున్నాయని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలు, గుడిసెల్లో నివసిస్తున్న వారికి మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయటం కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో నిరుపేదలు సంబర పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు అబ్రబోయినస్వామి,తాటిపల్లి శ్రీకాంత్, ఏఎంసీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి నాయకులు నల్లపు శ్రీనివాస్. నర్సారెడ్డి, మల్లేష్ యాదవ్, శమ్మీ, డాక్టర్ రాజు, అబ్రబోయిన రాజు, నయీమ్, నర్సింలు, మహమ్మద్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోడౌన్ తనిఖీ

– జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 07 మార్చి

కలెక్టరేట్ కార్యాలయ సమీపంలో ఉన్న ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పరిశీలించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా అదనపు కలెక్టర్ నగేష్, ఎలక్షన్ సూపర్డెంట్ గఫర్, ఎలక్షన్ సిబ్బందితో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతి నిధుల సమక్షంలో ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయపార్టీల ప్రతి నిధుల సమక్షంలో ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను తనిఖీ చేయడం జరిగిందన్నారు.

# మహిళల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం మంత్రి సీతక్క





ఏటూరునాగారం, మార్చి 07 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పొంది ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ములుగు మండలం దేవగిరిపట్నం, కన్నాయిగూడెం, ఇంచర్ల గ్రామాలలో ఉపాధి హామీ పథకం 10 లక్షల రూపాయల నిధులతో మహిళ సమాఖ్య భవనాల నిర్మాణ పనులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క శంకుస్థాపన చేశారు. అనంతరం దేవగిరిపట్నం ఇందిరమ్మ పథకం ద్వారా చింతలపూడి వినోద అనే లబ్ధిదారుల ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమానికి మంత్రి అనసూయ సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల సమావేశానికి మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్‌తో కలిసి మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలకు రెండున్నర సంవత్సరాల పాలనలో 36 వేల కోట్ల రూపాయల రుణాలను అందజేయడం జరిగిందని, 11 వందల 21 కోట్ల రూపాయల వడ్డీ మాఫీ చేయడం జరిగిందని వివరించారు. మహిళలు వారి హక్కులను సాధించడం కోసం కమ్యూనిస్టు యోధురాలు లారా జెకిథీన్ చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని మహిళలు ఎదగడానికి ఎనలేని కృషి చేస్తున్నామని, మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పలు రకాల వ్యాపారాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గతంలో కష్టానికి దగ్గ ఫలితం రాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులకు గురయ్యారని, నేడు ఆ పరిస్థితి లేదని అన్నారు. మహిళా సంఘాల్లో ఉన్న మహిళలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన పక్షంలో లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ముందే అందజేయడం జరుగుతుందని దీంతో వారు త్వరితగతిన ఇండ్లు నిర్మించుకోవడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు. సంఘ సభ్యురాలై ఉండి ప్రమాదవశాత్తు మరణించిన పక్షంలో పది లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తున్నదని, ఇప్పటికైనా ప్రతి మహిళ సంఘాలలో చేరాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం మహిళ సాధికారతకు ప్రాధాన్యత ఇస్తూ మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రుణాలు మంజూరు చేస్తూ వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. మహిళా సంఘాలు సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలంటే గతంలో అనేక సమస్యలు ఎదుర్కొనే వారని వారి కష్టాలను ఇబ్బందులను గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళా సంఘాలకు శాశ్వత భవనాలను మంజూరు చేయాలని సంకల్పించుకున్నారని దీనిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6వేల భవనాల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని ఒక్కో భవనానికి ఉపాధి హామీ పథకం 10 లక్షల రూపాయల నిధులతో నిర్మాణ పనులు మొదలు పెడుతున్నామని స్పష్టం చేశారు. మహిళలు అభివృద్ధి చెందుతూనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ప్రత్యేకంగా మహిళల కోసం మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా ఆదాయం పొందే విధంగా ప్రణాళికలు కూడా సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. బ్యాంకు రుణం తీసుకున్న మహిళా సంఘ సభ్యురాలు చనిపోతే, రూ. 2 లక్షల వరకు రుణ మాఫీ చేయడంతో పాటు, ప్రమాదవశాత్తు చనిపోయిన మహిళా సంఘం సభ్యులకు రూ. 10లక్షల ఇన్సూరెన్స్ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. పాఠశాలల నిర్వహణ బాధ్యతలను కూడా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మహిళలకే అప్పగించామని, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం, రవాణా సౌకర్యాల కోసం మండల సమాఖ్యలకు బస్సులు కూడా మంజూరు చేస్తున్నామని, గ్రామాల్లో సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నామని,దీని ద్వారా మహిళలు సొంతంగా విద్యుత్ ఉత్పత్తి చేసి గ్రామాల్లో వాడుకోవడమే కాకుండా, మిగిలిన విద్యుత్ ప్రభుత్వానికే అమ్ముకునే అవకాశం ఉంటుందని, గ్రామాల్లో సరైన పంట నిల్వ చేసుకునే గోదాములు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో సుమారు 30 లక్షల రూపాయల వ్యయంతో గోదాములను కూడా ఏర్పాటు చేస్తున్నామని వాటి నిర్వహణను సైతం మహిళా సంఘాలకే అప్పగిస్తున్నామని స్పష్టం చేశారు. మహిళా సంఘాలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నామని సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా మహిళా సంఘాలకు ఆదాయం వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, మహిళలందరూ ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాలను ఉపయోగించుకుని అభివృద్ధి చెందాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లాలోని మహిళా స్వయం సహాయక 585 సంఘాల సభ్యులకు బ్యాంకు లింకేజి ద్వారా 52కోట్ల 50లక్షల రూపాయల రుణాలు చెక్కును మంత్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ కొండ రవీందర్ రెడ్డి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, పిఆర్ఈఈ అజయ్ కుమార్, డి ఈ లింగారెడ్డి, యం పి డి ఓ, యంపిఓ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తును నిర్మించే శక్తి యువతతోనే సాధ్యం

– యువతే దేశ భవిష్యత్తు అదనపు ఎస్పీ మహేందర్



మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 07 మార్చి

దేశ భవిష్యత్తును నిర్మించే శక్తి యువతలోనే ఉందని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ అన్నారు. శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్2026 కార్యక్రమంలో భాగంగా "50 Years of Emergency Lessons for Indian Democracy" అంశం పై జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ మహేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడు తూ భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి రాజ్యాంగ విలువలు, ప్రజల హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు గౌరవించాలని సూచించారు. 1975లో అమలైన ఎమర్జెన్సీ భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక ముఖ్యమైన ఘట్టమని, ఆ కాలం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు అనేక పాఠాలు నేర్పిందన్నారు. యువత దేశ చరిత్ర, రాజ్యాంగం, ప్రజాస్వామ్య విలువలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. యూత్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, వాక్చాతుర్యం, చర్చా నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. సమాజ సమస్యలపై చర్చించి పరిష్కార మార్గాలను అన్వేషించే అవకాశాన్ని ఇలాంటి కార్యక్రమాలు కల్పిస్తాయని అన్నారు. భవిష్యత్తులో దేశ అభివృద్ధికి యువత చైతన్యంతో ముందుకు రావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా విద్యార్థులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పిస్తూ వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. అలాగే యువత డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉస్సేన్, అధ్యాపకులు, విద్యార్థులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# విలాసాగర్ పీహెచ్‌సీ ఆసుపత్రిని సందర్శించిన సర్పంచ్ కనకయ్య

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మార్చి 07, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం విలాసాగర్ గ్రామ సర్పంచ్ కనకయ్య పీహెచ్‌సీ విలాసాగర్ ఆసుపత్రిని సందర్శించడం జరిగింది. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికార యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలి. 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని ఒక ఛాలెంజ్‌గా తీసుకోవాలి. 10 థీమ్స్ చాలా బాగున్నాయి. వేసవి ప్రారంభమవుతున్న నేపథ్యంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి. అధికారులు ముందస్తుగా తాగునీటి సమస్య పై దృష్టి సారించాలి. ఇబ్బందులను అధిగమించాలి. విజయ వంతం చేయాలి. ఆస్పత్రుల అభివృద్ధి కమిటీల సమావేశాలు నిర్వహించేలి అధికారులు 99 రోజుల కార్యక్రమానికి అనుగుణంగా ముందుకెళ్లాలన్నారు. డాక్టర్ దేదీప్య, డాక్టర్ సౌమ్యని మరియు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# గ్రామ పరిపాలన పై అవగాహన కలిగి ఉండాలి మంత్రి సీతక్క





ఏటూరునాగారం, మార్చి 07 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

గ్రామ పరిపాలన పై నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు వార్డు సభ్యులకు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం వెంకటాపూర్ మండల కేంద్రంలో మంత్రి సీతక్క నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన 32 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం శనివారం వెంకటాపూర్ మండలం లక్ష్మి దేవి పేట గ్రామములో ఉపాధి హామీ పథకం 10 లక్షల రూపాయల నిధులతో మహిళ సమాఖ్య భవన నిర్మాణ పనులకు, ఎల్లారెడ్డి పల్లె గ్రామంలో గ్రామ పంచాయతీరాజ్ శాఖ ద్వారా సుమారు 17 లక్షల 50 వేల రూపాయల నిధులతో అంతర్గత సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజ్ నిర్మాణాలను 20 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు.

అదే గ్రామానికి చెందిన పూసల యాదమ్మ కుమారస్వామి ఇందిరమ్మ ఇంటి కి గృహప్రవేశం చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామ పరిపాలనపై ప్రజాప్రతి నిధులకు నూతనంగా ఎన్నికైన వార్డ్ సభ్యులకు పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. గ్రామ పంచాయతీ సమావేశాలలో తరచూ పాల్గొంటూ తమ వార్డు సమస్యల పై అధికారులతో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి బాటలు వేయాలని తెలిపారు. గతంలో ప్రతి గ్రామంలో శ్రమదానం అనే కార్యక్రమాన్ని నిర్వహించు కునే వాళ్లమని గుర్తు చేస్తూ ప్రస్తుత పరిస్థితుల్లో కూడా అవసరమైనప్పుడు ప్రజా ప్రతినిధులు తమ వార్డులతో పాటు గ్రామంలో పారిశుద్ధ్య పనులు, శ్రమదానం వంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాల పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడానికి అధికారులకు ప్రజలకు మధ్య ఒక వారధిలా ప్రజాప్రతినిధులు పనిచేస్తూ ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, పంచాయతీ రాజ్ స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కొండ రవీందర్ రెడ్డి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, పి ఆర్ ఈ ఈ అజయ్ కుమార్, డి ఈ లింగారెడ్డి, యం పి డి ఓ, యం పి ఓ, సర్పంచ్‌లు బొమ్మ కంటి వంశవతి రమేష్, బాషబోయిన పోషాలు ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీజీలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

- స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం
- చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు
- అబ్బురపరిచిన గాంధీజీ స్వపరిపాలన...



తెలంగాణ పత్రిక మార్చి 7

విద్యార్థులకు స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవంను నిర్వహించినట్లు నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు, చండూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. శనివారం నాడు నాంపల్లి గాంధీజీ విద్యాసంస్థలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఒక్కరోజు పాలనలో విద్యార్థులు నాయకులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులు గా, ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు చెప్పడంతో పాటు ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు లుగా పెద్ద కాన్వాయ్ గా నాంపల్లి పట్టణ వీధుల్లో తిరుగుతూ... ప్రజలను పలకరించడంతో నిజంగా ముఖ్యమంత్రి మరియు మంత్రులు నాంపల్లి కి వచ్చారా అన్నట్లుగా ప్రజలందరూ ఎంతో ఆసక్తితో తిలకించారు. అంగడి బజార్లో తెలంగాణ తల్లికి, చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్, డీఈవో, ఎంఈఓ లుగా పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. పాఠశాల ఆవరణలో నిర్వహించిన మాక్ అసెంబ్లీ విద్యార్థులను ఎంతగానో ఆకర్షించింది. స్వపరిపాలన దినోత్సవంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, ఉపాధ్యా యులుగా వ్యవహరించిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ స్వపరి పాలన దినోత్సవంలో సీఎంగా కర్నాటి కార్తీక్, డిప్యూటీ సీఎం వీ. ధనుష్, పి. వైష్ణవి, శాసనసభ స్పీకర్‌గా కర్నాటి భువన, రాష్ట్ర గవర్నర్ కే. భవ్య శ్రీ, మాజీ సీఎం కేసీఆర్ గా వి.చరణ్, మంత్రులుగా ఎం.డి. సుహాన, వి శ్రీజ, డి శ్రీజ, ఎన్. అక్షిత, కె. నికిత, డి రాజేశ్వరి, రూప శ్రీ, ఏ.వర్షిని ,ఎం.రమ్య, ఎమ్మెల్యేగా ఏ. అరవిందు, ఎం. యశ్వంతు, చరణ్ రెడ్డి, బి. శివ, కలెక్టర్ గా కే.సంధ్య, డీఈవోగా ఎన్. సాయి హర్షిత, ఎమ్మార్వో ఈ అభిలాష్, కరస్పాండెంటుగా కె.రోహిత్, హెచ్‌ఎం గా ఏ. అఖిల్, తమ తమ పాత్రలను పోషించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ సామల వెంకటేశం, చిలుకూరి రామేశ్వరి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి






- ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
- జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్.

ఏటూరునాగారం, మార్చి 07 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, ప్రభుత్వ కార్యాలయాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 99 రోజులు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో పత్తిపల్లి రోడ్డు వద్ద విద్యుత్ లైన్‌లను, జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని, మిషన్ భగీరథ, ఇర్రిగేషన్ కార్యాలయాలను, లైసెన్సుడ్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు మున్సిపాలిటీ పత్తిపల్లి రహదారి హాస్పటల్ నుంచి తోపుకుంట వరకు రోడ్డు విస్తరణలో సీసీ రోడ్డులో ఉన్న విద్యుత్ లైన్ షిఫ్టింగ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లైన్ షిఫ్టింగ్ చేసే సమయంలో సంబంధిత కౌన్సిలర్, ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. అనంతరం కలెక్టర్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని పరిశీలించి త్రాగునీటి శుద్ధి కేంద్రాన్ని, వంటగదిని, భోజనం, స్టోర్ రూమ్, కూరగాయలను క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని విద్యాలయ పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచు కోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. వసతి గృహంలో భోజన సదుపాయాలు, ఉపాధ్యాయుల పనితీరు, వసతుల కల్పన గురించి స్వయంగా విద్యార్థులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ట్ర స్థాయిలో జిల్లా ను మొదటి స్థానంలో నిలపాలని విద్యార్థులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని ఇర్రిగేషన్, మిషన్ భగీరథ కార్యాలయాలను నీటి నాణ్యత ప్రయోగశాలను పరిశీలించి పెండింగ్ ఫైళ్లను వెంటనే క్లియర్ చేయాలని కార్యాలయ పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కేంద్రం లోని నూతన కలెక్టరేట్ ఎదురుగా ఉన్న స్థలంలో లైసెన్సుడ్ సర్వేయర్ల ప్రాక్టికల్ గా భూ సర్వే చేస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించి, డిజిటల్ సర్వే పరికరాల పనితీరును స్వయంగా అడిగి తెలుసు కున్నారు. సర్వే చేసే క్రమంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వే నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, ఆర్డీవో వెంకటేష్, ఎలక్ట్రిసిటీ డిఈఈ నాగేశ్వరరావు, మున్సిపాలిటీ కమిషనర్ రమేష్, ములుగు తాహసిల్దార్ విజయభాస్కర్, విద్యాలయ ప్రిన్సిపల్ నర్మదా భాయ్, మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు మూడు విడతల రైతు భరోసా డబ్బులు చెల్లించాలి

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు విజిత్ కుమార్
- దండేపల్లిలో రైతులతో కలిసి నిరసన




మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 07,(తెలంగాణ పత్రిక)

రైతులకు మద్దతుగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టిన మూడు విడుదల రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలని మంచిర్యాల నియోజకవర్గం దండేపల్లి మండల కేంద్రంలో రైతులతో కలిసి భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ మాట్లాడుతూ రైతుకులకు ఎగ్గొట్టిన రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడు ఎకరాల లోపు మాత్రమే రైతు భరోసా ఇచ్చి,మిగతా రైతులకు అన్యాయం చేశారన్నారు.రైతులకు వెంటనే ఎగ్గొట్టిన మూడు విడుదల రైతు భరోసాని వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని, అసెంబ్లీ సమావేశాలు మొదల య్యేటప్పటికి రైతు భరోసా పూర్తిగా విడుదల చేయాలని, లేదంటే మంచిర్యాల నియోజకవర్గ వ్యాప్తంగా రైతుల పక్షాన కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తామని హెచ్చరించారు.రైతులకు అన్యాయం జరిగితే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, రైతుల కోసం పోరాడడానికి ఎల్లప్పుడూ బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్ళబొల్లి మాటలతో కాలం వెల్లదిస్తు న్నారని విమర్శించారు. పాలన చేతకాకా ఇచ్చిన హామీలు నెరవేర్చలేక పోతు న్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చుంచు శ్రీనివాస్, దండేపల్లి మాజీ వైస్ ఎంపీపీ అనిల్, లక్షెట్టిపేట మాజీ డిసిఎంఎస్ చైర్మన్లు కేతిరెడ్డి శ్రీనివాసరెడ్డి,తిప్పని లింగయ్య, సర్పంచులు,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ చాటాలి: స్పెషల్ ఆఫీసర్ సతీష్ యాదవ్



కామారెడ్డి, మార్చ్7,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

మహిళలు ఉన్నత చదువులు చదివి,అన్ని రంగాల్లో రాణించాలని సదాశివ నగర్ మండల స్పషల్ ఆఫీసర్ సతీష్ యాదవ్ అన్నారు.ధర్మారావుపేట్ గ్రామంలో సర్పంచ్ ఉమర్ పాలకవర్గం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించగా మండల అధికారులు హాజరై మాట్లాడారు.మహిళలను ఆకాశం లో సగం అవనిలో సగం అంటారు. అటువంటి మహిళా లోకం శక్తికి ప్రతీక గా నిర్వహించే పండుగ, మహిళలంతా సంతోషంగా జరుపుకునే వేడుక, మహిళా సాధికారత దిశగా నడిపించటం కోసం నిర్వహించే సంబరమే అంతర్జాతీయ మహిళా దినోత్సవమని అన్నారు.మహిళలను శక్తితో పోలుస్తా మని కుటుంబ గౌరవాన్ని కూడా మహిళలతో పోలుస్తామని తెలిపారు.. 'మనల్ని మనం సవరించుకొని మహిళల పట్ల మన బాధ్యతల్ని నెరవేర్చాలి' అని సూచించారు.మహిళల రక్షణను సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కోరారు.మహిళలు ధైర్యంగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోష్ కుమార్, మెడికల్ ఆఫీసర్ హరీష్,విద్య అధికారి యోసేఫ్,ఏపీఎం ప్రసాద్, అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి,పద్మ,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గణేష్ నాయక్, ఉప సర్పంచ్ అశోక్,వివిధ గ్రామాల సర్పంచులు,పంచాయతీ కార్య దర్శులు,ధర్మారావుపేట పాఠశాల ఉపాధ్యాయులు,వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు ఉన్నారు.

# డబ్ల్యూ పి ఎల్ అండర్ 17 జట్టుకు ఎంపికైన విద్యార్థిని సౌందర్య

- అభినందించిన జిల్లా పరిషత్ బాలికల సెకండరీ పాఠశాల ఉపాధ్యాయులు



పెద్ద గూడూరు కొత్తగూడెం గంగారం మాచిడు తెలంగాణ పత్రిక ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని, జిల్లా పరిషత్ బాలికల సెకండరీ పాఠశాల పదవ తరగతికి చెందిన సౌందర్య, డబ్ల్యూ పి ఎల్ అండర్ 17 క్రికెట్ టీంకు, టోర్లమెంటులో ఎంపిక అయ్యారు. ఈ శుభ సందర్భంగా జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాల ఉపాధ్యాయులు అందరూ హర్షం వ్యక్తపరిచారు. తదానంతరం విద్యార్థిని సౌందర్యం ను ఉపాధ్యాయులు అభినందించారు.

## మహిళల త్యాగాలతో వచ్చిన హక్కులను కాపాడాలి -సిఐటియు



తెలంగాణ పత్రిక దమ్మపేట మార్చి 7

వేతన బానిసత్వానికి వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో మహిళలు సివంగులై దూకేలా చేసిన పాత్ర మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవంకి దారి తీసిందని సిఐటియు మండల నాయకురాలు శారద అన్నారు. శనివారం పట్వారి గూడెంలో శ్రామిక అంతర్జాతీయ మహిళా దినోత్సవం సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. నాగమణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో శారద మాట్లాడుతూ ఆనాడు దుర్భరమైన పని పరిస్థితులలో అధిక పని గంటలు పని చేయిస్తూ కనీస వేతనం అంటే ఏమిటో తెలియని రోజుల్లో మహిళలు అనివార్యంగా ఐక్యం అయ్యారని అన్నారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ నిరంకుశ పాలకుల పాలనలో ఆకలితో చావడం కన్నా పోరాటంలో చావడం మంచిదన్న పిలుపు అశేష మహిళా లోకాన్ని కదిలించిందని, ఆ పోరాటంలో వందలాదిమంది మహిళలు పోలీస్ తోటలకు నేలకొరిగారని అన్నారు. ఆ త్యాగాల ఫలితంగానే మహిళల కు ఓటు హక్కు ప్రభుత్వ కార్యాలయాలు ఉపాధి ఉద్యోగ భద్రత లాంటి సౌకర్యాలు పొందేరని అన్నారు. ప్రాణ త్యాగాలు సాధించి తీసుకువచ్చిన చట్టాలను ఈనాటి పాలకులు నిరంకుశంగా తొలగించి పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా చట్టాలు మార్చుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు,మంగ సరోజినీ రాధ భాగ్యమ్మ సీతామాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల సభ్యులకు సన్మానం




ఇల్లంతకుంట మార్చి 7 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలంలోని కేశన్నపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ పోతరాజు చంటి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఆదివారం జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళా సంఘాల సభ్యులను సర్పంచ్ పోతరాజు చంటి, పాలకవర్గం ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి గౌరవించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కుటుంబ బాధ్యతలతో పాటు సామాజిక బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తున్న మహిళల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. మహిళా సాధికారతతోనే గ్రామం మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆకాంక్షించారు. గ్రామ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వజ్జపల్లి శ్రీకాంత్, వార్డు సభ్యులు సంజీవరావు, మధు, లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సీఏరాజు,గ్రామమహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## కరెంటు షాక్ సర్క్యూట్‌తో ఇల్లుదగ్ధం ఆస్తి నష్టం





భిక్కనూరు మార్చి 07 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండలంలోని కాచాపూర్ గ్రామంలో అల్వాల చంద్రశేఖర్ తండ్రి నర్సింలు వారి నివాసం ఉంటున్న పెంకుటిల్లు విద్యుత్ షాట్ సర్క్యూట్ వలన ఇల్లు కాలిపోయింది, ఇట్టి ప్రమాదంలో భారీ ఆస్తి నష్టంతో ఆటో ఇంటిలో ఉన్నటువంటి అన్ని సామాగ్రి దగ్ధమైనవి, ఈ సంఘటన స్థలానికి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె బాలయ్య సందర్శించి పంచనామ నిర్వహించి ఈ ప్రమాదంలో జరిగిన ఆస్తి నష్టాన్ని అన్ని విధాలుగా రూ.,9,50,500 మేరకు భారీ నష్టం జరిగింది అని అంచనా వేశారు, బాధితుడు మాట్లాడుతూ మా ఆస్తి నష్టానికి ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు, ఈ క్రమంలో ఇంటి యజమానితోపాటు చుట్టుపక్కల నీవాసమునటువంటి కుటుంబాలు ఉన్నారు.

## శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు

– ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ

కామారెడ్డి ,మార్చి 7, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఎస్సీ, ఎస్టీ, బిసి , మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని, గిరిజన సోదరీమణులతో కలిసి నృత్యం చేసి వారిలో ఒకరిగా కలిసిపోయారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ బంజారా భవన్ మరియు స్థల సమస్యల పరిష్కారం చేస్తాను ప్రభుత్వం తరపున బంజారా భవన్ నిర్మాణం కోసం ఇప్పటికే ఒక ఎకరం స్థలాన్ని కేటాయించడం జరిగింది. ఈ స్థలానికి సంబంధించి ఏదైనా సాంకేతిక సమస్యలు లేదా ఇతర అడ్డంకులు ఉంటే, వాటన్నింటినీ స్వయంగా పర్యవేక్షించి త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇస్తున్నాను. అన్నారు. అంతేకాకుండా, ఈ భవనానికి రక్షణగా అవసరమయ్యే ప్రహరీ గోడ నిర్మాణానికి నా వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తాను. అన్నారు. నాకు ఆధ్యాత్మిక గురువులు రామారావు మహారాజ్‌తో ఎంతో కాలంగా మంచి అనుబంధం ఉంది. వారిపై ఉన్న గౌరవం తోనే ఈరోజు వారి మనుమడితో కూడా అదే రీతిలో సంబంధ బాంధవ్యాలను కొనసాగిస్తున్నాను. బంజారా సమాజంతో నాకున్నది కేవలం రాజకీయ సంబంధం కాదు, అది ఒక కుటుంబ అనుబంధం.

### మీ సమస్యలకు నేనున్నాననే భరోసా

ముఖ్యమంత్రి నన్ను ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విభాగాల సలహాదారుగా నియమించారు. కాబట్టి గిరిజన బిడ్డలైన మీ సమస్యలు ఏవైనా నా దృష్టికి తీసుకురండి. మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నుండి లభించాల్సిన ప్రతి సాయాన్ని మీకు అందేలా చూస్తాను. నా శక్తి వంచన లేకుండా మీ సంక్షేమం కోసం కృషి చేస్తానని మాట ఇస్తున్నాను. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ నాయకులు మల్లికార్జున్ (డిసిసి అధ్యక్షులు), కైలా శ్రీనివాసరావు (మాజీ డిసిసి అధ్యక్షులు) ప్రజా ప్రతినిధులు: చంద్రకాంత్ రెడ్డి (గ్రంథాలయ చైర్మన్), చంద్రకరణ్ రెడ్డి (పిసిసి జనరల్ సెక్రెటరీ) స్థానిక నేతలు: ఉమా శ్రీనివాస్ (మున్సిపల్ చైర్మన్), ఐరేని సందీప్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, భీమ్ రెడ్డి, గణేష్ నాయక్, మోతిలాల్, నవసిలాల్ నాయక్, సధనాయక్ ఇతర కాంగ్రెస్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఘనంగా దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

– కీ.శే. పానుగంటి సత్యం జ్ఞాపకార్థం 566 మార్కులు సాధించిన ఎస్.కే.నాసియాకి రూ.5000/- అందజేత

తెలంగాణ పత్రిక/దమ్మపేట (మార్చి 07)



దమ్మపేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ హాజరయి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్రీడల్లో మంచి ప్రతిభ కనబరచిన వారిని ఎమ్మెల్యే అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ని , సర్పంచ్ పగడాల రమాదేవి ని పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులకి చదువుకోవడం వలన జీవితం, ఆర్థిక పరిస్థితి, ఆత్మ విశ్వాసం, వ్యక్తిత్వం, పట్టుదల, సరైన నిర్ణయం తీసుకోవడానికి, ఉపాధి కలగడానికి, ఎవరి మీద ఆధారపడకుండా చదవడం, వ్రాయడం, ప్రశ్నించడం, సమాధానం చెప్పడానికి, హోదా, కీర్తి రావడానికి దోహద పడుతుంది అని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలు, పి.ఎం శ్రీ లో భాగంగా టూర్ లకు విద్యార్థులను తీసుకెళ్ళడం, కంప్యూటర్, డిజిటల్ క్లాస్, యోగా, కరాటే, క్రీడలు తదితర వాటిల్లో విద్యార్థుల కోసం చేస్తున్న వాటి గురించి వివరించి చెప్పారు, పాఠశాలకి సహకరిస్తూ ప్రతి పని అడగగానే చేస్తున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ని కొనియాడారు. ఈ సందర్భంగా వారంలో ఒక రోజు ఉపాధ్యాయ సిబ్బంది యూనిఫామ్ మాదిరి ధరించి రాష్ట్రంలో మన దమ్మపేట జిల్లా పరిషత్ పాఠశాల ఆదర్శంగా నిలవాలి అనగా పిల్లలు కరతాళ ధ్వనులు చేశారు. పంచాయతీ 6 వ వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్ తండ్రి దమ్మపేట మాజీ ఎంపీపీ, సర్పంచ్ కీ.శే పానుగంటి సత్యం జ్ఞాపకార్థం గత సంవత్సరం పదోవ తరగతి ఫలితాల్లో 566 మార్కులు సాధించి, ఐ.ఐ.ఐ.టి సీటు సాధించిన ఎస్.కే నాసియా తల్లి తండ్రులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానిస్తున్న సందర్భంలో నగదును అందజేశారు, విద్యను ప్రోత్సహించడానికి గాను ప్రతీ సంవత్సరం ఇదే మాదిరి ప్రతి సంవత్సరం దమ్మపేట జిల్లా పరిషత్ పాఠశాలలో పదోవ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన వారికి నగదు ప్రోత్సాహం అందిస్తాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఇ.ఓ జగపతి, సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, కక్కిరాల రమేష్, చిన్నశెట్టి చిట్టిబాబు, కేవీ సత్యనారాయణ, పాకనాటి శ్రీను, ఎస్.కే గోరె, ఎస్.కే రహీం, తాళ్ళ శంకర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, ఉయ్యాల లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు, తల్లి తండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం డా.సుధాకర్ గౌడ్

కామారెడ్డి ,మార్చి 7,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణ విశ్వవిద్యాలయం కామారెడ్డి జిల్లా బేసిక్ వద్దగలసౌత్ క్యాంపస్ లో విద్యార్థులు ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడినా,క్రమశిక్షణ ఉల్లంఘించినా కఠిన చర్యలు తప్పవని ప్రిన్సిపల్ డా. సుధాకర్ గౌడ్ హెచ్చరించారు. మొన్న జరిగిన సంఘటనలో కొంతమంది విద్యార్థులను హాస్టల్ నుంచి తాత్కాలికంగా సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఆ రోజు సంఘటన నేపథ్యంలో ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో అధ్యాపకుల సమావేశం నిర్వహించారు.అన్ని అంశాలపై కూలంకషంగా చర్చించారు.తీసుకోవాల్సిన చర్యలను నిర్ణయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా. సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ జరిగిన సంఘటన పట్ల బాధను వ్యక్తం చేశారు. విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడడం చట్టరీత్యా నేరం అన్నారు. ఈ విషయంలో విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది అని తెలిపారు. నేటి నుంచి మరొక్క సారి అన్ని విభాగాల విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామని సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. యూనివర్సిటీ తరపున కమిటీ వేశామని కమిటీ నివేదిక ఆధారంగా ఎవరు తప్పు చేసినట్టు తేలినా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతీ విద్యార్థి విశ్వ విద్యాలయ నిబంధనలకు కట్టుబడి ఉండాలని తెలిపారు. ఆయా విభాగాల అధ్యక్షులు విద్యార్థుల ప్రవర్త పట్ల, వారి చదువు పట్ల శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు సకాలంలో క్లాస్ లకు హాజరయ్యేలా చూడాలని, క్రమ శిక్షణ పాటించేలా చూడాలని తెలిపారు. ప్రిన్సిపల్ పిలుపు మేరకు ఫిజిక్స్, పొలిటికల్ సైన్స్ విభాగాల్లో విద్యార్థులతో సమావేశాలు పూర్తి అయ్యాయి.మిగిలిన విభాగాలు కూడా పూర్తి చెయ్యాలని తెలిపారు. తర్వాతి చర్యగా పోలీస్ ల సహాయంతో మరొక్కమారు అందరూ సీనియర్ ,జూనియర్ విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో హాస్టల్ వార్డెన్ లు డా.సునీత,డా.యాలాద్రి APRO డా. సరిత పిట్ల, ఫిజిక్స్ హెడ్ డా. మోహన్ బాబు, సోషల్ వర్క్ హెడ్ డా. అంజయ్య, జియో ఇన్ఫర్మాటిక్స్ హెడ్ డా. సబిత, అధ్యాపకులు డా. హరిత లక్కరాజు, డా. ప్రతిజ్ఞ, డా. నారాయణ, డా. నిరంజన్,డా.వైశాలి, డా. నర్సయ్య, డా. రమాదేవి, శ్రీకాంత్, దిలీప్, డా. శ్రీమాత, డా.ఇంద్రకరణ్,శ్రీకాంత్, డా.పోతన్న,డా. కనకయ్య, డా. ఆఫ్రీన్, డా. వెంకట్రెడ్డి, డా. మహిపాల్, డా. విజయ్ కుమార్, డా. సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ సందర్భంగా అడిషనల్ ఎస్పీ బి.చైతన్యకి సన్మానం

కామారెడ్డి ,మార్చి 7, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ బి.చైతన్యని సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఏ.సలీం, రాష్ట్ర మహిళా కార్యదర్శి లతారెడ్డి, కామారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు షబానా బేగం లు శాలువాతో పూల బొక్కతో శనివారం ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ బీ చైతన్య మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 గురించి ప్రజలలో అవగాహన కల్పిస్తూ ప్రజలను జాగృతం చేస్తున్నందుకు కృషి చేస్తున్న సహచట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం, ప్రతినిధులను అభినందించారు.అలాగే జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో సమాచార హక్కు చట్టం 2005 బోర్డులు ఉన్నాయని తెలియజేస్తూ ప్రజలు వారికి కావలసిన సమాచారాన్ని నేరుగా ఆయా పోలీస్ స్టేషన్లలో సెక్షన్ 6(1) ప్రకారంగా దరఖాస్తు చేసుకున్నచో 30 రోజులలో వారి కావాల్సిన సమాచారాన్ని సంబంధిత పోలీస్ అధికారులు అందజేస్తారని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం, తెలంగాణ రాష్ట్ర మహిళా కార్యదర్శి న్యాయవాది ఎన్ లతా రెడ్డి,స్థానిక ఏజిపి షబానా బేగం, కామారెడ్డి జిల్లా సలహాదారులు ఎం నాంపల్లి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వి భాస్కర్,జిల్లా ప్రతినిధులు బట్టు శ్రీనివాస్, ఎం.సుధాకర్, ఎస్ లింబయ్య, ప్రదీప్ కుమార్, ఆర్ స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ వేడుకల్లో సర్పంచ్ కాకులమర్రి శ్రీలత, లక్ష్మణ్ బాబు

ఏటూరునాగారం, మార్చి 07 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏటూరునాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినుల సాదర ఆహ్వానం మేరకు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబుముఖ్య అతిథిగా హాజరై వేడుకలకు ప్రత్యేక వన్య చేకూర్చారు. ఈ సందర్భంగా కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ, మహిళలు సంకల్పిస్తే సాధించలేనిది ఏదీ లేదని చాటిచెప్పారు. "ఆడపిల్లలు ఆత్మవిశ్వాసాన్ని ఆభరణంగా ధరించి, ఉన్నత చదువులతో సమాజం లో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సాధించుకోవాలి" అని ఆకాంక్షించారు. విద్యార్థినులు స్వయంగా ఆహ్వానించి, ఇంతటి గౌరవాన్ని అందించడం తనను ఎంతో సంతోషంగా ఉందని ఆమె పేర్కొన్నారు. మహిళా దినోత్సవ స్మృతిని శాశ్వతంగా ఉంచేలా, సర్పంచ్ కళాశాల ప్రధాన ద్వారం ఎదుట మొక్కలు నాటారు. ప్రతి విద్యార్థిని పర్యావరణ పరిరక్షణను ఒక బాధ్యతగా స్వీకరించాలని, ప్రకృతిని ప్రేమిస్తూనే ప్రగతి పథంలో సాగాలని పిలుపునిచ్చారు. కళాశాల విద్యార్థినులకు నిరంతరం స్ఫూర్తిగా నిలుస్తున్న సర్పంచ్ ని కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను



అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మరియు వందలాది మంది విద్యార్థినులు పాల్గొని అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా, తాడూరి రఘు, కర్ర రవీందర్, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, కొండాయి చిన్ని, దేపాక శ్రీరాములు,వావిలాల రామ్ నర్సయ్య, కటుకూరి రాఖీ, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి రథోత్సవ ఏర్పాట్ల పరిశీలన

- గీసుకొండ ఎంపీఓ పాక శ్రీనివాసులు
- సుమారు నాలుగు లక్షల మంది భక్తుల దర్శనం

పరకాల/గీసుకొండ/ మార్చి 7 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా శనివారం అంగరంగ వైభవంగా రథోత్సవ కార్యక్రమం చేపట్టనున్న నేపథ్యంలో గీసుకొండ ఎంపీఓ పాక శ్రీనివాసులు ఉత్సవ కమిటీ చైర్మన్ వీరాటి రవీందర్ రెడ్డితో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. రథోత్సవం జరిగే క్రమంలో భక్తులకు సౌకర్యాలు కలిగించాలని సూచించారు. జాతరలో పారిశుద్ధం లోపించకుండా జాగ్రత్తలు పడాలని తెలిపారు. ఆదివారం భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని మంచినీటి సౌకర్యం పట్ల సిబ్బందితో పర్యవేక్షించాలని పంచాయతీ కార్యదర్శి శంకర్ రావుకు సూచించారు. శ్రీ కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ కమిటీ చైర్మన్ వీరాటి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటివరకు సుమారు నాలుగు లక్షల మంది భక్తులు లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారన్నారు. రథోత్సవం సందర్భంగా శనివారం రాత్రి ఆదివారం రోజుల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మాల సర్పంచ్ కన్నెబోయిన



జమున ప్రవీణ్, దేవాలయ ప్రధాన అర్చకులు రామాచార్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# ములుగు మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క.

ఏటూరునాగారం, మార్చి 07 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

నూతనంగా ఏర్పడిన ములుగు మున్సిపాలిటీనీ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 99 రోజులు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో శనివారం ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు చేశామని, పలు అభివృద్ధి పనులకు ఇప్పటికే 15 కోట్ల రూపాయలతో టెండర్లు జరిగాయని తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు వెంటనే ఇండ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు మున్సిపాలిటీ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి,



జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగకల్యాణి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ మీర్జా, 5వ వార్డు కౌన్సిలర్ గుగ్గిళ్ళ దివ్య సుజన్, వార్డుల కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం కోసం స్థలం పరిశీలించిన ఎమ్మెల్యే జారే

- ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా అంగన్వాడి పాఠశాల ప్రాంగణాలను శుభ్రం చేసిన పారిశుధ్య సిబ్బంది

తెలంగాణ పత్రిక/ దమ్మపేట (మార్చి 07)

దమ్మపేట మండల కేంద్రంలో గల ఆర్.టి.సి బస్టాండ్ ప్రక్కన గల కొత్తపేట ఎం.పి.పి.ఎస్ప్రాంగణాన్ని శనివారం అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ తిరిగి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాంగణంలో నిరుపయోగంగా ఉన్నవాటిని తొలగించి శుభ్రంగా ఉంచాలని పంచాయతీ పాలక వర్గం సభ్యులకు తెలియ జేశారు, స్థానిక విద్యార్థుల సౌకర్యార్థం ఆధునిక సదుపాయాలతో కూడిన ప్రభుత్వ జూనియర్ కళాశాల త్వరితగతిన నిర్మాణం చేపడతామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళిక లో పరిశుభ్రతలో భాగంగా శనివారం కొత్తపేట అంగన్వాడీ కేంద్రంని పంచాయతి పారిశుధ్య సిబ్బంది శుభ్రం చేశారు. తదనంతరం కొత్తపేట ఎం.పి.పి.ఎస్ పిల్లల మంచి నీటి వసతి కోసం బిగించిన కొత్త మోటర్ పని తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత్



కుమార్, కక్కిరాల రమేష్, చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, గోపి, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, ఉయ్యాల లక్ష్మీనారాయణ, గ్రామస్తులు వేముల శ్రీను, గట్ల వెంకటేశ్వరరావు, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఇల్లంతకుంట బస్టాండ్‌లో శుభ్రత కార్యక్రమం

ఇల్లంతకుంట మార్చి 7 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా శనివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి రాజు,ఎంపీడీఓ శశికళ ఆధ్వర్యంలో రహదారిని శుభ్రం చేయడంతో పాటు బస్టాండ్ ప్రాంగణాన్ని నీటితో శుభ్రపరిచారు. ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలుపారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, వార్డు సభ్యులు రేగుల కార్తీక్, అంతటి శ్రీకాంత్, మామిడి సుశీల, కుమబోయిన ఎల్లవ్వ, అంగన్వాడీ టీచర్లు ఒగ్గు విజయ, బైరి అరుణ, మామిడి వందన, నాయకులు ఒగ్గు రమేష్, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి పరామర్శ

- మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం మార్చి 07 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని వడ్డరగూడెం గ్రామానికి చెందిన, ఓర్సు బిక్షం, డాక్టర్ ఓర్సు రాజేందర్ ల మాతృమూర్తి ఓర్సు మైసమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, వారి ఇంటికి వెళ్లి పార్థివదేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన,మహబూబాబాద్ శాసనసభ్యుడు డాక్టర్ భూక్య మురళి నాయక్, మహబూబాబాద్ డిసిసి అధ్యక్షురాలు భూక్య ఉమా మురళి నాయక్. వారితో పాటుగా గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకన్న, గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ చంటి స్వామి, వార్డు సభ్యులు, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరి శ్రీవేద హైస్కూల్లో సైన్స్ ఫెయిర్.



కోటగిరి. తెలంగాణ పత్రిక మార్చ్7.

కోటగిరి మండల కేంద్రంలోని శ్రీవేద హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలు తెల్ల అక్షర రవికుమార్ ఆధ్వర్యంలో సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను తిలకించారు. వివిధ అంశాలపై విద్యార్థుల రూపొందించిన ప్రదర్శనలను తిలకించిన ఆయన పలు ప్రశ్నలను అడిగి విద్యార్థుల తో సమాధానాలు తెలుసుకున్నారు మిషన్ భగీరథ,రాకెట్ లాంచింగ్, సోలార్ వ్యవస్థ, నెలలు వాటి స్వభావం, వ్యవసాయం, పంటల ఉత్పత్తులు, మానవ జీర్ణ వ్యవస్థ,కిడ్నీ పనితీరు సుమారు 150 ప్రదర్శనలను విద్యార్థులు తయారు చేశారు. వాటిని పరిశీలించిన ఆయన భావితరాలకు సైన్స్ పట్ల అవగాహన కలిగించడం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు.భట్టి విధానం చదువుల కన్నా కొత్త ఇన్నోవేషన్ తయారీ విధానాల ద్వారా చదువుతూ విద్యార్థులను భావిశాస్త్ర వేత్తలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందన్నారు నైపుణ్యతలేని చదువుల వల్ల భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోలేక పోతారని ఆయన అన్నారు అనంతరం ఆయనను పాఠశాల తరఫున ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తెల్ల రవికుమార్ ప్రిన్సిపాల్ తెల్ల అక్షర, ఉపాధ్యాయ బృందం నఫీజ్, సాయి పవన్,నాగరాజు, భరత్, రేష్మ,చంద్రకళ, సురేఖ, గంగాసాగరి,సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి.

- విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ.
- అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్



అనంతగిరి, మార్చి 07(తెలంగాణ పత్రిక):

విద్యార్థులు ఏకాగ్రతతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎస్సై నవీన్ కుమార్ అన్నారు. శనివారం అనంతగిరి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై నవీన్ కుమార్ మాట్లాడుతూ. పదో తరగతి విద్యార్థులు ఏకాగ్రతతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించి గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, విద్యార్థులకు పదవ తరగతి చాలా కీలకమైనదని. మంచి మార్కులు సాధించడం ద్వారా ఉన్నత విద్యకు గట్టి పునాది అవుతుందని ఆకాంక్షించి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారులతో కలిసి వివిధ వార్డులను సందర్శించిన మున్సిపల్ చైర్మన్ సుధా బాలు



మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 7:(తెలంగాణ పత్రిక):-

మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధ బాలకృష్ణ మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు మరియు వార్డు అధికారులతో కలిసి 42వ మరియు 43వ వార్డులను ఆయా వార్డు కౌన్సిలర్లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రతి వీధిని సందర్శిస్తూ ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత 10 సంవత్సరాలుగా ఉన్న సమస్యలు మరియు పెండింగ్ ఫిర్యాదులు గురించి ప్రజలు వివరించగా, వాటిని మున్సిపల్ అధికారులు మరియు వార్డు అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా రోడ్లు, తాగునీరు మరియు డ్రైనేజ్ సమస్యలు వంటి అంశాలను పరిశీలిస్తూ మిర్యాలగూడ పట్టణాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

## బోధన్‌లో మహిళా కౌన్సిలర్లకు ఘన సన్మానం.







తెలంగాణ పత్రిక : మార్చ్ 7 బోధన్ మండలం:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బోధన్ పట్టణంలో గెలుపొందిన మహిళా కౌన్సిలర్లను బీజేపీ యువ నాయకులు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని 11వవార్డ్ కౌన్సిలర్ కొలిపాక రేణుక బాలరాజు, 29వ వార్డ్ కౌన్సిలర్ రాజుల దేవి లక్ష్మీ పూజిత పవన్ కుమార్, 33వ వార్డ్ కౌన్సిలర్ గుంత అబ్బవ్వలను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు రాజకీయాల్లో ముందుకు వచ్చి ప్రజాసేవ చేయడం అభినందనీయమని, వారి సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని బీజేపీ యువ నాయకులు పేర్కొన్నారు.మహిళ కౌన్సిలర్లు మాట్లాడుతూ తమ పై చూపిన గౌరవానికి బీజేపీ యువ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తమ పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పని చేస్తామని, తమ వార్డుల అభివృద్ధికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు హరికృష్ణ, వాసు,గుంత గంగాధర్,శ్రీకాంత్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పేరుతో మొరం తవ్వకాలు



తెలంగాణ పత్రిక : మార్చ్ 7 బోధన్ మండలం:

బోధన్ మండలం పరిధిలోని సిద్ధాపూర్లో మూడు రోజులుగా ఇందిరమ్మ ఇళ్ల పేరుతో మొరం యథేచ్ఛగా తరలిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పేరుతో మొరం తవ్వకం, రవాణా జరుగుతోందని చెప్పారు. గ్రామ పరిసర ప్రాంతాల నుంచి భారీగా మొరం తరలిస్తున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించాలని చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## నాగార్జునసాగర్ ఎడమ కాలువలో ఇద్దరు గల్లంతు ఒకరి మృతదేహం లభ్యం

- రిజర్వాయర్ లో మృతదేహం మిర్యాలగూడ వాసిగా గుర్తింపు

మిర్యాలగూడ ప్రతినిధి//మార్చి 7:(తెలంగాణ పత్రిక):-



నల్గొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలోని నాగార్జునసాగర్ ఎడమ కాలవలో ఇద్దరు వ్యక్తులు గల్లంతైన సంఘటన చోటుచేసుకుంది శుక్రవారం సాయంత్రం మిర్యాలగూడ పట్టణం సుందర సుందర నగర్ కాలనీకి చెందిన మర్రి రవి, సతీష్‌లు హోలీ ఆడి అనంతరం మండల కేంద్రంలో ఎడమ కాలువలో స్నానం చేయడానికి వచ్చారు స్నానం చేస్తుండగా నీటి ప్రభావం వేగానికి ప్రమాదవశాత్తు రవి సతీష్ కాలువలో గల్లంతయినట్టు స్థానికులు పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలో పొనుగోడు రిజర్వాయర్లు శనివారం యువకుడి మృతదేహం లభ్యమైనదని స్థానికులు సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. మృతుడు నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన వేషాల సతీష్ 37 గా గుర్తించారు ఇతని తండ్రి పేరు మట్టయ్య అతను పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా పోలీసులు ధృవీకరించారు నీటిలో మృతదేహం తెలుతూ ఉండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించారు సతీష్ మృతదేహాన్ని బయటకు తీయించి పోస్టుమార్టం నిమిత్తము సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రవి ఆచూకీ లభ్యం కాలేదు రవి మృతదేహం కొరకు గాలింపు చేస్తున్నారు. సతీష్, రవి, మిర్యాలగూడ నుండి ఇక్కడికి ఎలా వచ్చారు అది ప్రమాదవశాత్తు జరిగిన మరణమా లేక ఆత్మహత్య అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి కుటుంబ సభ్యులు సమాచారం అందించినట్లు ఎస్సై చల్లి కంటి నరేష్ తెలిపారు.

## మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం మార్చి 07. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):



మహబూబాబాద్ జిల్లా, గంగారం మండల కేంద్రం పరిధిలోని, కామారం మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా రోడ్డు సదుపాయం లేక నానా ఇబ్బందులు పడ్డామని, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చలువతో, నేడు యుద్ధ ప్రాతిపదికన కామారం గ్రామానికి రోడ్డు మంజూరు చేయడమే కాక, వెంటనే నిధులు కూడా విడుదల చేసినందుకు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం చేసి, తమ అభిమానాన్ని చాటుకున్న మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని కామారం గ్రామస్తులు. ఎన్నో ఏళ్లుగా ముస్మి నుండి దుబ్బగూడెం వరకు సరైన రహదారి సౌకర్యం లేక నానా అవస్థలు పడ్డామని, వర్షకాలం లో బురదమయంగా మారి, అత్యవసర సమయాల్లో అంబులెన్స్ కూడా రాలేని దీనపరిస్థితి ఉన్న ఈ ప్రాంతం లో, ఇప్పుడు బి.టి. రోడ్డు నిర్మాణం చేపట్టడం వల్ల రవాణా వ్యవస్థ మెరుగు పడుతుందని, మారుమూల గ్రామాలకు, అటవీ ప్రాంత నివాసాలకు ఈ కొత్త రహదారి ప్రాణవాయువులా మారిందని, మంత్రి సీతక్క చొరవను అభినందిస్తూ, కామారం, కర్నగండి గ్రామస్థులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆమె చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.గత పాలకులు హామీలకే పరిమితం అయ్యారని, కానీ సీతక్క మాట ఇస్తే తప్పకుండా అభివృద్ధి చేస్తారని, ఈ రహదారి నిర్మాణంతో నిరూపితమైందని స్థానికులు అందరూ సంతోషం వ్యక్తం చేశారు.

## కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న)10వ వర్ధంతి సభలను జయప్రదం చేయండి

- బి. మల్లేష్, సిపిఐ (ఎం-ఎల్) మాస్ లైన్ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి.

తెలంగాణ పత్రిక : మార్చ్ 7 బోధన్ మండలం:



బోధన్ లో కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) శనివారం రోజు 10వ వర్ధంతి సభ గోడ ప్రతుల ఆవిష్కరణ బోధన్ పట్టణంలోని పాన్ గల్లి లో పదవ వర్ధంతి సభ గోడ పత్రులను సి.పి.ఐ(ఎం-ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బోధన్ డివిజన్ కమిటీ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ మాట్లాడుతూ కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) జీవితమంతా విప్ల ఉద్యమానికి అంకితమై పనిచేశాడని సైద్ధాంతిక రాజకీయ కృషితోపాటు ఆచరణలోకి దిగి అనుభవ సారంతో పాటలు అందించిన ఆదర్శవంతమైన కమ్యూనిస్టు నాయకుడని, 50 ఏళ్ల అజ్ఞాత జీవితం లో ఎన్నో అనుభవాలను మరెన్నో ఆటు, పోట్లను చవి చూశారని అతివాదానికి మితవాదానికి వ్యతిరేకంగా పోరాడారని ప్రజా పంథా మార్గమే సరైన ఉద్యమ మార్గమని సూచించారని ఆ మార్గంలోనే మనమంతా ముందుకు సాగాలని 9వ తేదీన అన్నిచోట్ల కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అన్న పదవ వర్ధంతిని జరపాలని, అదేవిధంగా 10వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే వర్ధంతి సభకు పార్టీ ముఖ్య శ్రేణులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పడాల శంకర్, ఏఐపీ కేఎంఎస్ జిల్లా నాయకులు జి.సీతారాం,మరియు భవన నిర్మాణ కార్మికులు పి.ప్రవీణ్, భూమయ్య, మోహన్, సాయిలు, శంకర్, శ్రీను, అప్ప, ఓడ్డీ, లక్ష్మణ్, గంగరాం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో ప్రజలు భాగస్వాములు కావాలి






- అబ్దుల్ హమీద్, జిల్లా అడిషనల్ కలెక్టర్

హుస్నాబాద్ మార్చి 7 (తెలంగాణ పత్రిక)

ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ చెప్పారు. హుస్నాబాద్ పట్టణంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం సివిల్ హాస్పిటల్ బైపాస్ రోడ్డులో చెత్త తొలగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురపాలక సంఘ చైర్ పర్సన్ దండి లక్ష్మి, పురపాలక సంఘ కమిషనర్ టి.మల్లికార్జున్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ హాజరై చెత్త తొలగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణంలో పేరుకుపోయిన చెత్తను, అలాగే నిర్మాణ వ్యర్థాలను తొలగించి శుభ్రపరిచారు. తొలగించిన చెత్తను మున్సిపల్ వాహనాలలో డంపింగ్ యార్డ్‌కు తరలించారు. నిర్మాణ వ్యర్థాలను జేసీబీ సహాయంతో తొలగించి దామెర కుంట వద్ద ఏర్పాటు చేసిన సి అండ్ డి కలెక్షన్ పాయింట్‌కు తరలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ పట్టణ పరిశుభ్రతపై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పురపాలక సంఘ చైర్ పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ పట్టణ ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు. బహిరంగ మలమూత్ర విసర్జన చేయకుండా పట్టణంలో ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్లను వినియోగించాలని కోరారు. నిర్మాణ వ్యర్థాలను బహిరంగంగా పడవేయకుండా పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దామెర కుంట వద్ద ఉన్న సి అండ్ డి కలెక్షన్ పాయింట్‌లో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు చెన్నబోయిన అనూష, బూరుగు లత, కొండ రజిత, పిల్లి తిరుపతి, బొలిశెట్టి రాజు, భూక్యా సంపత్, కాశబోయిన సరిత, సావుల మంజుల, పూదరి వరప్రసాద్, బొల్లి శ్రీనివాస్, వైద్యం కిరణ్ ప్రసాద్, గాదెపాక రవీందర్, వాల సుప్రజ, బత్తుల స్వరూప, గోపగోని శోభన్ బాబు తదితర ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు, మెప్మా రిసోర్స్ పర్సన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్పొరేట్ శక్తులతో కుమ్మక్కు

- రైతుల వెన్నెముక విరుస్తున్న ప్రభుత్వాలు
- రైతు వ్యతిరేక బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను తరిమికొట్టాలి
- దేశపతి శ్రీనివాస్, శాసన మండలి సభ్యుడు, ప్రముఖ గాయకుడు



నంగునూరు, మార్చి 7(తెలంగాణ పత్రిక);

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులతో కుమ్మక్కై రైతు వెన్నెముక విరిచి వేస్తున్నాయని శాసనమండలి సభ్యుడు, ప్రముఖ గాయకుడు దేశపతి శ్రీనివాస్ ఆరోపించారు. రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా నంగునూరు మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నంగునూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతులతో ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాకు శాసనమండలి సభ్యుడు, ప్రముఖ గాయకుడు దేశపతి శ్రీనివాస్.. సామాజిక విశ్లేషకులు పాపారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆచరణ సాధ్యం కాని అడ్డగోలు హామీలతో రైతులను మభ్య అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో విఫలం చెందిందని ఆరోపించారు. రైతు భరోసా పేరిట ఎకరానికి రూ.15 వేల పంట పెట్టుబడి సాయం చేస్తామని చెప్పి మాట తప్పారని విమర్శించారు. ఎన్నికలు వచ్చినప్పుడు రైతు భరోసా ఇస్తూ కాలం గడుపుతున్నారని ఆరోపించారు. వ్యవసాయానికి 24 గంటల కరెంటును కూడా సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయ్యిందన్నారు. ఇప్పటివరకు రెండు విడతల్లో మాత్రమే రైతు భరోసా గురించి రెండు విడతలు ఎగనామం పెట్టారని ఆరోపించారు. రైతులకు బోనస్ ఇవ్వడంలోనూ విఫలమయ్యారని ఆరోపించారు. సకాలంలో ఎరువులను అందించడంలోనూ నిర్లక్ష్యం వహించారని పేర్కొన్నారు. రుణమాఫీ విషయంలోనూ పూర్తిస్థాయి లో రైతులందరికీ చేయలేదని విమర్శించారు. పంటలకు మద్దతు ధరలను అందించడంలోనూ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలతో రైతులను ఇబ్బంది పెడుతోందన్నారు.

### సమైక్య రాష్ట్రంలోని పరిస్థితులు పునరావృతం

పంట పొలాల్లో ఉండాల్సిన రైతులు రోడ్ల మీద ఉన్నారని దేశపతి శ్రీనివాస్ వాపోయారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో రైతులు ఏనాడు రోడ్ల మీదికి రాలేదని చెప్పారు. సమైక్య రాష్ట్రంలో ఉన్నప్పటి రోజులు రాష్ట్రంలో మళ్ళీ వచ్చాయన్నారు. ఆ రోజులను రేవంత్ రెడ్డి తెచ్చాడని విమర్శించారు. రేవంత్ రెడ్డి రంగు బయట పడుతున్నదని, సమైక్య రాష్ట్రంలో తెలంగాణ రైతులు అష్టకష్టాలు పడ్డారని తెలిపారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు తెలంగాణలో కట్టి ఆంధ్రకు నీళ్లు తీసుకొని పోయింద్రు ఆ నీళ్లు గుంటూరులో సంపద పెంచిందన్నారు. చాలా రోజులవరకు తెలంగాణ ప్రజలకు గోదావరి ప్రవహిస్తున్న విషయం తెలియని పరిస్థితి ఉండేదన్నారు. సమైక్య రాష్ట్రంలో రైతులు బోర్లు వేసి వేసి అప్పుల పాలై ఆత్మ హత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఆంధ్రా నాయకుల మోచేతి నీళ్లు తాగుతూ ఉన్నారని తెలిపారు. తెలంగాణ వస్తేనే ఇక్కడి ప్రజల సమస్యలు పరిష్కారం అవుతుందని కేసీఆర్ గులాబీ జెండా ఎత్తి తెలంగాణ ఉద్యమం ప్రారంభించారని తెలిపారు. 14 సంవత్సరాలు మడమ తిప్పని పోరాటం చేసి కేంద్రం మెడలు వంచి తెలంగాణ సాధించారన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత రైతుల కరెంటు సమస్య పరిష్కరించారని తెలిపారు. వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఉచితంగా ఇచ్చారని పేర్కొన్నారు. కేసీఆర్ రైతు కేంద్రంగా పనిచేసి పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. రైతుకు పెట్టుబడి సాయం చేయాలనే ఆలోచన నుంచి పుట్టిందే రైతు బంధు పథకమన్నారు. రూ.72 వేల కోట్లను 11 దఫాల్లో రైతులకు రైతు బంధు సహాయం అందించారని చెప్పారు. చరిత్రలో రైతులకు డబ్బులు ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే అని చెప్పారు. రైతు బంధు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, తద్వారా కే సీ ఆర్ రైతు ఆత్మ గౌరవం నిలబెట్టారని చెప్పారు. కరోనా సమయంలో కూడా కేసీఆర్ రైతు బంధు అమలు చేశారని గుర్తు చేశారు. మూడు పంటలకు రైతు భరోసా ఇస్తామని గత ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి ప్రగల్బాలు పలికాడని చెప్పారు. మోస పోవుడు ప్రజల లక్షణం అని చెప్పిన రేవంత్ రెడ్డి చెప్పినట్టే ప్రజలను మోసం చేశాడని విమర్శించారు. నాట్ల సమయంలో ఇవ్వాల్సిన రైతు బంధును ఓట్ల సమయంలో ఇస్తా అంటున్నాడని ఎద్దేవా చేశారు. మెస్సీ పక్కన కూర్చునేందుకు రూ.వందల కోట్లు రేవంత్ రెడ్డి ఖర్చు చేశాడని, ఇప్పటికీ అడ్డగోలు ఖర్చులు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఎవరికి వారు.. ఎక్కడికి అక్కడ దోచుకుంటున్నారని విమర్శించారు. రైతు బంధు పథకాన్ని నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ప్రజల మీద ప్రేమ ఉండడం వల్లనే కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాడని చెప్పారు. నిధుల కొరత ఒక సాకు మాత్రమే అన్నారు. సిద్ధిపేట మీద, ఇక్కడి ప్రజలమీద ప్రేమతోనే హరీశ్ రావు సిద్దిపేటను అద్భుతంగా అభివృద్ధి చేశాడని చెప్పారు. రేవంత్ రెడ్డికి ప్రజల మీద గానీ, తెలంగాణ రాష్ట్రం మీద గాని ప్రేమ లేదన్నారు. కే సీ ఆర్ మళ్ళీ అధికారం లోకి వచ్చి ఉంటే పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి అయ్యేదన్నారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ మీద కక్షతో కాళేశ్వరం ప్రాజెక్టును పక్కకు పెట్టారన్నారు. చనిపోయిన రైతు కుటుంబానికి కేసీఆర్ రైతు భీమా కింద రూ.5 లక్షలు ఇచ్చి ఆదుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, కేంద్రంలో రైతు వ్యతిరేక మోడీ ఇద్దరూ కలిసి రైతులను నట్టేట ముంచుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పగటి పూట కాంగ్రెస్, రాత్రి పూట బీజేపీ పాట పాడుతున్నారని విమర్శించారు. బడే భాయ్, చోటే భాయ్ ఒక్కటై రైతు వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శించారు. ఉచిత కరెంటు ఎత్తు వేసే కుట్ర జరుగుతున్నదని ఆరోపించారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టే ఆలోచన చేస్తున్నారని చెప్పారు. అమెరికా నుండి పత్తి, సోయా, మొక్కజొన్న దిగుమతి చేసుకునే ఒప్పందంపై మోడీ సంతకం చేశారని తెలిపారు. భారత దేశ రైతు వెన్నెముక విరిచే కుట్ర జరుగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తోందని అందులో భాగంగానే అమెరికా కార్పొరేట్ వ్యవసాయ కంపెనీ ఉత్పత్తి చేసే జొన్నలను పండించేందుకు కేంద్ర ప్రభుత్వం పచ్చ జెండా ఊపింది అన్నారు. ఈ పంట తెలంగాణలోకి ప్రవేశిస్తే రైతులు పండించే జొన్నలను కోనే దిక్కు ఉండదన్నారు. ఈ విషయమై ప్రజలు ఆలోచించాలన్నారు. ఎవరు నిజమైన రైతు బంధువో, ఎవరు రైతు వ్యతిరేకియో తెలుసుకోవాలన్నారు. నిజమైన రైతు బంధువు కెసిఆర్ మాత్రమేనని అన్నారు. కే సీ ఆర్ కు ప్రజలు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. రైతు వ్యతిరేకి మోదీ, రేవంత్ రెడ్డి లకు ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. తెరాస మండల పార్టీ అధ్యక్షుడు లింగం గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వేముల వెంకటరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపీపీలు దువ్వల మల్లయ్య, జాప శ్రీకాంత్ రెడ్డి, సిద్ధన్నపేట ఏఎంసీ మాజీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, పీ ఏ సీ ఎస్ మాజీ చైర్మన్లు ఎల్లంకి మహిపాల్ రెడ్డి, కోల రమేశ్ గౌడ్, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు బద్దిపడగ కిష్టారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు చౌడుచర్ల జయపాల్ రెడ్డి, తిరుపతి, నంగునూరు సర్పంచి సనాదుల బాల పోచయ్య, వివిధ గ్రామాల తాజా మాజీ సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.

# మహిళా శక్తికి వందనం సమాజ మార్పుకు మహిళలే దారి దీపం

కరీంనగర్ టౌన్, మార్చ్7(తెలంగాణ పత్రిక)

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల సాధికారత, హక్కులు, సమానత్వం గురించి సమాజం మరోసారి ఆలోచించాల్సిన అవసరం ఉందని శాతావాహన యూనివర్సిటీకి చెందిన ఎం. మాధురి పేర్కొన్నారు. మహిళలు కేవలం కుటుంబాన్ని మాత్రమే కాకుండా సమాజం, దేశ అభివృద్ధికి కూడా కీలక శక్తిగా నిలుస్తున్నారని తెలిపారు. స్త్రీ అంటే సృష్టి, అప్యాయత, ధైర్యం, త్యాగానికి ప్రతిరూపమని ఆమె పేర్కొన్నారు. తల్లిగా, కూతురిగా, సోదరిగా, ఇల్లాలిగా, ఉద్యోగిగా అనేక బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ కుటుంబాన్ని, సమాజాన్ని ముందుకు నడిపిస్తున్నది మహిళా శక్తేనని చెప్పారు.మహిళా దినోత్సవం కేవలం శుభాకాంక్షలు చెప్పుకునే రోజు మాత్రమే కాదని, మహిళల హక్కులు, సమానత్వం, సాధికారత గురించి గుర్తుచేసుకునే ప్రత్యేక దినమని తెలిపారు. చరిత్రలో ఓటు హక్కు, సామాజిక సమానత్వం కోసం మహిళలు చేసిన పోరాటాలు, త్యాగాలను స్మరించుకునే రోజుగా ఈ దినోత్సవం నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం మహిళలు విద్య, వైద్యం, అంతరిక్షం, రక్షణ, వ్యాపారం వంటి అనేక రంగాల్లో ప్రతిభ చాటుతూ ముందుకు సాగుతున్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో ఇంకా వివక్ష, అణిచివేత, వేధింపులు కొనసాగు తున్నాయని అన్నారు. ఈ పరిస్థితులు పూర్తిగా తొలగిపోవాలని, మహిళలు భయం లేకుండా స్వేచ్ఛగా జీవించే సమాజం ఏర్పడాలని ఆకాంక్షించారు. రాజకీయా ల్లో కూడా మహిళలకు మరింత ప్రాధాన్యం కల్పిస్తే వారు మరింత బలంగా ముందుకు దూసుకెళ్ల గలరని పేర్కొన్నారు. మహిళా సాధికారత అంటే కేవలం అవకాశాలు కల్పించడం మాత్రమే కాకుండా, వారిని గౌరవిం చడం, నిర్ణయాధికారంలో భాగస్వాములు గా చేయడం కూడా ముఖ్యమని చెప్పారు.



ఒక మహిళ చదువుకుంటే ఒక కుటుంబమే కాదు, ఒక తరం చదువుకున్నట్లేనని అన్నారు. ఇళ్లలో, కార్యాలయాల్లో మహిళలకు భద్రత, గౌరవం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ మహిళా శక్తికి వందనం చేస్తూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఎం. మాధురి, శాతావాహన యూనివర్సిటీ

# మహిళలు అన్నింటా సమాజంతో పోటీపడాలి. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.

కోదాడ, మార్చి07(తెలంగాణ పత్రిక):

ఆకాశమే హద్దుగా మహిళా సమాజం ఎదగాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమె మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పద్మావతి రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో భాగస్వామ్యంగా మారిన మహిళలు అన్నింటా సమాజంతో పోటీ పడాలనిపిలుపునిచ్చారు. అంతరిక్షంలో సైతం మగువ అడుగు పెట్టిన సందర్భాన్ని ఆమె ఉటంకిస్తూనే వీరనారి ఝాన్సీ లక్ష్మీ బాయి,రాణి రుద్రమదేవి,దివంగత ప్రధాని ఇందిరగాంధీ స్ఫూర్తిని అలవరచుకుని అన్ని రంగాల్లో మహిళలు రాణించాలని ఉద్బోధించారు.



# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తా

- రఘునందన్ రావు, మెదక్ పార్లమెంటు సభ్యుడు.



నంగునూరు, మార్చి 7(తెలంగాణ పత్రిక):

నంగునూరు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయిస్తానని మెదక్ పార్లమెంటు సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు అన్నారు. కోకాపేటలోని రఘునందన్ రావు స్వగృహంలో సిద్దిపేట జిల్లా నంగునూరు మండల బీజేపీ అధ్యక్షుడు చౌడు చెర్ల వెంకట రామిరెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతిరెడ్డి, నంగునూరు మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు జీడిపల్లి రజనీకర్ రెడ్డి, సిద్ధన్నపేట గ్రామ ఉప సర్పంచ్ చిలుకల తిరుపతి రెడ్డి, కట్కూరి భూపాల్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలలోని సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకు వెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# గంజాయి పట్టివేత.. ఇద్దరు అరెస్ట్



ఇల్లంతకుంట, మార్చి 7 తెలంగాణ పత్రిక

గంజాయి విక్రయానికి యత్నించిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ విషయాన్ని సిరిసిల్ల రూరల్ సీఐ కదిరె నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలం లోని రామోజీపేట గ్రామానికి చెందిన చింతమడక అజయ్, పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన కోడిముంజ సాయి ఇద్దరూ స్నేహితులు. కొంతకాలంగా గంజాయి సేవించడంతో పాటు చుట్టుపక్కల గ్రామాల యువతకు గంజాయి సరఫరా చేస్తూ డబ్బులు సంపాదిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో గంజాయి అమ్మేందుకు అనంతారం శివారుకు వచ్చిన సమయంలో వారిని పట్టుకున్నామని వారి వద్ద నుంచి సుమారు 65 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితుల పై కేసు నమోదు చేసి తదుపరి విచారణ చేపట్టినట్లు సీఐ కదిరె నాగేశ్వరరావు తెలిపారు. అనంతరం నిందితులను జ్యుడీషియల్ కస్టడీకి పంపినట్లు పేర్కొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

- గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మలు నాయక్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 07. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన, ఆలేటి సమ్మయ్య అనారోగ్యంతో మృతి చెందగా, వారి స్వగ్వానికి వెళ్లి పార్థివదేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢసానుభూతిని తెలియజేసిన, గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్. వారితో పాటు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ చంటి స్వామి, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి. రసూల్, వార్డు సభ్యులు ఇనుముల యాకాంబ్రం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.